మాయిలేస్
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం f : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 7, పేజీలు : 12 వెల : 6.50


**మోడీ బడ్జెట్ పేదలపై నిశ్శబ్ద దాడి: సోనియా**

**ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం: ప్రధాని**

5లో

# భూ విలయం!

## టర్కీ, సిరియాలో 2000 మందిపైనే మృతి





టర్కీలో భూకంపం ధాటికి చీలిపోయిన రోడ్లు

- రెండు వేలు పైగా ఇళ్లు నేలమట్టం
- రిక్టర్ స్కేలుపై 7.8గా భూకంపం నమోదు
- ఏ క్షణంలో ఏ భవనం కూలుతుందోనని కాలి సత్తువ కొద్దీ పరిగెడుతున్న ప్రజలు
- వరుస భూకంపాలతో వణికిపోతున్న జనం

**అంకారా, ఫిబ్రవరి 6:** టర్కీతోపాటు సిరియాలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ విలయం కారణంగా రెండు దేశాల్లో ఇప్పటి వరకు కనీసం 2300 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా సంభవించిన భారీ ప్రకంపనలతో మరికొన్ని వేలమంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 7.8గా నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. టర్కీలోని గాజియాన్‌తెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్లలోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం సంభవించిన పావుగంట ≫2



భవనాలు కూలి క్షతగాత్రులైన ప్రజలు

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

### పర్యాటకులను ఆకర్షించేట్లుగా అభివృద్ధి

### విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ

### ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు, పులివెందుల, విశాఖలో కాలుష్యరహిత కెనాల్స్ : సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని పూడికతీతలు, కరకట్టల అభివృద్ధి చేసేదిశలో ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఇదే సందర్భంలో ప్రతి కాల్వకట్టను విస్తరించి, వాటిపై బాటలను నిర్మించి ఉద్యానవనాలను అభివృద్ధిచేసే దిశలో చర్యలు తీసుకుంటుంది. కాల్వలపై నుంచి నడక దారులతో పాటు,ఆ సందర్భంలో ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. కాల్వలున్న నగరాలు, పట్టణాల్లో కరకట్టలతో పాటు,అవి పర్యాటక ఆకర్షితంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకున్నారు.కాలుష్య రహితంగా కాల్వలు ఉండటంతో పాటు,వాటి నీటిని శుద్ధికరించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. విద్యా సంస్థలను,ఆస్పత్రులను నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నట్లుగానే కాల్వలను తీర్చిదిద్దాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఇప్పటికే ఈ మేరకు రూపొందించిన కార్యచరణను సత్వరం అమలు చేయాలన్నారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు.

10 వేల కిలో మీటర్లు గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు. ముందుగా 1344 కిలో మీటర్లు, 36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సుందరీకరణ విషయంలో లైనింగ్ లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వల కట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్ వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి, సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు. టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోలు బోర్డు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎన్‌జీవోలను భాగస్వామ్యం చేస్తూ కాల్వగట్ల ఆధునీకరణ జరుగాల్సి వుందన్నారు.ఒక్కో కాలువతో ఎంత మురికి నీరువస్తుంది.దాన్ని నివారించేందుకు ఎంత ఖర్చు అవుతుందన్నారు. ఎస్టీపీల నిర్మాణం వివరాలు, మెయిటెనెన్స్ వివరాలను అధికారులు నుంచి సిఎం జగన్ తెలుసుకున్నారు. ఔట్‌లెట్ పాయింట్లు వద్ద అకౌంటబులిటీ ఉండాలన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.ఎస్టీపీ ప్లాంటు నడిపేందుకు సొంత నిధులు సిద్ధం చేసుకోవాలన్నారు,సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ వివరాలు,సుందరీకరణ ≫2

## మూడోరోజూ పార్లమెంటు వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు

5లో




## 23న 'సుప్రీం'లో రాజధాని విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణం అంశం సుప్రీం కోర్టులో సోమవారం ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరగా విచారించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ పంపించారు. విచారణ ఈ నెల 7న జరుగుతుందనుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ న్యాయవాది నిరంజన్‌రెడ్డి సుప్రీం కోర్టు ధర్మాసనం ఎదుట ఈ కేసును తొందరగా విచారించే అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల న్యాయవాదులు ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి27న అందినట్లు ధర్మాసనానికి తెలిపారు.ఆ రోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికి విచారణ జరుగనందున తమకు ఇప్పటి నుంచి రెండు వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామన్నారు. రైతుల తరపు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరపు న్యాయవాదులు సమర్థించారు. ఇరు పక్షాల ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదపరి విచారణను ఫిబ్రవరి 23కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం జోసెఫ్,జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది.ఆ లోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. మరో వైపు ప్రభుత్వం కుడా ఆలోపుగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

### ప్రభుత్వం కళ్లు తెరిపించడానికే

# 'యువగళం' పాదయాత్ర

### దళితులతో ముఖాముఖిలో లోకేష్



ఎస్సీ, ఎస్టీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్న నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహిగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం 11వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలుగుదేశం ఎస్సీ,ఎస్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోషల్ ఇంజనీరింగ్ పేరిట మంత్రి వర్గంలో దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని చెప్తున్నారని, అయితే దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారిని బహిరంగంగా అవమానపరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దళిత మహిళలపై అరాచకాలు జరుగుతున్నా హోమ్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తానేటి వనిత నోరు మెదపడం లేదని ఆరోపించారు.

అలాగే చిత్తూరు జిల్లా నుండి డిప్యూటీ సిఎంగా నారాయణస్వామిని ఎంపిక చేశారని అయితే ఆయనను సైతం బహిరంగ వేదికల్లోనే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అవమానం చేసిన దృశ్యాలు కన్పిస్తుంటాయన్నారు. ఓ వేదికపై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రక్కన కూర్చొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతుంటే డిప్యూటీ సిఎం నారాయణస్వామి నిల్చుని వున్నారని ఇదేనా డిప్యూటీ సిఎంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చే మర్యాద అని ఆయన నిలదీశారు. తనపై, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని తమపై ఒత్తిడి పెరదడంతో ఆ మేరకు కేసులు నమోదు చేస్తున్నామని పోలీసులే తమకు చెప్పున్నారన్నారు. పోలీసులకు సైతం టిఎ, డిఎ, మెడికల్ చెకప్ బిల్లులు ఇవ్వని పరిస్థితిలో ప్రభుత్వం వుండి వారితోవూడిగం చేసుకొంటుందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోతే ≫2




భూకంపాలకు గురైన టర్కీ, సిరియాలోని పలు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిబ్బంది

# భూ విలయం!

≫ తర్వాత 6.7 తీవ్రతతో మరోసారి క్షణమంతమైన ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత కూడా దాదాపు 20 సార్లు భూమి కంపించినట్లు తెలిపారు. తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటు చేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు టర్కీలో 1500 మందికిపైగా మృతి చెందగా, మరో 8500 మందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. టర్కీలో కనీసం 3000 భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఇక సిరియాలోని ప్రభుత్వ అధీన ప్రాంతాలతోపాటు రెబెల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కలిపి మొత్తం 810 మరణాలు సంభవించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. మరికొన్ని వందలమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నది. టర్కీలోని మొత్తం 10 ప్రావిన్సుల్లో భూకంపం విలయం సృష్టించింది. మలత్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. సిరియాలోని అలెప్పో, హమా,లటాకియాలో అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇళ్లు నేలమట్టమైన ఫొటోలు భూకంప తీవ్రతను తెలియజేస్తున్నాయి. టర్కీలోని దియర్‌బకీర్ ప్రాంతంలో ఒ భవనం పేకమేడలా కుప్పకూలిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక హతయ్ ప్రాంతంలో భూకంప తీవ్రతకు సహజవాయువు గ్యాస్ పైప్‌లైన్ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. టర్కీలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2020 జనవరిలో ఎలాజిగ్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అదే యేడాది అక్టోబరులో 7.0 తీవ్రతతో సంభవించిన భూకంప విలయంలో 114 మంది మృత్యువాత పడ్డారు. ఇక 1999లో టర్కీ చరిత్రలోనే అత్యంత భీకర ప్రకృతి భీభత్సాన్ని చవిచూసింది. ఆ యేడాది 7.4 తీవ్రతతో భూకంపం సంభవించి 17వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

భూకంప విలయంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కరపరిస్థితుల్లో ఆయాదేశాలకు అండగా ఉంటామని తెలిపారు. ఆ దేశాలకు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపిన మోదీ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా విచారం వ్యక్తం చేశారు.

## అఫిడవిట్ సమర్పించాలని భారతీ సిమెంట్స్‌కు 'సుప్రీం' ఆదేశం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీ సిమెంట్ ఆస్తులను అటాచ్‌మెంట్ వ్యవహారంపై భారత అత్యున్నత న్యాయ స్థానంలో సోమవారం విచారణ జరిగింది. బ్యాంకు గ్యారెంటీలు, ఎఫ్‌డీ విడుదల విషయంలో భారతీయ సిమెంట్‌కు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపేయాలంటూ ఈడీ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ రామ సుబ్రహ్మణ్యం, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా భారతీ సిమెంట్స్‌ను ఆదేశించింది. దాని తరువాతనే తదుపరి విచారణ చేపడతామని స్పష్టం చేసింది. భారతీ సిమెంట్స్ తరుపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బ్యాంకు గారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు బ్యాంకు గ్యారెంటీ తీసుకుని ఆస్తులు,ఎఫ్‌డీలను విడుదల చేయాలని హైకోర్టు తీర్పు నిచ్చిందని తెలిపారు. బ్యాంకు హామీ తీసుకున్న తరువాత కూడా రూ.150 కోట్ల విలువైన ఎఫ్‌డీలను ఈడీ జప్తు చేసుకుందని కోర్టుకు వివరించారు.ఎఫ్‌డీలను జప్తు చేసుకోవడాన్ని ఈడీ తరపు వాదించిన అదనపు సోలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ కోర్టులో తెలిపారు. దీనిపై సమగ్ర అఫిడవిట్‌ను భారతీ సిమెంట్స్ ఇవ్వాలని భారతి సిమెంట్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రతివాదిగా ఉన్న భారతీ సిమెంట్స్ అఫిడవిట్‌ను సమర్పించిన తరువాతే తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.



జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యతో సిఎం జగన్

## జాతీయ క్రీడా కారిణి ఆశా మాలవ్యకు సిఎం జగన్ రూ.10లక్షల నగదు ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ క్రీడాకారిణి, పర్వతారోహకురాలు ఆశా మాలవ్యను సిఎం జగన్‌ను సోమవారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమెను సిఎం జగన్మోహనరెడ్డి ఘనంగా సన్మానించారు.ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.మహిళా భద్రత,సాధికారిత జాతీయ సమగ్రత,పర్యావరణ పరిరక్షణ.సాంస్కృతి,చారిత్రక అవగాహన కోసం ఆశా మాలవ్య తన స్వరాష్ట్రం మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్‌జిల్లాలోని నతారామ్ గ్రామం నుంచి సైకిల్‌పై దేశ పర్యటన ప్రారంభించారు. ఈ పర్యటనలో ఆమె లక్ష్యం 26 రాష్ట్రాల్లోని 25వేల కిలో మీటర్లు.అందులో ఆమె ఇప్పటికి ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో 8,555 కిలో మీటర్లు సైకిల్ పర్యటన పూర్తి చేశారు.ఈ పర్యటనలో భాగంగా సిఎం జగన్‌ను ఆశా మాలవ్య కలుసుకున్నారు.ఆమె పర్యాతారోహకురాలిగా సాధించిన విజయాలు గురించి వివరించారు.దేశ వ్యాప్తంగా మహిళల్లో భద్రతా భావం, సాధికారత, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా మహిళల్లో ఆత్మ నిబ్బరతను కల్పించేందుకు సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు సిఎం జగన్‌కు వివరించారు. జగన్ ఆమెను మాటలు విని ఆనందపడ్డారు. యువతలు, విద్యార్థినిలు ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.రాష్ట్రంలో యువతుల్లో నిర్భయతను కలిగించేందుకు తీసుకుని వచ్చిన కార్యక్రమాలను వివరించారు. దిశ చట్టాల గురించి వివరించారు. వీటిపై ఆశా తన సైకిల్ యాత్రలో ఈ విషయాలను వివరించాలని కోరారు.తమ రాష్ట్రానికి చెందిన పీవి సింధుతో సహా అనేక మంది యువతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. వారికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.సదాశయంతో ముందు సాగే క్రీడాకారిణులకు సహకారం అందిస్తామన్నారు. ఆమె లక్ష్యం నేరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సిఎంకు ఆశామాలవ్య ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ ప్రభుత్వం కంటే బిజెపి సంక్షేమ పథకాలు ఎక్కువ: సోము వీర్రాజు



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల కంటే దేశంలో బిజెపి ప్రభుత్వం ఎక్కువ సంక్షేమ పథకాలు చేపడుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం నవరత్నాలు అందజేసినట్లే అందించి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఎక్కువగా సంక్షేమ పథకాలు ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు క్షీణించి పోయాయన్నారు. అందులో భాగంగా ఉద్యోగులకు జీతాలు తదితర వాటిని సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. కర్నూలు జిల్లాకు బిజెపి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు ఈ మూడు ప్రాంతాల్లో బిజెపి కైవశం చేసుకుంటుందన్నారు. బిజెపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాఘవేంద్రను ఎంపిక చేసినట్లు, ప్రస్తుతం ఆదోని, ఆలూరులో ఇంటింటికి వెళ్లి బీజేపీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. మంగళవారం పత్తికొండ, ఎమ్మిగనూరు, 8, 9వ తేదీన నంద్యాలకు వెళ్తున్నట్లు తెలిపారు. పట్టణంలో జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందన్నారు. భూమి విషయంలో పట్టణంలో ఒక ఎకరా రూ.6 లక్షలు ఉండేదానిని రూ.30 లక్షలకు తీసుకున్నట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:06/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 348462
2nd Prize Rs.7000/- 63082
3rd Prize Rs.3500/-
01283 28568 38177 42409 56778
58364 75459 87009 87428 87511
4th Prize Rs.200/-
1954 2530 2768 3388 3422 4134 5389
5906 6380 8204
5th Prize Rs.100/-
0096 0409 1068 3962 4103 5481 6043
9213 9595 9738
6th Prize Rs.50/-
0043 1216 2575 3921 5155 7068 9559
0048 1253 2946 4336 5179 7192 9600
0345 1407 2971 4390 5332 7251 9662
0438 1428 2990 4412 5360 7282 9770
0507 1528 3064 4437 5373 8142 9810
0572 1681 3120 4488 5511 8202 9852
0663 1950 3139 4524 5618 8291 9865
0813 1967 3141 4564 5778 8506 9885
0898 1993 3272 4606 5996 8737 9930
0972 2020 3582 4806 6254 8812 9969
0987 2299 3641 4924 6419 9010
1018 2372 3671 4934 6429 9039
1056 2386 3678 4999 6668 9053
1124 2506 3800 5003 6828 9084
1146 2547 3855 5146 6888 9347

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 826249
2nd Prize Rs.7000/- 73427
3rd Prize Rs.3500/-
13438 24064 54205 54429 59201
61433 69128 77214 91314 98016
4th Prize Rs.200/-
0111 0462 1074 1958 2317 5441 5668
5986 6150 8399
5th Prize Rs.100/-
0755 2134 2363 2453 3302 4490 7050
7397 9378 9582
6th Prize Rs.50/-
0015 1465 2991 4592 6009 7768 9035
0163 1623 3027 4768 6069 7865 9075
0236 1657 3294 5073 6122 8119 9275
0386 1992 3305 5153 6176 8225 9330
0410 2157 3372 5187 6359 8246 9597
0739 2292 3463 5248 6401 8263 9750
0747 2407 3654 5255 6435 8315 9760
1069 2442 3662 5285 6507 8355 9796
1071 2594 3720 5326 6650 8367 9836
1091 2639 3762 5349 6860 8397 9944
1248 2780 3768 5446 6884 8498
1272 2785 3899 5455 6935 8600
1300 2822 4097 5579 6969 8752
1332 2832 4534 5726 7003 8945
1364 2891 4554 5967 7718 9018

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:06/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 269126
2nd Prize Rs.7000/- 96629
3rd Prize Rs.3500/-
03936 05133 08456 28196 31822
50359 59027 75376 85647 93822
4th Prize Rs.200/-
2106 3346 4320 5377 6118 6129 6210
6610 7036 9916
5th Prize Rs.100/-
1880 1981 2334 2441 3451 3584 5589
6260 8877 9151
6th Prize Rs.50/-
0089 1559 3010 5224 6614 8167 9123
0128 1578 3199 5228 6670 8259 9159
0332 1615 3271 5260 6765 8268 9196
0343 1657 3358 5300 6834 8394 9201
0438 1673 3576 5359 7262 8403 9293
0468 1800 3688 5390 7306 8405 9544
0622 2199 3923 5437 7388 8485 9568
0654 2219 4167 5503 7596 8498 9718
0748 2434 4365 5602 7668 8503 9912
0925 2459 4466 5837 7857 8622 9919
1110 2471 4547 5985 7878 8628
1164 2531 4937 6016 7952 8756
1274 2614 4992 6343 7999 8763
1493 2872 5021 6427 8075 8780
1533 2987 5122 6489 8097 8843

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 472975
2nd Prize Rs.7000/- 48395
3rd Prize Rs.3500/-
02065 18235 21841 29354 48777
57299 59487 61000 68657 86937
4th Prize Rs.200/-
1216 2295 3409 5386 5741 7461 7543
8236 8289 9241
5th Prize Rs.100/-
0015 0491 1360 1612 3419 5573 6469
8209 9554 9667
6th Prize Rs.50/-
0006 1796 3251 5235 6383 7529 8789
0045 1845 3345 5287 6472 7587 8926
0101 2057 3422 5351 6479 7691 9012
0237 2072 3620 5391 6510 7761 9019
0472 2123 3836 5438 6628 7785 9139
0647 2166 3862 5646 6662 7879 9493
0721 2429 3905 5707 6748 8239 9595
1065 2447 4070 5853 6767 8280 9669
1156 2555 4113 5862 6836 8343 9747
1316 2723 4124 5864 7067 8389 9845
1371 2816 4197 6051 7225 8464
1482 2997 4213 6099 7281 8489
1621 3123 4433 6231 7313 8496
1663 3124 4630 6307 7330 8546
1752 3214 4753 6351 7359 8728

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:06/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 693764
2nd Prize Rs.7000/- 94516
3rd Prize Rs.3500/-
14274 30548 31668 50535 51323
67347 71418 89259 97427 97706
4th Prize Rs.200/-
0703 1731 2495 3583 4344 4446 7228
7575 8923 9788
5th Prize Rs.100/-
0077 1234 4564 4909 5286 6563 8021
8149 8211 8414
6th Prize Rs.50/-
0037 1923 3029 4641 5747 7159 8722
0188 1924 3077 4683 5763 7198 8818
0252 2011 3100 4855 5783 7280 8894
0294 2019 3228 4934 5914 7310 8896
0297 2121 3244 4967 5985 7369 8975
0375 2182 3720 4974 6012 7382 9500
0569 2297 3786 4986 6093 7406 9514
0605 2526 3891 5155 6235 7443 9723
0694 2584 4018 5567 6249 7606 9727
1140 2709 4188 5572 6378 7823 9918
1199 2723 4254 5597 6472 7883
1241 2726 4377 5626 6544 8090
1348 2810 4386 5673 6566 8249
1519 2855 4561 5691 6668 8453
1528 2889 4569 5701 6918 8512

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 571638
2nd Prize Rs.7000/- 10746
3rd Prize Rs.3500/-
00619 29449 37154 48654 51867
52333 60734 63862 68424 84607
4th Prize Rs.200/-
1917 2036 2943 4973 5532 6179 7333
8356 8701 9988
5th Prize Rs.100/-
0673 0785 1398 2366 3938 4164 4824
4907 5318 7561
6th Prize Rs.50/-
0057 1687 3026 4644 6061 7459 9080
0081 1700 3071 4705 6086 7657 9140
0086 1828 3085 4763 6096 7663 9311
0157 1883 3295 4783 6185 7785 9451
0325 1936 3311 4835 6339 7807 9500
0381 1987 3315 4848 6363 7873 9509
0396 2051 3386 4865 6474 7876 9627
0468 2096 3393 4880 6504 7894 9628
0659 2208 3455 5229 6541 7956 9852
0789 2279 3639 5252 6614 8003 9900
0883 2420 3869 5330 6648 8148
1087 2486 4076 5605 6957 8239
1120 2487 4180 5779 7069 8550
1219 2632 4407 5900 7110 8680
1572 2777 4478 6023 7278 8960

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:06/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 384360
2nd Prize Rs.7000/- 80745
3rd Prize Rs.3500/-
05415 27608 31833 60759 61334
66061 83262 86479 92789 92877
4th Prize Rs.200/-
0451 0465 2407 2702 3199 3672 4432
5266 7752 9045
5th Prize Rs.100/-
0123 0532 1039 3125 4730 6119 6728
7250 8247 8379
6th Prize Rs.50/-
0245 2055 3416 4347 6126 7792 9195
0456 2345 3515 4460 6220 7808 9231
0495 2507 3521 4786 6964 7886 9284
0504 2526 3579 4807 6995 7998 9342
0537 2561 3593 4855 7122 8114 9458
0622 2653 3651 4860 7158 8125 9653
0828 2692 3657 4994 7317 8148 9692
0875 2849 3699 5148 7396 8234 9979
0889 2976 3702 5483 7485 8444 9982
0949 2985 3726 5520 7522 8477 9990
0974 3006 3828 5688 7531 8505
1000 3074 3920 5691 7615 8659
1354 3097 4046 5959 7650 9015
1392 3126 4110 6024 7766 9051
2013 3338 4125 6103 7787 9132

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 591875
2nd Prize Rs.7000/- 45965
3rd Prize Rs.3500/-
02281 13843 17317 26885 29679
30271 31299 51223 58674 89445
4th Prize Rs.200/-
0076 0603 0855 0914 2019 3026 5154
8180 8295 8961
5th Prize Rs.100/-
1571 1799 2337 2779 3572 3821 3883
4307 6230 9313
6th Prize Rs.50/-
0026 1526 2810 4550 5786 7104 9105
0111 1543 2832 4562 5820 7112 9135
0178 1617 2875 4669 5849 7149 9140
0353 1822 2938 4696 5853 7150 9187
0426 1965 3040 4795 5891 7298 9193
0575 2011 3304 4807 6137 7623 9392
0648 2204 3453 4878 6245 7741 9632
0718 2301 3621 5048 6256 7849 9649
0751 2354 3702 5340 6577 8105 9657
0917 2366 3733 5371 6618 8262 9967
0962 2466 4079 5467 6622 8303
0990 2472 4169 5572 6744 8890
1162 2489 4335 5625 6843 8932
1178 2534 4392 5691 6929 8940
1415 2583 4456 5716 6957 8974

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:06/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 833714
2nd Prize Rs.7000/- 24991
3rd Prize Rs.3500/-
02479 09265 21857 36772 42084
43445 50731 58932 78560 88561
4th Prize Rs.200/-
1363 2525 3037 4211 5433 5692 5879
6482 8214 8260
5th Prize Rs.100/-
0805 3186 4105 4730 4962 6008 7307
9790 9797 9859
6th Prize Rs.50/-
0226 2669 4129 5682 6407 7481 8974
0304 2680 4265 5744 6430 7710 9037
0590 2692 4328 5863 6490 7731 9221
0779 2919 4413 5886 6633 7792 9329
0850 3159 4419 5937 6667 7871 9618
1492 3216 4556 5939 6686 7938 9717
1597 3282 4667 5997 6816 8269 9752
1599 3371 4714 6065 6824 8288 9926
1885 3503 4856 6107 6878 8404 9934
2022 3587 4921 6150 6983 8512 9986
2113 3709 5014 6174 7060 8632
2208 3720 5184 6226 7121 8653
2333 3864 5378 6305 7268 8665
2516 3867 5609 6336 7420 8742
2640 3954 5660 6359 7428 8753

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 732609
2nd Prize Rs.7000/- 43201
3rd Prize Rs.3500/-
10927 19348 29658 34152 59383
68915 79573 82100 93783 97361
4th Prize Rs.200/-
0551 1960 2106 3187 4356 5753 5846
7337 7687 9335
5th Prize Rs.100/-
1732 1835 2666 3113 3934 5451 5567
6853 8190 8230
6th Prize Rs.50/-
0047 1431 3272 4725 6575 7365 9366
0111 1563 3296 4850 6583 7643 9406
0145 1589 3298 4956 6643 7784 9533
0209 1621 3486 5008 6811 8066 9581
0236 1915 3511 5029 6858 8505 9698
0269 2163 3530 5249 6903 8525 9722
0274 2185 3676 5398 7064 8584 9788
0281 2244 3729 5445 7085 8693 9813
0662 2288 3869 5491 7089 8764 9816
0678 2369 4091 5773 7158 8771 9918
0789 2474 4168 5962 7177 8948
0922 2525 4328 5990 7208 8949
0940 2915 4406 6223 7242 8962
0976 2970 4475 6299 7319 8970
1239 3148 4545 6532 7330 9045

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:06/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 347812
2nd Prize Rs.7000/- 69412
3rd Prize Rs.3500/-
14114 25236 36438 47313 58536
69630 71137 71730 82917 93927
4th Prize Rs.200/-
0316 0700 0788 2454 3586 6173 6250
8760 9111 9233
5th Prize Rs.100/-
0030 0798 1108 1198 2231 3068 4043
5505 5942 9735
6th Prize Rs.50/-
0089 1677 3342 5175 6287 7622 9345
0126 1973 3421 5736 6646 7671 9453
0230 1988 3466 5792 6674 7686 9476
0268 2124 3481 5840 6756 7743 9539
0344 2161 3492 5845 6915 7841 9617
0415 2162 3498 5937 6946 8091 9657
0506 2277 3611 5955 7008 8134 9727
0670 2407 3949 6003 7143 8253 9775
0838 2550 3985 6018 7153 8633 9821
0983 2613 4443 6029 7226 8929 9887
0987 2640 4610 6038 7359 9096
1022 2665 4741 6103 7383 9105
1025 3021 4913 6109 7422 9181
1082 3100 4914 6159 7455 9267
1259 3193 5071 6241 7599 9333

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 513943
2nd Prize Rs.7000/- 68826
3rd Prize Rs.3500/-
13719 24684 35527 46141 57160
68468 79535 79723 81577 92340
4th Prize Rs.200/-
0122 2986 3370 4290 4531 5432 6968
6979 7334 8087
5th Prize Rs.100/-
2272 2706 5824 6220 6500 6548 7130
7279 9104 9179
6th Prize Rs.50/-
0071 1644 2886 4543 6211 7798 8863
0104 1846 2974 4784 6320 7944 9325
0117 1908 3013 4906 6370 7957 9403
0273 1962 3087 4936 6411 8243 9431
0387 2003 3145 5020 6475 8291 9472
0433 2128 3378 5087 6502 8380 9598
0437 2136 3592 5145 6743 8442 9662
0526 2150 3650 5223 6770 8461 9851
0847 2345 3732 5266 6865 8469 9923
0926 2419 3870 5597 6929 8488 9937
1047 2432 3886 5920 6983 8501
1123 2474 3931 5952 7173 8581
1156 2671 3977 6042 7249 8699
1470 2773 4087 6131 7305 8711
1637 2825 4466 6176 7495 8755

# 'యువగళం' పాదయాత్ర

≫ దని, రాష్ట్రం ఓడిపోయిందని ఆయన వాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు ఫోటోను ఇచ్చిన తనతో షేక్‌హ్యాండ్ తీసుకొన్న ఓ ఆర్టీసీ డ్రైవర్‌ను ప్రభుత్వం విధుల నుండి అప్పటి కప్పుడే తొలగించిందని ఆరోపించారు. దళితులపై దాడులు జరుగుతున్నప్పటికీ హోమ్ మంత్రి తానేటి వనిత నోరుమెదపడం లేదన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తే తమకు భయం లేదని చెప్పిన ఆమె మరుసటి రోజే తమపై రెండవ కేసు నమోదు చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే పోలీసులు ఎంత మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తారో చూద్దామని ఆయన సవాల్ విసిరారు. దళితుల ముఖాముఖి కార్య క్రమంలో ఓ దళిత మహిళ మాట్లాడుతూ తనకు ఈ ప్రభుత్వం వస్తున్న పెన్షన్‌ను నిలుపుదల చేసిందని పెన్షన్ పునరుద్దరణ కోసం అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదని ఫిర్యాదు చేశారు. తనకు వెయ్యి అడుగుల ఇంటి స్థలంవుందని చెప్పి పెన్షన్‌ను నిలుపదల చేశారని, తనకు వెయ్యి అడుగుల స్థలం వుంటే ఎందుకు పెన్షన్ కోసం కాళ్ల అరిగేలా తిరుగుతానని, తనపై ఎవరు కరుణించడం లేదని ఆమె వాపోయింది. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లను కుంటి సాకులు చెప్పి నిలుపుదల చేసిందన్నారు. పెన్షన్ మొత్తంను 3 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఆ పని చేయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అధికారులకు టార్గెట్‌లు ఫిక్స్ చేసి ఒక ఏడాదిలో 6లక్షల పెన్షన్లను నిలుపుదల చేసేలా చేయాలని ఆదేశించడంతో అధికారులు ఆ మేరకు కుంటి సాకులు చెప్పి అర్హులైన వారి పెన్షన్లను సైతం తొలగిస్తున్నారన్నారు.

గుడిపాల మండల దేశం ఎస్సీ నాయకుడు మాట్లాడుతూ దళితులకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం అందడం లేదని ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తే వారికి ఆర్థిక అండ లభించేదని ప్రస్తుత ప్రభుత్వంలో సబ్సిడీ రుణాల పేరునే దళితులు మరచిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చెందాల్సిన 32 వేల కోట్ల రూపాయల నిధులను ప్రక్కదారి మళ్లించిందని ఆయన ఆరోపించారు. ఈ ముఖా ముఖి కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, తెలుగు యువత నాయకులు వసంత్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సప్తగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాల్వగట్ల ఆధునీకరణ

≫ కయ్యే వ్యయం తదితరంశాలపై సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్, మెయింటైనెన్స్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. 18 మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్‌ల పరిధిలో కార్య క్రమం చేపట్టాలన్నారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటుగా, పులివెందుల, విశాఖపట్టణంలను కాలుష్యరహిత కాల్వల అభివృద్ధి పరిధిలో చేర్చాలన్నారు. సెల్ఫ్ సస్టైయినబిలిటీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కాలవ కట్టలనుఆధునీకరించే సందర్భంలో వాటిపై తాత్కలిక నిర్మాణాల్లో నివాశముంటున్న వారికి ప్రత్యామ్నయ స్థలాలు కేటాయించాలన్నారు. అంతేకాకుండా వారు ఇళ్లు కట్టుకోవడానికి వీలు కల్పించాలన్నారు.ఇళ్లను ఖాళీ చేయించి కాల్వగట్ల ఆక్రమితులకు ప్రత్యామ్నయ స్థలాలు నివాసయోగ్యంగా ఉండాలన్నారు.వారికి ఇళ్ల నిర్మాణం జరిగి అక్కడకు వెళ్లేంతవరకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు ఎస్టీపీలు ఎక్కడ పనిచేయకపోయినా తెలుసుకునే విధంగా కంట్రోలు రూమ్ ఉండాలన్నారు. అవసరమైతే కాలువల మెయింటెనన్స్ డివిజన్ ఏర్పాటుచేసి వాటికి అవసరమైన విద్యార్థులకు తగిన శిక్షణను ఇవ్వాలన్నారు. ఎక్కడ ప్లాంటు ఫెయిల్ అయినా వెంటనే తెలిసే విధంగా చర్యలుండాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులను కుడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు, కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్ట్రన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్ట్‌లుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాలన్ని నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలన్నారు. కాల్వలపై పారు ్కలు,పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లులతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు.మిషన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు.అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారున.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు,ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఇందుకు అవసరమైన కార్య చరణ ప్రణాళికను అధికారులు రూపొందించాలన్నారు. జకాల్వలను ఆధునీకరించడం వలన ఆయా ప్రాంతాలు ఆకర్షణీయంగా మారడానికి వీలు చేకూరుతుందని స్పష్టం చేసారు.ఆయా కాల్వలు అభివృద్దికి జరుగుతున్న చర య్యలు,పనులు ఏ దశలో ఉన్నాయనే అంశంపై సీఎం జగన్ తన కార్యాలయం నుంచే సీఎంవో అధికారుల ద్వారా సంబంధిత శాఖల అధికారులనుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. విశాఖ,విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ,అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు.కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు. మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలపైకీలక ఆదేశాలు జారీ చేసారు. సాగుకు, మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర, గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ధి చేయడమే లక్ష్యంగా వున్నయన్నారు,కాలవల గట్టుపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాక్‌లు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను పనితీరును పరిశీలించారు.

## కాపు సామాజిక వర్గానికి 5శాతం రిజర్వేషన్‌పై హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఈడబ్ల్యూఎస్ కోట కింద కాపు సామాజిక వర్గాని చెందిన వారికి 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటూ మాజీ మంత్రి, కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య ఎపి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కాపులు నేటికి ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆయన పిటిషన్‌లో వివరించారు.అనేక ఇబ్బందులను ఆర్థిక కాపులకు ఉన్నందున వారు బాధలు పడుతున్నారని తెలిపారు.కాపుల ఇబ్బందులు విద్యా,సామాజిక,ఆర్థికంగా విస్తరించి వున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో కాపులకు ఈడబ్ల్యుఎస్ కోటా కింద రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో హైకోర్టును హరిరామజోగయ్య కోరారు. జోగయ్య పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగే అవకాశం ఉంది.కాపులకు ఈ ఈడబ్ల్యూఎస్ కోటా కింద ప్రత్యేక రిజర్వేషన్ కోసం హరిరామ జోగయ్య ఆందోళనచేస్తున్నారు.ఇటీవల ఆయన నిరాహార దీక్షకు దిగారు. ప్రస్తుతం న్యాయపోరాటం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**7-2-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
విదియ రా.02-55; మఖ సా.04-45
వర్జ్యం రా.01-26 ల 03-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ధన లాభం.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు. కళాకారులకు సన్మానం.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** క్రీడాకారులకు సన్మానం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

జనబాహుళ్యంలోకి

# అన్నమయ్య సంకీర్తనలు

## - కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానం



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమాచార్య సంకీర్తనలు అందరికీ అర్థమయ్యేలా జనబాహుళ్యంలోనికి తీసుకెళ్ళేందుకు టిటిడి చేస్తున్న కృషికి సహకారం అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. కొత్తగా 270 అన్నమయ్య సంకీర్తనలను స్వరపరిచిన గాయకుల చేత తిరుమల నాదనీరాజనం వేదికైప ఆ సంకీర్తలను గానం చేయించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సంకీర్తనలన్నీ టిటిడి వెబ్సైట్స్ తో బాటు అన్ని సామాజిక మాధ్యమాలు,యుాట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జనంనోట అన్నమయ్యసంకీర్తనలు అనే అంశంపై కొత్తగా బాణీలు కట్టిన సంకీర్తనలు నాదనీరాజనంపై గానంచేయించే విషయంగా సోమవారం పద్మావతి విశ్రాంతిభవనంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామిపై తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన వేల సంకీర్తనల్లో జనబాహుళ్యంలో లేనివాటిని జనంనోట పలికించేందుకు విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.

సంకీర్తన ప్రసారంతోబాటు టెక్స్ కూడాడిస్‌ప్లే అయ్యే ఏర్పాట్లుచేస్తామని ఇఒ తెలిపారు. రెండవ విడతగా 340 సంకీర్తనలను స్వరపరిచే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమీక్షలో ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, జెఇఒ సదాభార్గవి, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు విభీషణశర్మ, పలువురు గాయకులు,స్వరకర్తలు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలానికి గ్లోబల్ టెండర్లు

## ఎర్రబంగారంతో ఖజానాకు వందల కోట్ల ఆదాయం

## ఫిబ్రవరి 23న ఇ-టెండర్ కం ఇ-వేలం



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగలను విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంతర్జాతీయ బిడింగ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఏపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సోమవారం టెండరు ఉత్తర్వులను జారీ చేసింది. ఎపిఎఫ్‌డిసిఎల్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రేవతి ఎర్రచందనం విక్రయానికి సంబంధించి టెండరు ప్రక్రియ ఆదేశాలను వెలువడించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మొదటి విడత 417.851 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను ఈ-యాక్షన్ ఈ-టెండరు ద్వారా విక్రయించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వేలం పాట ద్వారా ఫిబ్రవరి 23న మొదటి విడత ఎర్రచందనం విక్రయించనున్నారు. మరలా రెండో విడత మార్చి 2న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎపిఎఫ్‌డిసిఎల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా గతంలో రాష్ట్రం నుంచి ఎర్రచందనం దుంగలు కొనుగోలు చేసిన ఆయా దేశాల్లోని వ్యాపార సంస్థలకు తెలిసేలా అంతర్జాతీయ బిడింగ్ చేపట్టింది. వివిధ ఏజెన్సీల ద్వారా ఎర్రచందనం వేలం విక్రయ ప్రచారాన్ని చేపట్టింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు విపరీతమైన గిరాకి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్ దేశాలతో పాటు ఇంకా పలు దేశాల్లో ఎర్రచందనంకు భలే గిరాకి ఉంది. రాష్ట్రంలోని తిరుపతి, రాజంపేట, పీలేరు, బాకరాపేట, కడప గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎర్రచందనం దుంగలను ఇప్పటికే తిరుపతికి తరలించారు. గ్లోబల్ టెండర్లు పిలిచిన నేపథ్యంలో ఇప్పటికే ఎర్రచందనం దుంగల గ్రేడింగ్ చేస్తున్నారు. ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలు అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల విలువ పలుకుతోంది. అటవీశాఖ అధికారులే టన్ను ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగల విలువ 6 నుంచి 10 కోట్లు పలుకుతోందని చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 417 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగల విక్రయంతో రాష్ట్ర ఖజానాకు వందల కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉంది.

అసలే రాష్ట్ర ఖజానా నిధులలేమితో నిండుకుని ఉంది. ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం వృక్ష సంపద కడప, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది.

ఏగ్రేడ్‌తో పాటు బి, సి గ్రేడ్‌ల ఎర్రచందనాన్ని కూడ అధికారులు విక్రయించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అనుకున్నట్లు జరిగి బయ్యర్లు తరలివచ్చినట్లయితే వచ్చే నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది.

# దేశం ముందుకు వెళ్లడానికి ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

## రాష్ట్రస్థాయి పోటీలకు పది ఎంపిక

## - తిరుపతి జిల్లా కలెక్టర్



సైన్సు ప్రదర్శనలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** భారతదేశం ముందుకు వెళ్లాలంటే ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తలుగా ఎదగాలిని అప్పుడే దేశ ప్రతిష్ట పెరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తిరుపతి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంకు ఆయన విచ్చేశారు. ముఖ్యఅతిధులుగా ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి వితపుబాలసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్‌లు విచ్చేశారు. ఈసందర్భంగా జ్యోతివెలిగించి అతిధులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నేడు విద్య, వైద్యరంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వాటిలో అనేక పథకాలను నిబద్ధతగా అమలుచేస్తోందన్నారు. ఎంతో మంది రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి మంచి నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారం అందిస్తోందని రోజుకొక మెనుతో జగనన్న గోరుముద్ద పథకాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని లేకంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికల్లో రక్తహీనతపై ముఖ్యమంత్రి జగన్ రెండువారాలకోసారి రివ్యూ చేస్తున్నారని ఇది గమనించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో ఏమవుతారని కలెక్టర్ ప్రశ్నించగా ఐఎఎస్, ఐపిఎస్, ఇంజనీర్, టీచర్‌లు చెప్తారని అయితే శాస్త్రవేత్తలవుతామని చెప్పడం ఎంతో అరుదుగా ఉంటుందన్నారు. శాస్త్రవేత్తలు వివిధ రంగాల్లో వినూత్నమైన వాటని భవిష్యత్తు ప్రయోజనాలకు అందించే గొప్పవారన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలంటే యువశాస్త్రవేత్తలను తయారుచేయాల్సిన అవసరం ఎంతో ఉందని, పర్యావరణ పరిరక్షణకు అవసరమయ్యే ప్రదర్శనలపై పరిశోదనలుచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోఎక్కడా లేని విధంగా అన్ని విద్యా ప్రమాణాలతో కూడిన విద్యనుఅందిస్తున్నది ప్రభుత్వం ఒక్కటే అన్నారు. సైన్సును మొక్కుబడిగా కాకుండా ఇష్టంతో చదివితే ఎంతో మంచిదని అభిప్రాయపడ్డారు. గత డిసెంబర్ నెలలో 14,15తేదీల్లో మండలస్థాయిలో అన్ని పాఠశాలల నుంచి మండల స్థాయి ఎగ్జిబిట్లను ఎంపికచేయడం జరిగిందన్నారు. వీటిలో ఐదు సబ్‌థీమ్స్ నుంచి ఎంపిక చేసిన వాటిని 34 మండలాల నుంచి మొత్తం 170 ప్రదర్శనలు ఉంచడం జరిగిందన్నారు. ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నతమైన పదవులు పొందవచ్చని విద్యతోనే ఏదైనా సాధ్యం అని రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేలకోట్లుపైగా ఖర్చుసి విద్యావ్యవస్థకు మౌలిక వసతులు, ఆంగ్ల విద్యాబోధన బైజూస్ ట్యాబ్‌లు అందించి ధనవంతులకు అందుబాటులో ఉండే నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. ఎంఎల్‌సి వితపుబాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తాను కూడా ఏర్పేడు మండలంలోని వ్యాసాశ్రమ పాఠశాలలో చదివానని తెలిపారు. నిజజీవితంలో వాతావరణ, పంటలలో జరుగుతునన మార్పులను గమనించి నూతన గోధుమ, వరి వంగడాలకు నాంది పలికి కోట్లమంది ఆకలితీర్చారన్నారు. సైన్సును బోధించడం విద్యార్థులకు హృదయానికి హత్తుకునేలా ఉండాలని విద్యార్థుల్లో ఆలోచనలు పెంచేలా ఉండఆలని అన్నారు.ఆర్డీవో రామారావు మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు పోటీతత్వాన్ని అలవరచుకుని ముందుకెళ్ళాలని సైన్సులేకపోతే ప్రపంచం లేదన్నది గుర్తించుకోవాలన్నారు. విద్యార్థి తన మేధస్సుకు పదును పెడితే వారే శాస్త్రవేత్తలుగా తయారవుతారన్నారు. అనంతరం ఎంఎల్‌సి, డిఈవోలతో కలసి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి పరిశీలించారు. ఇందులో పర్యావరణ అనుకూల సంబందిత ప్రదర్శనలు 34, ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రదర్శనలు 34, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ ప్రదర్శనలు 34, పర్యావరణ మరియు వాతావరణ మార్పులు ప్రదర్శనలు 34, గణితనమూనా ప్రదర్శనలు34 కలిపి మొత్తం 170 ప్రదర్శలు ఏర్పాటుచేయగా వీటి నుంచి 10 అత్యుత్తమ నమూనాలను ఎంపికచేసి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు ఎంపికచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో రఘురామయ్య, జిల్లా సైన్సు అధికారి భాను, ఎంఈవో భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, పిఈటిలు కిషోర్, హేమకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పెద్దారెడ్డికి పార్టీ పెద్దల సంఘీభావం

## మెజారిటీ మరింత మెరుగుపడనుందన్న మంత్రి పెద్దిరెడ్డి



**తాడిపత్రి, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే పరమావధిగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ పెద్దలు సోమవారం తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెద్దవడుగూరు మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద యాత్ర సాగుతుండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అయిన గనులు,అటవీ, విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం, రాయదుర్గం ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,అహుడా ఛైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్ తదితరులు చేరుకొని ఎమ్మెల్యే పెద్దారెడ్డితో కలిసి ముందుకు సాగారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్ర చేపట్టడం అభినందనీయమని మంత్రి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ఇది పార్టీ ప్రయోజనాలను, ఎమ్మెల్యే ప్రతిష్టను పెంచే విధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ గెలుపు ఖాయమని ప్రజల స్పందన చెబుతోందని, ఈ పాదయాత్ర మరింత మెరుగైన మెజారిటీ సాధనకు ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా శాసన సభ్యులు ప్రజల్లో తిరుగుతూ కష్టపడుతున్న తీరు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు మా పార్టీ గెలుపును సునాయాసం చేస్తాయని నమ్ముతున్నట్లు ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపిస్తున్నట్లు ఫోన్ ట్యాపింగ్ అనేది ఏదీ జరగలేదని, ఓ పథకం ప్రకారం పార్టీని వీడాలనే ఉద్దేశంతోనే అతను ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. పాదయాత్ర 9వ రోజులో భాగంగా చిట్టూరు, గంజికుంట పల్లి, నాగలాపురం, వీరన్నపల్లి వరకు కొనసాగింది. పెద్దారెడ్డి పాదయాత్రకు జగన్ ప్రజా సంక్షేమ సంఘం(జేపీఎస్‌ఎస్) సభ్యులు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెంట తాడిపత్రి మార్కెట్‌యార్డు ఛైర్మన్ హరినాథరెడ్డి, ఏడీసీసీ ఛైర్మన్ వీరాంజినేయులు, నాయకులు శరభారెడ్డి, చిదంబరరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సజ్జలదిన్నె రాజు, వెంకటస్వామి గౌడ్,రంగస్వామి యాదవ్, దేవునుప్పలపాడు రవి తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలపై పార్లమెంట్‌లో నిలదీస్తాం

## వైఎస్సార్సీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**సచివాలయం. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామని ప్రకటించిన హామీలను నెరవేర్చాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో గట్టిగా ప్రశ్నిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. న్యూఢీల్లీలోని ఏపీ భవన్‌లో ఉన్న గురజాడ హాలులో ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైల్వే పరంగా బడ్జెట్‌లో రాష్ట్రానికి ఈ సారి రూ.8500 కోట్లు కేటాయించామని గణాంకాల్లో చెబుతున్నా వాటిని ఏ విధంగా ఖర్చు చేయబోతుందో రైల్వే శాఖ సవివరంగా చెప్పాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రం వైపు నుంచి భూసేకరణకు మేము డబ్బులివ్వడం లేదని రైల్వే సాకులు చెబుతుందన్నారు. అయితే ఇవన్నీ 2014కు ముందు మంజూరయిన వాటి గురించి కేంద్రం చెబుతుంది తప్ప రాష్ట్ర విభజన తరువాత వచ్చిన మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం లేదన్నారు. తిరిగి చర్చలు జరిపి, రాష్ట్ర వాటా విషయంలో మార్పులు చేయాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీనిపై పార్లమెంటులో గట్టిగానే ప్రశ్నిస్తామన్నారు. జాతీయ రహదారుల విషయంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జాతీయ రహదారిపైకి అరగంటలో చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారన్నారు. దీని కనుగుణంగానే ఎక్కువ జాతీయ రహదారులను మంజూరు చేయించుకోగలిగామన్నారు. సీఎం జగన్ ఆశయసాధన కోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. నడికుడి- శ్రీకాళహస్తి ప్రాధాన్యమైన రైల్వే లైను కేంద్ర రాష్ట్రాల మధ్య 2014 కు ముందు కుదిరిన ఒప్పందాన్నే ఇప్పుడూ కొనసాగించాలనడం సరికాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అప్పటి ఆర్థిక స్థితి వేరు, విభజన తరువాత రాష్ట్ర పరిస్థితి వేరుగా ఉందన్నారు. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లోనే ఇలాంటి ఒప్పందాలు మార్చుకున్న ఉదాహరణలు ఉన్నాయన్నారు. మన రాష్ట్ర వాటా విషయంలో తగ్గించాలన్నది మా విన్నపమని, దీనిపై పార్లమెంటు సమావేశాల్లో గట్టిగా పట్టుబడతామని ఎంపి శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.

# అందరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించా

## తిరుమలలో మంత్రి బొత్స



**తిరుమల,ఫిబ్రవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలం దరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించినట్లు రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి ఆయన తిరుమలకుచేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆదివారం వ్యాస పౌర్ణమి పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్ట దైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరో వైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు 40వేల మంది దర్శనం చేసుకున్నారు. సోమవారాల్లో సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు.పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసు పాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబం ధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం .

# ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణాన్ని జిల్లాలో మేటి పట్టణంగా అభివృద్ధి పనులు నిర్వహించి తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రకటించారు. సోమవారం పట్టణంలోని చెర్వుబజార్‌లో ఆల్ట్రాటెక్ సిమెంట్స్ వారు ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో నిర్వహించటంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదన్నారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతిపథంలో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రూ.5 కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్కువలే పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిస్తున్నామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందర వనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీవారు సిఎస్ఆర్ నిధుల నుండి చెరువు అభివృద్ధికి రూ.1 కోటి, అలాగే ఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు రూ.7 లక్షలు అందించటం అభినందనీయమన్నారు. అలాగే స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూలులో రూ.17 లక్షలు వ్యయంచేసి భోజనశాల ఏర్పాటుచేవారని, తొర్రగుంటపాలెంలో రూ.6 లక్షలతో మరొక ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశారని ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వార్డు కౌన్సిలర్ తన్నీరు నాగమణి నగేంద్ర, ఆల్ట్రాసిమెంట్స్ యూనిట్ హెడ్ డాక్టర్ కె శ్రీధర్, హెచ్‌ఆర్‌హెడ్ ఏవిఎస్ సతీష్‌కుమార్, సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పది సైన్స్ ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు సోమవారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలకు 170 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా పదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడినట్లు నిర్వాహకులు వివరించారు.ఇక్కడ ఏర్పాటు చేసిన పలు ప్రాజెక్టులు అధికారులు, పాలకులు,సందర్శకులను ఆకట్టుకున్నాయి. కొన్ని ప్రదర్శనలను నిత్యం మనం ఉపయోగించి పడేసిన వేస్ట్‌తో తయారు చేసినారు విద్యార్థులు,ఎకో ఫ్రెండ్లి మెటీరియల్స్‌లో భాగంగా నీటిపై తేలియాడు వ్యర్థాలను శాస్త్ర సాంకేతికతతో తొలగించే విధానాన్ని గార్బేజి క్లీనింగ్‌రోబోట్ అనే ప్రయోగ నమూనా సందర్భకులను బాగా ఆకర్షించింది. ఇందులోనే సోలార్ రూఫింగ్ అనే తార్ రోడ్స్ అనే ప్రాజెక్టు, ఆటోమేటిక్ సర్వీసింగ్‌రోబోట్, ఆటో సెలైన్ ఇండికేటర్, స్మార్ట్ హైజీన్ టాయిలెట్ మొదలగునవి ఆకట్టుకున్నాయి.ఈ ప్రదర్శనల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు సందర్శించారు. ఈ నెల 28న జరిగే రాష్ట్ర స్థాయిప్రదర్శనలకు పది ప్రదర్శనలు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.మినరల్ వాటర్ క్యాన్ క్లీనింగ్ మిషన్ (జిల్లా పరిషత్ పాఠశాల తడుకు. విద్యార్థి ఆర్ఎస్ విద్యార్థి ప్రియాంక, టీచర్ గజరాజన్. ఏకో ఫ్రెండ్లి కంటైనర్ పర్ సీడ్ లింక్, జిల్లా పరిషత్ పాఠశాల ముచ్చివోలు విద్యార్థి ధర్మతేజ టీచర్ డాక్టర్ సుబ్రమణ్యం శర్మ. రేణిగుంట జిల్లా పరిషత్ విద్యార్థి యోగేంద్ర టీచర్ మోహన్‌బాబు పర్యవేక్షణలో రూపొందించిన హైజిన్ టాయిలెట్, భాను ప్రసాద్ ఉపాధ్యాయుడు తన విద్యార్థి పార్ధవవర్మచే రూపొందించబడిన షోల్డర్ పెయిన్ (తడుకు) మెట్టు పాఠశాల ఉపాధ్యాయుడు రవి సారథ్యంలో విద్యార్థి చక్రధర్ రూపొందించిన స్మార్ట్ బ్లైండ్ స్టిక్,నారాయణ వనం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు శ్యామలత తన విద్యార్థిజ్యోత్సచే రూపొందించిన స్మార్ట్ డస్ట్‌బిన్, బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయుడు గౌరి సారథ్యంలో తన విద్యార్థి పుష్కల్ సారథ్యంలో రూపొందించిన సిఓ2 క్యాప్చరింగ్ మిషన్, ఎస్ వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు షకీనా తన విద్యార్థి భార్గవిచే రూపొందించిన ఎఫెక్టివ్ గ్లోబల్ వార్మి,నెల్లూరు జిల్లా పరిషత్ ఆధ్యాపకుడు రమేష్ సారథ్యంలో విద్యార్థి హారిక రూపొందించిన క్లినోమీటర్ విత్ లేజర్ లైట్, ఎస్ ఆర్ ఎస్ జి హెచ్ టీచర్ లత పర్యవవేక్షణలో విద్యార్థి గౌతమ్ రూపొందించిన త్రీడిహాలో గ్రామ్‌లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. విజయవాడలో ఈ నెల 28న జరిగే ప్రదర్శనలకు ఎంపిక చేసారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఎంఎల్‌సి వితపుబాలసుబ్రమణ్యం, ఆర్డీవో రామారావు, డిఈవో డాక్టర్ వి.శేఖర్, ఎంఈవో భువనేశ్వరి పలుపాఠశాలల ప్రధానోపాధా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడంపై

## హర్షం వ్యక్తం చేసిన బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షుడు వడ్డే రమేష్

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** 232 చైనా యాప్‌ల్లో 94 ఆన్‌లైన్ రుణయాప్‌లను కేంద్ర హోంశాఖామంత్రి రద్దు చేయడంపై బిజెపి ఒబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణయాప్‌ల ద్వారా ప్రధానంగా విద్యార్థులు, అమాయకప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు తీసుకున్న సంఘటనలు వున్నాయన్నారు. ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని రుణ యాప్‌ల నిర్వాహకులు తీవ్ర మానసికవత్తిడికి గురిచేసేవారన్నారు. దీంతో యువత యాప్ నిర్వాహకుల వత్తిళ్లను తట్టులేక చాలా మంది బలయ్యారన్నారు.ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ రుణయాప్‌లను రద్దు చేయడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.

వార్త

మూర్ఖత్వానికి వ్యతిరేకంగా దేవుళ్లు చేసిన పోరాటం కూడా విఫలమయింది.

-స్కిల్లర్

# ఎన్నికల బడ్జెట్!

భారత రాష్ట్రసమితిగా అవతరించిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీటవేశారు. ఈ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో సంక్షేమ పథకాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు అని వర్గాలను ఆకర్షించేవిధంగా ఆచితూచి కేటాయింపులు చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. అలాగే వ్యవసాయరంగానికి, పంచాయతీరాజ్ శాఖకు, విద్య వైద్య రంగాలకు భారిగానే ప్రతిపాదించారు.. బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి కేటాయింపుల గూర్చి, తమ ప్రభుత్వ ప్రాధాన్యతల గూర్చి వివరిస్తూనే అవకాశం దొరికనప్పుడు కేంద్రప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ప్రగతిపథంలో దూసుకుపోతూ దేశంలోనే ప్రత్యేకస్థానం సంపాదించుకున్న తెలంగాణ పట్ల కేంద్రం వివక్షతో వ్యవహరిస్తున్నదని ఆరోపణాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి 19వేల2800కోట్లు, మిషన్ కాకతీయ పథకానికి ఐదువేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినా ఒక్కపైసా కూడా ఇవ్వలేదని మంత్రి విమర్శలు చేసారు. అలాగే పదేళ్లపాటు సుస్థిర అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని 13వ షెడ్యూల్ కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దేశించింది. కానీ అందులో చాలా అంశాలను పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీ స్థాపించాలని పునర్‌వ్యవస్థీకరణ చట్టం స్పష్టంగా పేర్కొన్నా హామీలు ఇప్పటివరకు నెరవేరలేదు. అంతేకాదు మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా మోకాలొడ్డిందని విమర్శించారు. కేంద్రం సహకరించకపోయినా తెలంగాణరాష్ట్రంలో వివిధ రంగాల్లో దూసుకుపోతున్నదని మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దశాబ్దకాలంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వం కేవలం ఎనిమిదివేల కోట్ల రూపాయలు కూడా ఖర్చుచేయలేకపోగా, రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొన్న జనవరి వరకు తెలంగాణ ప్రభుత్వం లక్షా91వేల 612 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో 65లక్షల మంది రైతులకు అరవైఐదువేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సహాయం కింద అందించిన ఒకేఒక ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.2లక్షల 90వేల 396 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 11వేల 685 కోట్లు, మూలధనవ్యయం రూ.37వేల 525 కోట్లుగా ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ పాతరోడ్ల మరమ్మత్తుల నిర్వహణకు బడ్జెట్లో రెండువేల కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్‌లో పంచాయతీరాజ్ శాఖకు రూ.31వేల426 కోట్లు ప్రతిపాదించారు. ఇక విద్యా శాఖకు రూ.19వేల93కోట్లు ప్రతిపాదించారు. అలాగే పోలీసుశాఖకు ఈ బడ్జెట్‌లో రూ.9వేల599 కోట్లు ప్రతిపాదించారు. వైద్యఆరోగ్య రంగానికి రూ.12వేల161 కోట్లు కేటాయించారు. కంటిపరీక్షలు, కళ్లద్దాల పంపిణీ లాంటి కార్యక్రమాలకు కూడా ఈ బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. ఇక కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలకు రూ.3వేల 210 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం దాదాపు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నది. మాతాశిశు సంక్షేమానికి రూ.2వేల 130 కోట్లు, బిసి సంక్షేమానికి రూ.6వేల 229 కోట్లు ప్రతిపాదించారు. ఇక ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చెపట్టిన దళితబంధు కోసం రూ.17వేల 700 కోట్లు, ఆసరా పింఛన్ల కోసం రూ.12వేల కోట్లు ప్రతిపాదించారు. అయితే ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3వేల 117 కోట్లు మాత్రమే కేటాయించారు. 24గంటలపాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనంటూ విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.12వేల 727 కోట్లు కేటాయించారు. అయితే సాధించిన దానికి సంతృప్తిచెందకుండా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించు కుంటూ ముందడుగు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక మంత్రి ప్రకటించారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు బడుగు, బలహీనవర్గాల ప్రజలు అగ్రవర్ణాల పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసానికి సాధించేవరకు పరిశ్రమిస్తుంటామని ప్రగతిప్రస్థానాన్ని కొనసాగిస్తుంటామని మంత్రి ప్రకటించారు. మొత్తం మీద అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ రూప కల్పనలో పెద్ద ఎత్తున కసరత్తు చేశారనే చెప్పొచ్చు. అయితే నిరుద్యోగ భృతి గురించి మాత్రం మంత్రి ప్రసంగంలో ప్రస్తావించకపోవడం నిరుద్యోగుల్లో కొంత నిరాశ కలిగిస్తుండగా రుణ మాఫీ విషయంలో ఆర్థికమంత్రి స్పష్టత ఇవ్వక పోవడం రైతుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నది. అయిత గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఏమేరకు ఖర్చుపెట్టారో చెప్పకపోవడం లోపంగా కనిపిస్తుంది. ఇక ఇపుడేమో నిధులేమో భారీ ఎత్తునే ప్రతిపాదించారు. ఇప్పటికే అప్పుల వూబిలోఉన్నరాష్ట్రం ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవడం కోసం మరింత అప్పులు చేయడమో లేక పన్నులు వేయడమో జరపక తప్పదేమో! కేటాయింపుల లెక్కలు కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సి ఉంది.

> మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

> అనివార్య యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చింది అంటే మానవ మేధస్సు విఫలమైందన్నమాట.



బోనార్ లా

## ప్రజావాక్కు



### రాష్ట్రంలో పెండింగ్ కేసుల మాటేమిటి?

అమరావతి కేసును త్వరగా చేపట్టాలని, అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. అయితే అసలు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులే నాలుగువేల పై చిలుకు ఉన్నాయి. రాష్ట్ర హైకోర్టులో అత్యధికంగా రెండు లక్షల నలభై వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సబార్డినేట్ కోర్టులలో పరిస్థితి మరింతదయనీయంగా ఉంది. ప్రభుత్వమే ప్రతి అంశాన్ని వివాదాస్పదం చేయడం వలనే కోర్టులపై మరింత భారం పెరుగుతుంది. న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కోర్టు తలుపు తట్టడం పాలకులకు సిగ్గుచేటు. రాష్ట్రంలో హైకోర్టు నుంచి కింది కోర్టుల వరకు న్యాయమూర్తులు, సిబ్బంది ఖాళీలను అత్యవసరంగా భర్తీ చేయాల్సి ఉంది. రాష్ట్ర పాలకులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జంట గ్రామాలను అభివృద్ధి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముఖ్యపట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాలు కొన్ని మున్సిపాలిటీలు జంట నగరాలుగా ఉన్న వాటిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న 12.769 గ్రామ పంచాయతీలలో కొన్నిగ్రామాలు జంట గ్రామాలుగా ఉన్న వాటిని కూడా ఆయా పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసీలు, జెడ్పిటీసీలు సహకారంతో సంయుక్తంగా ఐక్యతతోజంట గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రవాణా సౌకర్యాలు, రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, విద్యాసౌకర్యం, వైద్య సౌకర్యం పారిశుద్ధ కార్యక్రమాలు, ఇతరసంక్షేమ పథకాలలో జంటగ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కొన్ని నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పేపర్ల పద్ధతే మేలు

ఇటీవల రాష్ట్రంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆరుపేపర్ల పద్ధతి ప్రవేశపెట్టారు. అందువలన విద్యార్థులకు పరీక్షా సమయం సరిపోదు. చదువుకోవడానికి సమయం సరిపోదు. అందువలన పూర్వ పద్ధతే మంచిది. 11 పేపర్ల పద్ధతే మంచిది. పదకొండు పేపర్లు పెట్టినప్పుడే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండేది. ఇప్పుడు ఆరు పేపర్ల పద్ధతి ప్రవేశపెడితే ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుంది. అంతేకాక ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షగా తిరిగిమార్చాలి. బోర్డు పరీక్షలు రాసే అనుభవం విద్యార్థిని, విద్యార్థులకు కలు గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలను గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### చట్టాలు అమలవుతున్నాయా?

ఉద్యోగుల వేతనాల చెల్లింపులకు చట్టం చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.అయితే అసలు చట్టాలు సరిగా అమలు అవుతున్నాయా? న్యాయస్థానం తీర్పులే అమలు కాని దుస్థితిఉంది.గతంలోలేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? వేలకోట్లరూపాయల అప్పుతీసుకువస్తున్నా వేతనాల చెల్లింపులు సక్రమంగా జరగడం లేదంటే అది పాలకుల లోపం కానీ చట్టాలలోపంకాదు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటేనే పాలన సజావుగా సాగుతుంది. రెండు చేతులతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చామని నర్మగర్భంగా చెప్పిన ఉద్యోగ నేతలు ఓసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దురాశ దుఃఖానికి చేటు అనేది ఉద్యోగుల విషయంలో మరోసారి రుజువైంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వారసత్వం లేనిదెక్కడ?

తమ తండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలా మంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికికూడా నెహ్రూకుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తాగునీటి ఎద్దడి పట్టని పాలకులు!

రాష్ట్రంలో వేసవి రాకముందే పల్లెల్లో, నగరాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో బోరుబావులు పనిచేయడం లేదు. చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోలేదు. గ్రామ పంచాయతీల్లో చిల్లిగవ్వ లేని పరిస్థితి. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి సమస్యను తీర్చాలి.ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఉన్న కొద్దిమంది గ్రామాలను వదిలిపోవాల్సిందే.వలసల ప్రభావం పట్టణాలపైఎక్కువగా చూపుతుంది.పట్టణాలు, నగరాల్లో కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కనుక ఈ సమస్యను వేసవి రాకముందే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# ఓటర్లపై ప్రలోభాలను నిరోధించలేమా?

**సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే.**



నీలం సంపత్

ప్రపంచంలో అతిగొప్ప పాలనావ్యవస్థగా పేరుగాంచిన మనదేశ ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుబాటులోకి రావాలంటే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తొలి విధియైనటువంటి ఓటర్ల జాబితాల తయారీ నుండి చివరిదైన పోలైన ఓట్ల లెక్కింపు వరకు తన విధులను ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ ఒత్తిళ్లకు లోనుగాకుండా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగసంస్థగా, త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. కానీ ఆచరణలో ఎలక్ట్రోరల్ ఫోటో ఐడెంటిటీతో కూడిన ఓటర్లజాబితాల తయారీ అమలులోకి వచ్చిన తర్వాత సైతం ఆయా రాష్ట్రాలలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల సమయంలో వేలాది మంది ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితాలో కనపడడం లేదని ఆవేదన వెళ్లగక్కుతున్న వైనమే ఓటర్ల జాబితాల తయారీలోని లోపాలకు నిదర్శనంగా భావించకతప్పదు. ఆతర్వాత ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో ఎన్నికల నియమాలలో లొసుగులను ఆధారంగా చేసుకొని అనేక అవకతవకలకు ఆస్కారమిస్తూ చివరకు ఓట్ల లెక్కింపులో కూడా పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తూ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణతో ఎన్నికల అధికారులపై వ్యాజ్యాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నవైనంగమనార్హం. సాధారణంగా ఉపఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఆ నియోజకవర్గం ఏజిల్లా పరిధిలో ఉంటుందో ఆ జిల్లాలోని సివిల్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల నియమాల ప్రకారమే ఈ బదలీ చేస్తున్నామని ప్రవచిస్తూ అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలమైన అధికారులతో భర్తీ చేసుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో వారే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వివిధ ఎన్నికల అధికారుల హోదాలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా తమతమ ఎన్నికల విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ అధికారుల బృందం నుండే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్‌ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్లు, స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లూ, పోలింగ్ సిబ్బందితో పాటు పోలీసులూ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో కెమెరా కళ్లను జతచేసి మొబైల్‌టీమ్‌ల ఏర్పాట్లు ఎన్నికల నియమావళినను సరించి అనివార్యంగా జరుగుతాయి. వీటికి అదనంగా ఎన్నికల ఖర్చులను అంచనా వేయడానికి ఏర్పాటు చేసి షాడో టీమ్‌లూ, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతోపాటు ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ఏర్పాటుతోపాటు ప్రజాస్వామ్యానికి నాలుగో మూలస్తంభమైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు తమ మీడియా సంస్థల తరపున ప్రత్యేక నిఘా కమిటీలు వేసి రేయింబవళ్లూ తమ కెమెరాల డేగ కళ్లతో ఉప ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పరిశీలిస్తుంటాయి. ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఎన్నికల కమిషన్ తీసుకునే ఇన్ని పకడ్బందీ చర్యల తర్వాత కూడా ఎన్నికల నిర్వహణలో అనేక అవకతవకలు తలెత్తుతున్నాయని, డబ్బు రూపంలో ప్రలోభాలు వరదలా ముంచెత్తుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం పట్ల స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన ఎన్నికల కమిషన్ తన పనితీరుని పునఃపరిశీలించుకోవాల్సిందేననే మేధావుల అభిప్రాయం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. సాధారణ ఎన్నికల నిర్వహణలో అక్కడక్కడ కొద్దోగొప్పో ఎన్నికల అవకతవకలు జరిగితే సర్దుకుపోవచ్చేమోకానీ కేవలం రాష్ట్రంలో జరిగే ఒకేఒక ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు, అవకతవకలకు తావులేకుండా నిర్వహించలేకపోవడం దాని చిత్తశుద్ధినిప్రశ్నార్థకంగా మార్చేదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి మెజార్టీ ఉప ఎన్నికలు పార్టీల రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకోసం అనివార్యంగా ప్రజలపై బలవంతంగా రుద్దబడుతున్నవే.సదరు ఉప ఎన్నికల్లో గెలుపుకోసం వందలకోట్ల రూపాయల విలువైన ప్రలోభాల వరదలో ఓటర్లను ముంచెత్తుతున్న వైనాన్ని పత్రికలూ,



ప్రసార మాధ్యమాలు చివరకు సోషల్ మీడియా కోడై కూయడం ద్వారా తేటతెల్లమవుతూనే ఉంది. ఎన్నికల ప్రచార సమయంలో పార్టీల జెండాలు, కండువాలతోసహా కొన్ని రాజకీయపార్టీల సొమ్మును పెద్దమొత్తంలో నిఘాసంస్థలు సీజ్ చేసినా, సాక్షాత్తూ ఓటర్లే ఏయే రాజకీయపార్టీల దగ్గర ఎంత నగదు తీసుకొని ఓట్లు వేశామో వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్ల ద్వారా బహిరంగ పరచడమే కాదు మాప్రాంతానికి ఇంకా డబ్బులు రాలేదని, డబ్బు లిచ్చాకే తమ ఓట్లు వేస్తామని ధర్నాలకు దిగడాన్ని ప్రలోభాల రూపంలో డబ్బుల పంపిణీ ఎంతపెద్ద మొత్తంలో జరిగిందో సులభంగానే ఊహించవచ్చు. ఈ వార్తలకు బలంచేకూర్చే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలు మీరు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే మీరే వందలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలూ, ప్రత్యారోపణలతో మీడియా ముందు అక్కసు వెళ్లబోసుకున్నప్పటికీ నిజాయితీగా తమ ఆరోపణలను సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టిలోకి తీసుకోకపోవడానికి కారణం వారూ,వీరూ ఒకే తాను ముక్కలుగా కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తుండడమేననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఫలితంగా హుజురాబాద్, మునుగోడు ఉపఎన్నికలు ఖర్చులపరంగా దేశంలోనే అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలుగా అపఖ్యాతిని మూటగట్టుకోవడం దురదృష్టకరంగా అభివర్ణించకతప్పదు. ఉప ఎన్నిక సమయంలో మంత్రులూ, శాసన సభ్యులూ నెలరోజుల పాటు అక్కడే తిష్టవేసి పసందైన విందులతో ఓటర్లను అలరించినా, వందలాది వాహనాలతో ఊరేగింపులు జరిపినా, వేల మందితో బహిరంగ సభలు నిర్వహించినా, రెండు నెలల పాటు మూడు వందల కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని సదరు నియోజకవర్గాల్లో విక్రయించారని సర్కార్ లెక్కలే తేల్చి చెప్పినా, మటన్, చికెన్, భోజనాల రూపంలో కోట్ల రూపాయలు ధారబోసిన దృశ్యాలు టీవీల్లో, సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడమే కాకుండా పౌల్ట్రీ ఇండస్ట్రీ రెండు నెలల కాలంలో కోట్ల రూపాయలు చికెన్‌అమ్మకాల లెక్కలు విప్పిచెప్పినా, మటన్ మార్కెట్‌లో డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డులను చెరిపేసిన వైనంతోపాటు ఓవరు ఆల్‌గా ఉప ఎన్నిక సమయంలో ఆ నియోజకవర్గం ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెరుగుదలతో కూడిన ఈ పెనుమార్పు విస్తుగొలుపేదేనని అంగీకరించక తప్పదు. మరీ ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే ఇన్ని కోట్ల రూపాయలను స్వచ్ఛందంగా నియోజకవర్గ ప్రజలే ఖర్చుపెట్టారా? కానప్పుడు ఆ అజ్ఞాత దాతలెవరో తేల్చాల్సిన బాధ్యతెవరిది? సదరు ఉపఎన్నికల వ్యయం బ్రిటన్ లాంటి ఓ దేశ సాధారణ ఎన్నికల నిర్వహణ ఖర్చు కన్న ఎక్కువ కావడం బాధాకరమే. ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటోంది.ఈనేపథ్యంలో ప్రధానరాజకీయ పార్టీలు అధికార బలంతో కోట్ల రూపాయల ఎన్నికల నిధులను వసూలు చేస్తున్నాయి.సదరు దాతల వివరాలు రహస్యంగా ఉంచడం అభ్యంతరకరమే.ఆ రాజకీయ పార్టీలే తాయిలాల పేరుతో కోట్ల రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి ఓటర్లను ప్రలోభాల వరదలో ముంచెత్తి రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్న వైనం తోఫ్రీ అండ్ ఫేర్ పోల్ నేతిబీరకాయలో నెయ్యిచందంగా మారుతోంది. ఇకపోతే ఏతావాతా సదరు లెక్కలకు సహకరిస్తూ అవి సక్రమమైనవేనని ధృవీకరించి ఎన్నికల రికార్డుల్లో నిక్షిప్తంచేసిన ఎన్నికల అధికారుల తీరు బుద్ధిజీవులనే కాదు చైతన్యవంతులైన సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఒకవేళ అదే నిజమైతే ఉప ఎన్నికలలో భాగంగా చేసిన వందలకోట్ల ఖర్చులు ఎవరు చేసినట్లు? సదరు ఎన్నికల ఖర్చులను నిజాయితీగా రికార్డుచేయాల్సిన ఎన్నికల అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తడానికి కారణమెవరు? తెలంగాణ బుద్ధిజీవులు, చైతన్యవంతులైన ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించే మీ గొంతుకలకేమైంది? ప్రశ్నించండనే రాజకీయపార్టీల నేతలు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా? సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా చర్యలుతీసుకోవడం అసాధ్యమని చెప్పే న్యాయస్థానాలకు సాక్ష్యాలు సమర్పించాల్సిన బాధ్యతెవరిది? సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైన ఓటర్ల ప్రలోభాలకు సంబంధించిన వార్తలు, వీడియోలు న్యాయవ్యవస్థ సుమోటోగా స్పందించి తగు ఆదేశాలివ్వడానికి సరిపోవా?వందలకోట్లపై చిలుకు ఖర్చుచేసి ఎవరికివారు ఎంతో వ్యూహాత్మకంగా సదరు మొత్తాన్ని రూ.30 లక్షల లోపుకి కుదించి ఎన్నికల యంత్రాంగానికి సమర్పించిన వైనం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిన సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి, సామాజిక న్యాయానికి అవరోధంగా మారుతున్న రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. ●

# నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లతో హైటెక్ మోసం!

సి.హెచ్.ప్రతాప్

ప్రపంచంలో ఎక్కడ చూసినా మినరల్ వాటర్ హవా నడుస్తోంది. మినరల్ వాటర్, ప్యాకేజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్ అంటూ వివిధ కంపెనీలు ఆకర్షణీయమైన ప్యాకేజీలలో నీరు అమ్ముతూ అధిక లాభాలు గడిస్తున్నారు. ఇక అనేక కంపెనీలు వాడవాడలా నీటిశుద్ధిప్లాంట్లు ఏర్పాటు చేసి ఇరవై లీటర్లక్యాన్ నలభై నుంచి అరవై రూపాయలకు అమ్ముతున్నారు.ఆల్కలైన్ వాటర్ అయితే క్యానుధర నూరు నుండి నూట ఇరవై రూపాయలు పలుకుతోంది.మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటే బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి అనుమతి తప్పనిసరి. అలాగే క్యాన్‌పై వారి బ్రాండ్ పేరుతోపాటు బిఐఎస్ వారి సర్టిఫికెట్ వివరాలను తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. బిఐఎస్ వారి నాణ్యతా ప్రమాణాలు కఠినతరంగా ఉంటాయి.పైగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి బిఎస్ఐ వారి ఆమోదం పొందినా పరీక్షాశాలలో నీటినాణ్యత పరీక్షలు చేయించి ఆ వివరాలు బిఐఎస్‌కు సమర్పించాల్సి ఉంటుంది.ప్లాంట్‌లో మైక్రోబయాలజీ, కెమిస్ట్రి నిపుణులు పరీక్షలు చేసిన తర్వాత ప్రజలకు నీటినిసరఫరా చేయాలి.పిహెచ్‌స్థాయి పదికంటేతగ్గకుండా చూడాలి. ప్రతిరోజూ నీటిని సరఫరా చేసిన డబ్బాలను పొటాషియం ఫార్మాంగనేట్‌తో శుభ్రంచేయాలి. నీటిలో లవణ ఖనిజాలు వంటి మినరల్స్ఎంత ఉన్నాయో పరీక్షించిన తరువాత నీటిని విక్రయించాలి. వాటర్ ప్లాంట్‌లలో ప్రతి పదివేల లీటర్ల నీటిని ఒకసారి ఫిల్టర్లు మర్చాలని ప్రభుత్వ నిబంధనల ఉంది. కాని సింహభాగం మినరల్ వాటర్‌ప్లాంట్లు ఈ ప్రమాణాలను,నియమ నిబంధనలు గాలికొదిలేసి, ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్‌ప్లాంట్లను నడుపుతున్నాయి. వీరు సరఫరా చేసే నీటి నాణ్యత అధమంగా ఉండి తాగడానికి కూడా పనికిరాదు. శరీరానికి మంచిచేసే ఖనిజాలను నీటిశుద్ధి ప్రక్రియద్వారా తీసివేయబడటం వలన ఈ నీటిని సేవించేవారికి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. కాల్షియం, మెగ్నీషియం లోపం వలన ఎముకలు గుల్లబారిపోవడం,జాయింట్ నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒకప్పుడు చేదబావి నీటిని తాగి వందేళ్లు నిండైన ఆరోగ్యంతో బతికిన ప్రజలు ఈనకిలీ మినరల్ నీటిని సేవించాక ముప్పైఏళ్లకే వివిధ రోగాల పాలవుతున్నారు. క్యాన్‌లను శుభ్రం చేయకుండానే నాణ్యత లేకుండా తయారు చేసిన నీటిని ప్రజలకు చేరవేస్తున్నారు. నిబంధనలు పాటించని ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పలువాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటిని నామమాత్రంగా శుద్ధిచేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు.ప్రజలు కూడా మినరల్ వాటర్‌కు అలవాటుపడడంతో మోసం చేయడం వ్యాపారుల వంతు అయింది.ఐఎస్ఐ ముద్ర ఉన్న కంపెనీ బాటిల్స్ లీటర్ రూ.20అమ్ముతుంటే ఎలాంటి నాణ్యత లేని ప్రమాణాలు పాటించని కంపెనీల వాటర్ బాటిల్స్‌ను రూ.20కు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలుతీసుకోవడం లేదు. నీటిని ఎలాంటి ప్రోసెసింగ్ చేయకుండానే నేరుగా తయారైన వాటర్ బాటిల్స్‌పై అధికమొత్తంలో మార్జిన్ ఇస్తున్నారు. దీంతో దుకాణాదారులు కూడా నాసిరకం నీటి ఉత్పత్తులపైనే ఆసక్తి చూపుతున్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడుఅధికారులు తూతూ మంత్రంగా విచారణచేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత యథావిధిగా వ్యవహారం కొనసాగుతోంది.ప్రమాణాలు పాటించకుండా తయారైన నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లుఏర్పడుతాయని వైద్యులంటున్నారు. జీర్ణవ్యవస్థ దెబ్బతిని ఆహారనాళంపై పొక్కులు ఏర్పడుతాయంటున్నారు.తక్కువ పిహెచ్ ఉన్ననీటినితాగితే రక్తపోటు పై ప్రభావం చూపుతుందని, ఫ్లోరైడ్ అవశేషాలు ఉన్నట్లయితే జుట్టు,నాడీమండలం, కంటిచూపుపై ప్రభావంచూపే అవకాశముంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ల పనితీరుపై నిఘా, నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేసి నిబంధనలు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ●

# విపక్షాలకి అందివచ్చిన అదానీ అస్త్రం

శ్రీరామ్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో మార్కెట్ ఆర్థికవ్యవస్థలలో అమలుచేస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలతో కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ బిజినెస్ టైకూన్‌లు రాత్రికిరాత్రే బిలియనీర్ల జాబితాలో చేరిపోయి వేలకోట్ల రూపాయల సంపదను పోగేసుకుంటున్నారు. భారతదేశంలో కూడా సరళీకరణ ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత ఎంఆర్‌టిపి ఫెరా లాంటి నియంత్రణ చట్టాలు రద్దుచేసిన తర్వాత భారతదేశం అమెరికా,చైనాల తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద కుబేరులు ఉన్నదేశంగా ఎదిగింది అనేది గణాంకాలు చెప్తున్నాయి.2020లో భారతదేశంలో102మంది కుబేరులు ఉంటే 2022 నాటికి వారిసంఖ్య 166 పెరగడమే కాదు టాప్ 100మంది కుబేరుల సంపద 54.12 లక్షల కోట్లకి పెరిగింది. ఇది భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువఅని ఆక్స్‌ఫామ్ నివేదిక ఇటీవల వెల్లడించింది. 2022 మధ్యకాలంలో భారతదేశంలోని కుబేరుల ఒకరోజు సంపద 3608 కోట్లుగా ఉంది. అంటే వారి సంపద ఏస్థాయిలో వృద్ధి చెందిందో అర్థం అవుతుంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా కొవిడ్ కష్టకాలంలో సామాన్య ప్రజలు ఉపాధి ఉద్యోగాలు ఆదాయాలు కోల్పోతే గౌతమ్ అదానీ మాత్రం ఈ మూడు సంవత్సరాల కాలంలో తన సంపదని 25 బిలియన్ డాలర్ల నుండి 125 బిలియన్ డాలర్లకి పెంచుకోవడమే కాదు ప్రతిరోజూ ఈ గుజరాతీ కార్పొరేట్ దిగ్గజం సంపద 1612 కోట్ల రూపాయలకు చేరటానికి ప్రపంచంలోనే మూడో కుబేరుడుగా ఎదగటానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు రాయితీలు ప్రభుత్వ ద్రవ్యసంస్థలు ఇచ్చిన రుణాలే అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రెండు కలిసి లక్ష కోట్ల రూపాయలకుపైగా అదానీగ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కి అప్పులుగా ఇచ్చాయని చెబుతున్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఎనర్జీ ప్రాజెక్టులు, బొగ్గు గనులు, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టడం వలన ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయాడు. టాటా, బిర్లా, అంబానీ, కిర్లోస్కర్, జిందాల్ హిందూజాల కుటుంబానికి బిలియనీర్ల జాబితాలో చేరటానికి దశాబ్దాల కాలంపడితే అనతికాలంలోనే గౌతమ్ అదానీ బిలియనీర్ల జాబితాలో చేరటమే కాదు ప్రపంచంలో మూడో అతిపెద్ద కుబేరుడుగా ఎదిగిన క్రమాన్ని అమెరికాకి చెందిన పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ రెండు సంవత్సరాల తన అధ్యయనం తర్వాత 88 ప్రశ్నలతో తన నివేదికను బయటపెట్టింది. గౌతమ్ అదానీ కంపెనీలో కీలక భాగస్వామి అయిన తన సోదరుడు వినోద్ అదానీ సహకారంతో 38 డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసి అకౌంటింగ్‌లో మోసాలకు





పాల్పడడం ద్వారా వేల కోట్ల రూపాయలు ఆర్జించాడని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆరోపిస్తుంది. మారిషస్ సైప్రస్ లాంటి దేశాలలో డొల్లకంపెనీలు ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడినవారు అనే ఆరోపణలను అదానీ గ్రూప్ ఎదుర్కొంటుంది. 1992లో హర్షద్ మెహతా హవాలా కుంభకోణం 2001లో కేతన్ ఫరేక్ మోసాలు లాగే అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థ ఆరోపణల నేపథ్యంలో లక్షల కోట్ల రూపాయల అదానీ సంపద ఆవిరవటమే కాదు ఆ ప్రభావం భారతీయ స్టాక్ మార్కెట్లపై కూడా పడింది. హిండెన్‌బర్గ్ అదానీ గ్రూప్ సంస్థలకి సంధించిన 88ప్రశ్నలకు 413 పేజీలతో సమాధానం ఇస్తూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ భారతదేశంపై చేసినదాడిగా అభివర్ణించింది. కానీ జాతీయవాదం ముసుగులో తమ తప్పిదాలను మోసాలను కప్పిపుచ్చుకోలేరని ఘాటైన స్పందన హిండెన్‌బర్గ్ ఇవ్వటం విశేషం. యూపిఏ పరిపాలనా కాలంలో 2జి స్పెక్ట్రమ్ బొగ్గు కుంభకోణాలతో అప్పటి ప్రభుత్వం తన ప్రతిష్టను కోల్పోయి అధికారానికి దూరమైంది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలులో కుంభకోణం జరిగింది అనే ఆరోపణలతో పాటు మరికొన్ని ఆరోపణలు చేసినా అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలు వేలాది కోట్లరూపాయలు అర్జిస్తున్నా అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నా దేశంలో మోడీప్రభ మసకబారలేదు. తాము అవినీతి రహిత పాలన అందిస్తున్నామని మోడీ గర్వంగా అనేక సందర్భాలలో ప్రకటించారు. కానీ శీతాకాల బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీలు అక్రమాలకు పాల్పడటానికి మోడీ సహాయసహకారాలు అందించారనే ఆరోపణలను పార్లమెంటు సాక్షిగా ఎదుర్కోవల్సి ఉంటుంది. ప్రతిపక్షాలు అదానీ అస్త్రాన్ని ఉపయోగించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ నిజాలని నిగ్గుతేల్చడానికి జెపిసి( జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని వేయాలని డిమాండ్ చేస్తున్నాయి. తొమ్మిది రాష్ట్రాలకు ఎన్నికలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఆరోపణలు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసి ఇరుకునపెట్టే అవకాశం ఉంది కాబట్టి అదానీ వ్యవహారం దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీయంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈవ్యవహారం ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీయకుండా మోడీప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రతిక్షాలు అడుగుతున్నాయని కాదు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా అదానీ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలి. అదేవిధంగా కార్పొరేట్ శక్తుల సంపదను లాభాలను కూడా ప్రజాప్రభుత్వాలు నియంత్రించాలి.చైనా జాతీయతను సవాల్ చేసేస్థాయికి ఎదిగిన యాంట్ అధినేత జాక్‌మాని చైనా తన నియంత్రణలోకి తీసుకుంది. భారత ప్రభుత్వం కూడా విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే వారు చెబుతున్న జాతీయ వాదాన్ని వారి దేశభక్తిని ప్రజలు విశ్వసిస్తారు. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం, ఫిబ్రవరి 07, 2023







# తైక్వాండో రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌కు భార్గవి శ్రీకళ ఎంపిక..

**అంబాజీపేట, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త..**
తైక్వాండో రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ కు పితాని భార్గవి శ్రీకళ ఎంపికైనట్లు సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో క్రీడాకారులను సోమవారం పలువురు అభినందించారు. ఈ నెల 5న ఉమ్మడి తూర్పు జిల్లా 28వ తైక్వాండో సీనియర్స్ సెలక్షన్లు కాకినాడలో జరిగాయన్నారు. కోరియోగి విభాగంలో పితాని భార్గవి శ్రీ కళ ప్రథమ స్థానంలోను, కె.వైష్ణవి, డి.వెంకన్నబాబులు ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. పుమ్ సే విభాగంలో పి. భార్గవి శ్రీకళ ద్వితీయ స్థానం సాధించారన్నారు. జిల్లా సెక్షన్లలో ప్రతిభ కనబర్చిన భార్గవి శ్రీకళ ఈ నెల 12న కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్స్లో పాల్గొనుందన్నారు.



# ఘనంగా నర్శన్న తెప్పోత్సవం, పుష్పోత్సవం

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 6,ప్రభాత వార్త:**
అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా ఆఖరి రోజైన సోమవారం ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, ఆర్జిత అభిషేకములు, సుదర్శన హెూమం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు పుష్పకవాహనంపై స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రాత్రి 6 గంటల నుండి స్వామి వారు ఉభయ దేవేరులతో ప్రత్యేకంగా అలంకరించబడిన హంస వాహనంపై అంతర్వేది గ్రామ చెరువులు తెప్పోత్సవంలో పాల్గొని భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటలకు స్వామివారికి తిరుమంజనములు, దర్పణసేవ, ధూపసేవ,విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ద్వాదశతిరువారాధన,శ్రీ పుష్పోత్సవం జరిగాయి. అనంతరం చెంగోల విన్నపము, తీర్థ గోష్టి నిర్వహించి స్వామివారి పవళింపు సేవ కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఏసీ వి సత్యనారాయణ, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత



**రాజమహేంద్రవరం జనవరి 6, ప్రభాత వార్త బ్యూరో**
సోమవారం రాత్రి కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ 11 టీమ్ సభ్యులు కెప్టెన్ కె. దినేష్ కుమార్, జేసీ తేజ్ భరత్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత టీమ్ వర్క్ గా అడుగులు వేస్తే ఏ రంగంలో నైనా విజయం సాధించగలమన్నారు. ఇదే క్రీడా స్ఫూర్తి ని విధుల్లో కూడా చూపించడం ద్వారా జిల్లాను అగ్రస్థానం లో నిలిపెలా పని చేయాలని అన్నారు. మునిసిపల్ కమిషనర్ కె దినేష్ కుమార్ , జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు ఎంతో క్రమశిక్షణ తో కూడి సరైన దిశా నిర్దేశం చెయ్యడం ద్వారా విజయం సాధించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కమిషనర్ కె.దినేష్ కుమార్ కలెక్టర్ మేడం ప్రోత్సాహంతో విజయం సాధించడం సాధ్యం అయినదని అన్నారు. ఇదే స్ఫూర్తదాయకంగా తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లగలమని అన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో టీమ్ సభ్యులు జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, టీం సభ్యులు జి. బాపిరాజు, ఎన్.గోపీచంద్, కేవి ప్రసాద్ , వినోద్ , రెడ్డి అరవింద్, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

## ఎమ్మెల్సీ ఐవి డిమాండ్

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త.**
రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలకు పెంచి వారిని ఈ ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐ వి ) డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు ) పిలుపు మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమం లో ఎమ్మెల్సీ ఐవి పాలుగున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పేద గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు సేవలు చేస్తున్న అంగన్వాడీలకు కనీస వసతులు లేవని, కొన్ని కేంద్రాలకు గత 6నెలలు గా బిల్లులు కూడా చెల్లించలేదని దానితో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధిక పని వత్తిడితో పనిచేస్తున్న వీరిని ఫేస్ యాప్ హాజర్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఐ సి డి ఎస్ అధికారుల



పర్యవేక్షణ లో పనిచేస్తున్న అగన్వాడీ సెంటర్లను క్రొత్తగా రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం పర్యవేక్షణ లోకి తీసుకురావడంతో పలు అధికారులు, రాజకీయ నాయకులు విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని ఐ వి ఆరోపించారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న ప్రయాణ ఖర్చులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలుచేసి, పదవీ విరమణ బెన్ఫిట్ 5లక్షలకు పెంచాలని ఐ వి ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అంగన్వాడీలతో పాటు దీక్ష శిభిరం లో కూర్చుని నిరసన తెలియజేశారు.

## ఈ -ఫిష్ సర్వే ని వెంటనే ఆపాలంటూ..

# ఆక్వా రైతుల నిరసన

## స్పందనలో కలెక్టర్‌కు వినతి

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త.**
ఇప్పటికే ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ గా విభజించి ప్రభుత్వం సబ్సిడీ లను తొలగించడంతో ఆక్వా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు మళ్ళీ మత్స్య శాఖ చేపడుతున్న ఈ -ఫిష్ సర్వే తో మరింత ఇబ్బందులు పడతామని కావున వెంటనే ఈ -ఫిష్ సర్వేని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతిపత్రం అందించిన ఆక్వా రైతులు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఆక్వా రైతులు నిరసన వ్యక్తం చేసి అనంతరం స్పందన లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆక్వా సాగులో భీమవరం తరువాత అత్యధికంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా లో సాగు పై ఆధారపడి ఉన్నారన్నారు. 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు సబ్సిడీ పై విద్యుత్ ను అందించి ఆదుకుందని, 2022లో కొత్త జిఓ 49 తో సబ్సిడీ 5ఎకరాల లోపు కుదించడంతో పాటు ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ గా విభజించి ఆక్వాజోన్ లో ఉన్న రైతులకు మాత్రమే సబ్సిడీ వర్తించడంతో చాలా మంది రైతులు నష్ట పోవడం జరిగిందన్నారు. ఇప్పుడు మత్స్యశాఖ చేస్తున్న ఈ -ఫిష్ సర్వే అసంపూర్తిగా ఉండటం వలన ఆక్వా రైతులు మరిన్ని ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆక్వా జోన్ లో ఉన్న చెరువులకు సైతం ఈ -ఫిష్ సర్వే నిబంధనతో విద్యుత్ సబ్సిడీ తొలిగిస్తున్నారని దీనితో అంతంత మాత్రంగా సాగుతున్న సాగు ప్రస్తుత ఈ -ఫిష్ సర్వే తో విద్యుత్ సబ్సిడీ తొలిగిస్తే ఆక్వా రైతుల పరిస్థితి దిగజారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో త్సవటపల్లి నాగభూషణం, నాని రాజు, దెందుకూరి సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



# లోకేష్ పాదయాత్రకు వైసీపీ నాయకులకు చెమటలు

**-కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్**
**- చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని పిలుపు**



**కాకినాడ, సిటీ, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త )**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా సంక్షేమం కోసం తలపెట్టిన యువగళం పాదయాత్ర రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతున్న తీరును చూసి అధికార వైసిపి పార్టీ నాయకుల గుండెల్లో గుబులు పెరిగి చెమటలు పడుతున్నాయనీ కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ విమర్శిస్తున్నారు.
సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలకు మంచి జరగాలని చాలా మంది సంవత్సరాల తరబడి పాదయాత్ర లు చేసిన ప్రజా స్వామ్య బద్ధంగానే చేశారు అప్పుడు ఉన్న ప్రభుత్వాలు సహకారాలు అందించారు, కాని ప్రస్తుతం ఉన్న అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత ప్రభుత్వం వారి చేస్తున్న అవినీతి గురించి ప్రశ్నిస్తే ప్రజల్లో ప్రభుత్వం పై ప్రజాగ్రహం పెరుగుతుందనే ఉద్దేశంతో యువగళం పాదయాత్ర ను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు అని ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర ఆగే ప్రసక్తే లేదని నవీన్ అన్నారు..

**అధినేత పర్యటనను జయప్రదం చేయండి**

కాకినాడ జిల్లాలో 15,16,17 తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తారు అని 15వ తేదీన 3.00 గంటలకు ఎయిర్పోర్టులో దిగి గోకవరం మీదుగా రోడ్ షో చేస్తూ జగ్గంపేట చేరుకుంటారని జగ్గంపేటలో పబ్లిక్ మీటింగ్ ఉంటుంది. అనంతరం జగ్గంపేటలో నైట్ హోల్ట్ ఉంటారని అనంతరం 16 తేదీన జగ్గంపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమావేశం అనంతరం 4 గంటలకు జగ్గంపేట నుండి మొదలై పెద్దాపురం చేరుకుని పబ్లిక్ మీటంగ్ లో పాల్గొంటారు.అనంతరం సామర్లకోట షుగర్ ఫాక్టరీ గెస్ట్ హౌస్ వద్ద నైట్ హోల్ట్ అనంతరం 17 తేదీన అనపర్తి నియోజక వర్గము చేరుకుని అక్కడ కార్యక్రమాలు చూసుకుని ఆయనపర్యటన ముగిస్తారు. ఈ పర్యటనపై ఆ నెల 9వ తేదీన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యలయములో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల మూడు పార్లమెంట్లు కాకినాడ,అమలాపురం రాజమండ్రి పార్లమెంట్ల నియోజకవర్గ టీడీపి ఇన్చార్జిలతో యనమల రామకృష్ణుడు ఆద్వర్యములో మీటింగ్ ఏర్పాటుచేయడం జరుగుతుంది అని నవీన్ తెలియజేసారు. ఈ సమావేశంలో వాసిరెడ్డి ఏసుదాసు, గుడ్ల అప్పారావు, జంక్షన్ బాబ్జీ, కంజు నెహ్రూ, వాసిరెడ్డి జ్యోతి వరకుమార్, జిలాని తదితరులు ఉన్నారు.

## హిందూ సంస్కృతి అభివృద్ధి చెందేలా కృషి

**-జీయర్ మఠాధిపతి ప్రసాదాచార్యులు**



**గండేపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** హిందూ సంస్కృతి సంప్రదాయాలు మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని కామధేను పురస్కార గ్రహీత పరవస్తు అరుణగుడ మణవాళ్ జీయర్ స్వామి 11వ మఠాధిపతి పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాదాచార్యులు అన్నారు.గండేపల్లి మండలం తాళ్లూరు మఠానికి చెందిన జీయర్ మఠాధిపతి ప్రసాదాచార్యులుకు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట లోని శ్రీ లలితా మహేశ్వరీదేవి ఆశ్రమంలో కామధేను పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని మఠాధిపతులలో ఒకరిగా తనకు గుర్తింపు ఇచ్చి అవార్డు ఇచ్చినందుకు ప్రత్యేక మంగళా శాసనములు తెలిపారు.




## యానాం స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఎంపి వైద్యలింగం ధర్నా

**యానం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం పారిశ్రామిక వేత్త అదాని ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్ద వేలాది కోట్ల రూపాయిలు తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించాలని పుదుచ్చేరి ఎంపి వైద్యలింగం డిమాండ్ చేశారు. సోమవారం యానం స్టేట్ బ్యాంక్ వద్ద అదాని తీసుకున్న అప్పులను తిరిగి కట్టాలని డిమాండ్ చేస్తూ యానం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వైద్యలింగం మాట్లాడుతూ అదాని ఆర్థికనేరాలకు బిజెపి సహకరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ ఆస్తులను కొనడానికి అదానికి సహకారం అందిస్తుంది ఎవరని ఆయన ప్రశ్నించారు. స్టేట్ బ్యాంకు వద్ద రూ.22 వేల కోట్ల ఋణాలు అదాని తీసుకున్నాడని దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సంబంధించి రూ.29 కోట్ల ఎల్ఐసిని పాలసీల సొమ్ముకు రూ.38 వేల కోట్లరూపాయిలు నష్టం సంభవించిందని అదేవిధంగా ఎస్బిఐ ఋణాల వల్ల 80కోట్ల మంది ఖాతాదారులకు నష్టం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### రేఖవానిపాలెంలో అక్రమంగా నిల్వచేసిన

## రేషన్ బియ్యం పట్టివేత





**తుని,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** తుని మండలం రేఖవానిపాలెం గ్రామంలో ఒక ఇంటి వద్ద గల వాహనంలో రేషన్ బియ్యం అక్రమంగా నిలువ చేసినట్లు మండల పౌర సరఫరాల శాఖ అధికారిణి పుణ్యవతి తెలిపారు. రేఖవాని పాలెం గ్రామంలో బొట్టా గోవిందరావు అనే ఆసామికి చెందిన లారీలో 16 బస్తాలలో సుమారు 800 కేజీల పిడిఎస్ బియ్యం, సివిల్ సప్లైస్ కు చెందిన 300 ప్యాకెట్ల పంచదారను అక్రమంగా నిలవ చేసినట్లు విజిలెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు పట్టుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసి సరుకును మండల పౌరసరఫరాల శాఖ గోడౌనుకు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడులలో పౌరసరఫరాల శాఖ ఏఎస్ఒ, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం మనిషి తత్వం, మానవజాతి మహనీయం...

**గురు విశ్వస్ఫూర్తి**



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 6(ప్రభాతవార్త):** మనిషి తత్వం మానవత్వం అయితే మానవజాతి మహనీయమవుతుంది మానవీయమవుతుందని ఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి వారి సందేశానుసారం మాఘ పూర్ణిమ సందర్భంగా కాకినాడ చెందిన స్ఫూర్తి కుటుంబ సభ్యులు రామచంద్రపురం మండలం తాడిపల్లి గ్రామంలో సుమారు 36 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా స్ఫూర్తి కుటుంబ సభ్యులు మాధవరపు రాఘవరాము మాట్లాడుతూ మానవతా రక్షతి రక్షితః అను గురుదేవులు చెప్పినట్లుగా మానవత్వమే మనల్ని రక్షిస్తుంది కాబట్టి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి బాలసుబ్రమణ్యం, గ్రామ పెద్దలు చిక్కాల నారాయణరావు, పట్టూరి త్రిమూర్తులు, మాధవరపు నారాయుడు, మాధవరపు శివ, దొరబాబు, మాదాల ప్రసాదరావు, సాదా త్రిమూర్తులు, మాదాల ఆనందరావు, స్ఫూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు గడువును పెంచాలి..

**తహసిల్దార్ కు భారతీయ కిసాన్ కిసాన్ సంఘము వినతి పత్రం**



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** సోమవారం ఉదయం11:00 గంటలకు భారతీయ కిసాన్ సంఘ్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు తహశీల్దార్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టిరాజా,భేరి రాము,సింగిలిదేవి అప్పారావు,కందా వీరాస్వామి జె బాలాదిత్య, గన్నిబాబు తదితర రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. విషయం:ప్రభుత్వం వారు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఫిబ్రవరి10 తో ముగుస్తుంది అనడం సరికాదని జిల్లాలో సగానికిపైగా వరి కుప్పలపై ఉన్నాయి అని ఆధాన్యం అంతా రైతులు ఏమి చేసుకోవాలి అని ,మెట్ట ప్రాంతం అంతా అపరాలు(పైరుచేను)వేయడం వలన దారులు లేక నూర్పులు జరగలేదని,మార్చి నెలాఖరులోగా దారులు ఏర్పడతాయని,ఏప్రిల్ నెలాఖరు వరకూ సార్వా సధాన్యం కొనుగోలు చేయాలని అలాగే గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వే ను సర్వే చట్టంలో తెలిపిన ప్రకారం రైతులు కు నోటీసులు ఇచ్చి సక్రమైన పద్ధతిలో రైతులు సమక్షంలో రైతులుకు నష్టం జరగకుండా చేయాలి అని కోరారు.

# కని వినీ ఎరుగని రీతిలో చంద్రబాబుకు స్వాగతం పలికాలి

- వెయ్యి కార్లతో ర్యాలీలో పాల్గొనాలి
- జగ్గంపేటలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు సన్నద్ధం
- గండేపల్లి మండల టిడిపి సమావేశంలో జ్యోతుల నెహ్రూ దిశానిర్దేశం



**గండేపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గం పర్యటనకు ఈ నెల 15 వ తేదీన కనీ వినీ ఎరుగని రీతిలో వెయ్యి కార్లు తో మధురపూడి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికి ర్యాలీగా జగ్గంపేట కు తీసుకురావాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు అధ్యక్షత మండల టిడిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై చంద్రబాబు పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 15, 16వ తేదీల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నియోజవర్గంలో పర్యటిస్తున్నారని 15వ తేదీ మధురపూడి విమానాశ్రయంకు ప్రత్యేక విమానంలో మూడు గంటలకు వస్తారని నియోజవర్గంలోని ముఖ్య నాయకులు అంతా కార్లలో బయలుదేరి రెండు గంటలకు మధురపూడి చేరుకోవాలని అక్కడనుండి నాయకుడి వెంట ర్యాలీ గా బయల్దేరి గుమ్మడి దొడ్డిలో స్వాగతం పలికి రోడ్ షో ద్వారా గోకవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారన్నారు. అనంతరం కొత్తపల్లి, మల్లిశాల మీదుగా రాజపూడి చేరుకుని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారన్నారు.అనంరం జగ్గంపేట చేరుకుని ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహం, స్మారక మందిరం, ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి అక్కడే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు.జగ్గంపేటలో జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీస్ వద్ద రాత్రి బస చేసి మర్నాడు 16వ తేదీ కాకినాడ రోడ్ లోగల హెచ్.పి బంకు పక్కన గల ఖాళీ స్థలంలో నియోజవర్గంలో వివిధ పదవులు పొందిన 2650 మంది ముఖ్య నాయకులతో పాటు పార్టీకి సంబంధించిన వారితో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై చర్చిస్తారని అనంతరం ప్రతి గ్రామంలో ముఖ్య నాయకులతో ఫోటోలు తీయించుకుంటారని అక్కడనుండి పెద్దాపురం నియోజకవర్గ పర్యటనకు బయలుదేరుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతి గ్రామం నుండి సైనికుల్లా పనిచేసి భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోర్పు లచ్చయ్యదొర, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కో ర్పు సాయి తేజ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఉండవిల్లి వీర్రాజు, వెలమాటి కాశి, పాలకుర్తి ఆదినారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, దాపర్తి సీతారామయ్య, చాగంటి సత్యనారాయణ మూర్తి, కోన పైడియ్య, కంటిపూడి సత్యనారాయణ, శీలామంతుల వీరబాబు, గద్దె అబ్బన్న,చంద్రాల మల్లేశ్వరరావు,బొండా శ్రీనుబాబు, తంగెళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**ఎమ్మెల్యే పర్వత ప్రసాద్**



**ఏలేశ్వరం ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైఎస్ఆర్సిపి విజయమే లక్ష్యంగా గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు కష్టించి పనిచేయాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏలేశ్వరం లో మండల గృహ సారధులు సచివాలయం కన్వీనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలింలకులు కుడుపూడి భరత్, రాష్ట్ర దృశ్య కళా చైర్మన్ కుడుపూడి శైలజ లు ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాదాపుగా 93% అమలు చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థలో ప్రజల సంతకే పాలను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. విపక్షాలు వారవ లేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. విపక్షాలు ఎంత దుష్ప్రచారం చేసిన రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నే విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఏలేశ్వరం జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ. పంచాయతీ చైర్ పర్సన్ అలమండసత్యవతి చలమయ్య ,వైస్ చైర్మన్ శిడగం త్రివేణి వెంకటేస్వరరావు,మండల కన్వీనర్ అడపాపార్థ సారధి వైస్ ఎంపీపీ, చిక్కాల రాజ్యలక్ష్మి,సాదే లోవరాజు, చిక్కాల లక్ష్మునరావు,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుండలేశ్వరంలో అన్నసమారాధన



**కాట్రేనికోన ఫిబ్రవరి6ప్రభాతవార్త:** .సోమవారం దక్షిణ కాశీగా పేరు పొందిన కుండలేశ్వరం క్షేత్రంలో శ్రీ పార్వతి కుండలేశ్వరం స్వామి వారి ఆలయం వద్ద.రుక్మిణి సత్యభామ వేణు గోపాల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకురి కామేశ్వర రావు,పెద్దింటి అప్పలాచార్యులఅదర్వంలో పూజా కార్యక్రమాలను చేశారు ఎంపీటీసీ అక్కల శ్రీధర్,డాక్టర్ పావని దంపతులచే అన్న సమారాధన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఎంపీటీసీ శ్రీధర్ సూచించారు. డాక్టరు పావని మాట్లాడుతు సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు ఈ పూజ కార్యక్రమంలో నడింపల్లి సూర్యనారాయణరాజు, నల్లా నరసింహ మూర్తి, గంటి వెంకట సుధాకర్,దొమ్మేటి పల్లవి వెంకటరావు,సంసాని నాగేశ్వర రావు, ర్యాలి వీరబాబు,,వడ్డి శ్యామ్ ప్రసాద్, రంబాల దొరబాబు, బొమ్మిడి శ్రీనివాస్ రావు, సంగాని మునీంద్రా, మట్టా ఉదయ్ భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు

## అడ్డతీగలలో ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి



**అడ్డతీగల, ఫిబ్రవరి6, ప్రభాత వార్త:** అడ్డతీగల మండలం కేంద్రం లో గల ఆశ్రమ బాలికల పాఠశాల, ఆశ్రమ బాలుర పాఠశాల లను అడ్డతీగల మండల విద్యాశాఖ అధికారి వై.మల్లేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యొక్క ఫేషియల్ యాప్ నమోదును తప్పనిసరిగా ప్రతిరోజు చేయవలెనని తెలిపారు. ఉపాధ్యాయుల యొక్క లెసన్ ప్లాన్స్, డైరీలను పరిశీలించారు. పాఠశాలలలో అమలు చేస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం కు సంబంధించి బేస్ లైన్ టెస్ట్ ర్వహించారు. అనంతరం విద్యార్థుల యొక్క అభ్యసనాస్థాయి పరిశీలించి వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇవ్వాలని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి మతి,ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వరప్రసాద్ లు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ సమస్యల పరిష్కార దిశగా జనజాగృతి




**కాకినాడ సిటీ,ఫిబ్రవరి 6,(ప్రభాతవార్త)** స్థానిక వెంకీ రెసిడెన్సి నందు శెట్టిబలిజ జన జాగృతి సమావేశం రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ కౌన్సిలర్ గుత్తుల రమణ, ట్రేడ్ యూనియన్ నాయకులు పితాని నూకరాజు,సీనియర్ జర్నలిస్ట్ అనుసూరి చినబాబు, శెట్టిబలిజ నాయకులు మేడిశెట్టి తిరుపతి రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కాకినాడ సిటీ లో సుమారు 35 వేల ఓటర్లు గల శెట్టిబలిజ కమ్యూనిటీ కి ఒక ఎకరా స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, కాకినాడ సిటీ ,జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులు తమ వృత్తులను కోల్పోతున్న తరుణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే బార్లు, వైన్ షాపులలోనూ కులం వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ప్రోబిషన్ శాఖ ద్వారా ఉద్యోగాలలో 50 శాతం శెట్టిబలిజ కులం వారికి అవకాశం ఇవ్వాలని, సిటి లో ఉన్న గుడి, బడి, సత్రాలు, ఇతర నామినేటెడ్ పదవులలో 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అన్ని పార్టీలకు తెలియజేస్తున్నామని, రాబోవు కాలంలో జరుగు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ సీటు శెట్టిబలిజ సంఘీలకు కేటాయించాలని,అలాగే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో 10 కార్పొరేట్ల సీట్లు శెట్టిబలిలకు కేటాయించాలని జిల్లాలో ఏడు అసెంబ్లీ సీట్లలో రెండు సీట్లను శెట్టిబలిజ కులానికి కేటాయించాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఇతర పార్టీ లను కోరాలని, జిల్లాలో సుమారు రెండు లక్షల 50వేల ఓటర్లు కలిగిన శెట్టిబలిజ కులానికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని ప్రభుత్వ రాష్ట్ర కార్పొరేషన్లలో నామినేటె పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. శెట్టి బలిజ కార్పొరేషన్ నిధులు కేటాయించి జిల్లాలో ఉన్న మహిళలకు యువతకు వారు ఎదగడానికి వ్యాపారాలు ,పరిశ్రమలు స్థాపించడానికి సబ్సిడీ లోన్లు కేటాయించాలని, వృత్తిరీత్యా కల్లుగీత కార్మికులకు 45 సంవత్సరాల దాటిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ,స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం నుండి 24 శాతం తగ్గిందనీ తిరిగి 34 శాతం రిజర్వేషన్ కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 56 శాతం ఉన్న బీసీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి. బీసీ కుల జన గణ చేయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేస్తూ శెట్టిబలిజ జన జాగృతి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో ఏకగ్రీవంగా ఈ పై తీర్మానాలను చేసారు. జన జాగృతి సంస్థ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కమిటీలను నియమించి, త్వరలో జిల్లా మహాసభ ను నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ పెద్దలు..వాసంశెట్టి వెంకట రమణ రావు (తంబీ), ,కాళ్ళ కుమార్,అనుసూరి చినబాబు, రాయుడు నాగేశ్వరరావు,బత్తుల భవాని,వాసంశెట్టి శివ కుమార్,దంగెటి సత్యన్నారాయణ,మాజీ కార్పొరేటర్ మేడిశెట్టి రమణ,రాయుడు సుధాకర్,గుత్తుల రామకృష్ణ రాయుడు గోవింద్,వాసంశెట్టి రవి,అనుసూరి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జిల్లా పర్యటన విజయవంతం చేయండి...

**-తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి పిలుపు..**



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల జిల్లా పర్యటన విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు.. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దాసు మాట్లాడుతూ అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీని ఆశిస్తూ స్వాగతించాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలన చేస్తున్నారని త్వరలోనే ప్రజలు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ బుధవారం మధురపూడి విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడు కి భారీ ఎత్తున స్వాగతం పలికి జగ్గంపేట లో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని రెండవరోజు సామర్లకోట లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి మూడవ రోజు అనపర్తి నియోజక వర్గంలో నాయకులు ఏర్పాటు చేసిన కార్యమంలో చంద్రబాబు నాయుడు పాల్గొంటారని వాసిరెడ్డి ఏసుదాసు దాసు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ నాయకలు పెంకే శ్రీ నివాస్ బాబా, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామదేవు సీతయ్య దొర, కొల్లా బత్తుల అప్పారావు, కాకర పల్లి చలపతి రావు, తుమ్మల పల్లి సత్తిబాబు, జంక్షన్ బాబ్జి, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిప్మర్‌ను పరిశీలించిన ఎంపీ వైద్య లింగం



**యానం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానం ఎంపీ వైద్య లింగం పుదుచ్చేరి నుండి ఒకరోజు పర్యటనలో భాగంగా జిప్మెర్ ను పరిశీలించి అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైద్యులింగం అధికారులతో కలిసి ఆపరేషన్ థియేటర్, ఐ సి యు, జనరల్ వార్డులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఫిట్ ఇండియా కార్యక్రమానికి ఎంపీ వైద్యులింగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ పాఠశాల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ఢిల్లీ ప్రతినిధి ఎం కృష్ణారావు, పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయుగం, మున్సిపల్ కమిషనర్ కె రామకృష్ణ, సాయి అకాడమీ ఇన్చార్జి లింగేశ్వరరావు,యానం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్, సెంట్రల్ పిడబ్ల్యుడి అధికారులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.



## టీడీపీ నుంచి వైసీపీలోకి బొల్లెద్దుపాలెం సర్పంచ్

**కోరుకొండ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)** గతంలోని అభిప్రాయ భేదాలన్నీ పక్కన పెట్టి, అందరూ కలిసి ముందుకు వెళితే మరింత అభివృద్ధి సాధించవచ్చని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్ కురుమెళ్ల వెంకట రామకృష్ణతోసహా వంద కుటుంబాలు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ ఎమ్మెల్యే రాజా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ అంతా ఒక్కటై చేయి చేయి కలిపి,గ్రామాభివృద్ధికి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో, రాజానగరంనియోజకవర్గంలో, గ్రామాలలో జరిగిన, అభివృద్ధిని, వివిధ సంక్షేమ పథకాలద్వారాలబ్ధిదారుల్లో వ్యక్తమవుతున్న సంతృప్తిని చూసి, స్పందించి పార్టీలో చేరడానికి ముందుకు వచ్చిన సర్పంచ్ తదితరులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. బుల్లెద్దు పాలెం గ్రామంలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కంటే పది రెట్లు అదనంగా అభివృద్ధి జరిగిందని రాజా పేర్కొన్నారు. బొల్లెద్దుపాలెం,గరగలం పాలెం గ్రామాలలో గత ప్రభుత్వ హయాంలో45.8 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపడితే, వైసీప ప్రభుత్వంలో మంచినీటి ట్యాంకు నిర్మాణం, నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రం, త్వరలో చేపట్టనున్న డిజిటల్ లైబ్రరీ, పాల కేంద్రం నిర్మాణాలతో కలిపి దాదాపుగా4.12 కోట్ల వ్యయంతో అభివృద్ధి జరిగిందని, ఇంకా జరుగుతుందని రాజా పేర్కొన్నారు. అలాగే ఇంటింటికి తిరిగి, సమస్యలను నోట్ చేసుకుని, 2-3 నెలల్లో పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకడియాల పాపారావు,డేగల బాబులు, దేవుడమ్మ,అలీ సింహాచలం,పూసల మహేష్,జి. వీరబాబు మోతుకూరి విజయ, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ నిధుల కోసం సీఎంకు లేఖ

**జిల్లా విద్యార్థి జేఏసి**



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త.**
స్థానిక ఎస్.వి డిగ్రీ అండ్ పి జి కళాశాల లో ఆదివారం సమావేశం జరిగింది. ఉపాధ్యాయ విద్యార్థి జే. ఏ.సి నాయకులు కోనసీమ రైల్వే లైన్ కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థి జే. ఏ. సి నాయకులు ఎస్. వి. డిగ్రీ అండ్ పి జి కాలేజీ లో సమావేశమై కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ కు రాష్ట్ర బడ్జెట్ లో ఈ సంవత్సరం బడ్జెట్ లో మ్యాచింగ్ గ్రాంట్స్ విడుదల చెయ్యాలని ఉద్యమ బాగం లో బాగం గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఉత్తరం ద్వారా తమ నిరసన ను తెలియజేశారు.ప్రభుత్వ సానుకులంగా స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి జే. ఏ. సి చైర్మన్ కరాటం ప్రవీణ్ , ఉపాధ్యాయ జే. ఏ. సి నాయకులు యాలాంగి వరప్రసాద్, చొడే జాన్ పాల్ , శాంసన్, కె. వెంకటేశ్, కరాటం శేషు, కె. మనోహర్, ఎం. పార్వతి,రోహిణి, కె.ఎస్.దీలిప్, అనురాధ, శ్రీనివాస్, నరసింహారావు, నాగరాజు, స్నేహిత, కె.దొరబాబు,ప్రశాంత్ రాజు, లక్ష్మీ, వాణి, సత్య, సునీల్, యువరైల్వే సాధన సమితి అధ్యక్షులు యల్లమిల్లి కొండ విద్యార్థి జే. ఏ. సి నాయకులు పాల్గొన్నారు

## 7న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త.**
ఈ నెల 7వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఏపిఈపిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వేదిక ను అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫ్ రేషన్ కార్యాలయంలో ఈదరపల్లి వంతెన వద్ద ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వేదిక కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థాన చైర్మన్ ( సిజిఅరఫ్ ) విశ్రాంత న్యాయమూర్తి డా.బి.సత్యనారాయణ మరియు పి.శ్రీనివాస్ మెంబెర్స్ ఎస్. హరిబాబు, డా.ఆర్ సురేంద్ర కుమార్ మెంబరు ఇండిపెండెంట్ వారు హాజరై సమక్షంలో జరుగునని, కావున వినియోగదారులు హాజరై తమ సమస్యల్ని వెల్లడించి సద్వినియోగం చేసుకోవాలని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ తెలిపారు.

## గ్రామాల్లో వైసీపీ స్టీరింగ్ కమిటీ పర్యటన..



**అల్లవరం, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త:**
అల్లవరం మండల వైసీపీ స్టీరింగ్ కమిటీ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆదేశాల మేరకు మండలం లోని అన్ని గ్రామాలలో పర్యటించి గ్రామ నాయకులతో సమావేశమయ్యారు. వైసిపి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారిని ప్రతీ వాలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారదులను నియమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాతి శ్రీను, సాధనాల వెంకట్రావు, బొక్క శ్రీను గారు, దాకారపు చిరంజీవి, కర్రి వెంకట రామరాజు, కర్రి శ్రీను, వడ్డీ గంగ, రుద్రరాజు లక్ష్మీపతి రాజు, పులుసుగంటి రాజేశ్వరి, పులుసుగంటి ప్రమోద్, బళ్ల శ్యామ్ కుమార్, రాకాపు విజయలక్ష్మి, కడలి లక్ష్మణ్, ముత్యాల రామకృష్ణ, రేవు సుందర రావు, నిమ్మకాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు అవస్థలు..

**గుండిపూడిలో టీడీపీ "రాష్టానికి ఇదేం ఖర్మ.."**



**అల్లవరం, ఫబ్రవరి 06, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో వైసీపీ ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి అన్నారు. అల్లవరం మండలం గుండెపూడి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వేగిరాజు వెంకటరాజు అధ్యక్షతన అల్లవరం మండల అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో సోమవారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరిగింది. అమలాపురం మాజీ శాసన సభ్యుడు, అసెంబ్లీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, జగదీశ్వరి, పరమట శ్యామ్ తదితర నాయకులు పాల్గొని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామంలోని అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ ను గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని తద్వారా రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఇంటింటా తిరిగి తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి వైసీపీ పాలనలో గడచిన మూడున్నరేళ్ల కాలంలో పేదలకు ఉండడానికి కనీసం హౌస్ లోను ఇవ్వకుండా కాలం గడిపిందని.. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా పూర్తి స్థాయిలో గృహాలు నిర్మించలేదని కేంద్ర ప్రభుత్వం ఆక్షేపించిందని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేగిరాజు వెంకటరాజు, పోతుల నర్సింహా రావు, గుంటూరు బాలా, కోపనాతి గోవిందు, పోతుల నాగలక్ష్మి, గోసంగి స్టాలిన్ బాబు, చింతా శ్రీనివాస్, బోళ్ల వెంకటరమణ, కోపనాతి తాతాజీ, పోతుల సుభాష్ చంద్రబోస్, తోట నరసింహారావు, గొలకోటి చిన్న, ముత్యాల బాబీ, కైరం రాము, పంపిరెడ్డి కాశీ విశ్వేశ్వర రావు, పోతుల నాగరాజు, చిల్లా పురుషోత్తం, యాళ్ళ కాసుబాబు, పరసా కిరణ్, పోతుల అప్పారావు, అయితాబత్తుల శివ, గెద్దాడ శ్రీనివాస్, కొల్లు విష్ణు మూర్తి, ముత్తాబత్తుల రాంబాబు, యాళ్ల ఈశ్వరరావు, నామాడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ సేవాదళ్ సభ్యులు మారదాంరాష్ట్రాన్ని కాపాడుకుందాం

**బర్ల బాబురావు**



**కోరుకొండ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)** నారాలోకేష్ సేవాదళ్ సభ్యులుగా మారదాం రాష్ట్రాన్ని కాపాడుకుందాంఅనిరాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు యువతకు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా రాజానగరం నియోజకవర్గం నుండి లోకేష్ సేవాదళ్ పేరుతో 1000 మంది సభ్యులను చేర్చుకొని వారికి ప్రత్యేకమైన వస్త్రధారణ, గుర్తింపుకార్డు, వారికి ట్రైనింగ్ ఇచ్చి లోకేష్ తూర్పుగోదావరి జిల్లా లోకి అడుగుపెడుతుండగా లోకేష్ సేవాదళ్ సభ్యులు వారి వెన్నంటే ఉండి జిల్లా దాటేవరకు లోకేష్ బాబుకి అన్నిరకాలుగాఅందుబాటులో ఉంటామని,ఆయన పాదయాత్రకు సహకరిస్తూ సేవ దళ్ పనిచేస్తుందన్నారు.దీనికి ప్రతిఫలంగా 2024 తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజానగరం నియోజకవర్గం నుండి లోకేష్ సేవాదళ్లో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు నియోజకవర్గము నుండి కల్పించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని రాజానగరం నియోజకవర్గం యువత అనగా 21 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల వయసు వరకు సభ్యులుగా చేరుటకు అర్హత కలిగి ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజానగరం నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు వ్యక్తిగత ఫోను నంబరుకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సంప్రదించవచ్చున్నారు.నా ఫోన్ నెంబర్ 9848149049లోకేష్ సేవాదళ్లో చేరుదాం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుదాంఅని స్లోగన్ తెలిపారు.

# పరీక్షల్లో విజయం సాధించడం సులభం

**విజయీభవ" సదస్సు లో ఏపీఏ ఇండియా అధ్యక్షుడు కృష్ణ భరత్**



**మలికిపురం ఫిబ్రవరి 06 ప్రభాత వార్త :**
స్థానిక ఎం. వి. ఎన్ జే ఎస్ అండ్ ఆర్ వి ఆర్ కళాశాలలో జరిగిన కార్యక్రమం లో పరీక్ష విద్యలో భాగమని, సరైన అవగహన ఉంటే వాటిల్లో విజయం సాధించడం సులభమని ఏపీఏ ఇండియా అధ్యక్షుడు, సైకాలజిస్ట్ కృష్ణభరత్ పేర్కొన్నారు. సైకాలజిస్ట్ ల సంఘం ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో మలికిపురం లోని స్థానిక ఎం వి ఎన్ జే ఎస్ అండ్ ఆర్ వి ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు విజయీభవ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ కృష్ణభరత్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడితే సమర్థంగా ఎదుర్కోగలరని తెలిపారు. పరీక్షలు ప్రతిభకు కొలమానం కాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. పరీక్షలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని, విద్యలో భాగంగా చూడగలిగే దృక్పథాన్ని అలవర్చుకుంటే వాటి పట్ల ఉండే భయాన్ని అధిగమించడం సులభం అవుతుంది అని తెలిపారు. సబ్జెక్ట్ ని గుర్తుపెట్టుకోవడానికి ఎలా చదవాలి, పరీక్షల ముందు రోజు, పరీక్ష రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఏపీఏ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సైకాలజిస్ట్ ఎంపీ జానకిరామ్ మాట్లాడుతూ ప్రత్యేక పద్ధతుల్లో ప్రిపేర్ అవటం ద్వారా సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చు అని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో వివరించారు. ఏపీఏ ఇండియా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పీవీవీ వరప్రసాద్ మాట్లాడుతూ తమ సంఘం ద్వారా రాష్ట్రం లోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించేందుకు విజయీభవ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా తమ ప్రాంతంలో నిర్వహించడానికి సహకరించిన పాఠశాల కరస్పాండెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి అనుసంధాన కర్తగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం కోఆర్డినేటర్ నక్క రమేష్ బాబు వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పండెంట్ ఎం వి సత్యనారాయణ మూర్తి, ఏపీఏ ఇండియా యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఏ.తేజ, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్ వి రమణ రావు, ఉపాధ్యాయులు రామకృష్ణ, సూర్యనారాయణ, విజ్ఞాన్, వికాస్, గౌతమ్ గూడపల్లి, ఏ ఎఫ్ బి టి, వివేకానంద పాఠశాలల పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్రుని సంబరం..

**తిరణాలను తలపించిన వేడుక...అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు..**

**అంబాజీపేట, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త..**
మండలంలోని గంగలకుర్రు అగ్రహారం పంచాయితీ పరిధిలోని అరిగెల వారిపాలెంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామివారి సంబరాన్ని సోమవారం అత్యంత కన్నుల పండువగా జరిపారు. వీరభద్రుని ప్రతిమలతో స్థానిక కౌశిక వరకు శూలాలతో మేళ తాళాలు మంగళ



వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భారీ అన్నసమారాధన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు,సాంస్కృతి కార్యక్రమాలుఆకట్టుకున్నాయి. తిరణాలను తలపించేలా జరిగిన వేడుకలో వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. గ్రామస్తులు, దాతల సహాకారంతో అత్యంత సుందరీకరణంగా నిర్మించిన నూతన ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని ఆదివారం పునః ప్రతిష్టించారు.



## వైయస్సార్సీపీ భలోపేతానికి కన్వీనర్లు వాలంటీర్లు కృషి చేయాలి

**( రాష్ట్ర ప్రభుత్వవిప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పిలుపు)**

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 6( ప్రభాతవార్త)**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు, వాలంటీర్లు, నాయకులు కార్యకర్తలు కృషి చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్,పియుసిచైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం లో మండల బూత్ కమిటీల కన్వీనర్ కప్పల శ్రీధర్ అధ్యక్షతన సోమవారం జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైయస్ఆర్సీపీ క్యాడర్ అంతా క్రమశిక్షణతో ఐకమత్యంగా పనిచేసి, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నేత కర్రి నాగిరెడ్డి, మండల కన్వీనర్ కనుమూరి శ్రీను రాజు, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, ఎంపీడీవో నాతి బుజ్జి, సర్పంచులు గాదిరాజు రామకృష్ణంరాజు, పాల నాగేశ్వరరావు, పోచిరాజు బాబురావు దంపతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనావాసల మధ్య డంపింగ్ యార్డ్ తొలగించాలంటూ వినతి




**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త.**
నివాసాల మధ్యలో ఉన్న పాఠశాల, కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన భూమిలో పంచాయతీ వారు వ్యర్థాలను తెచ్చి డంపింగ్ యార్డ్ గా మార్చడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే డంపింగ్ యార్డ్ ను మార్చాలంటూ కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం అందించిన పరిస్థితి. వివరాలలోకి వెళ్ళితే అమలాపురం రూరల్ మండలం కామనగరువు పంచాయతీ కి చెందిన మెట్ల సత్యనారాయణరావు కాలనీవాసులు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భారతీయ జనత యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ వాసి యలమంచిలి బాలకృష్ణ స్థానికులతో కలసి కామనగరువు పంచాయితీ సెక్రటరీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో తన ద్రుష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ పెద్దల సూచనల మేరకు సమస్యను పరిశీలించి స్థానికులతో కలిసి స్పందన లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగెల తేజా వెంకటేష్, బీజేవైఎం అమలాపురం పట్టణ అధ్యక్షుడు నందూరి శ్రీరామ్, అమలాపురం రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# రావులపాలెంలో ఘనంగా శ్రీ వీరభద్రుల సంబరం



**రావులపాలెం, ఫిబ్రవరి 06 ( ప్రభాతవార్త) :**
రావులపాలెం సోమసుందర్ రెడ్డి నగర్ లో గల శ్రీ వీరభద్రుల సంబరం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయం వద్ద అర్చక స్వాములు అజయ్ శర్మ ఆధ్వర్యంలో వీరన్న స్వాములకు శుద్దోదక స్నానం, పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపుగా విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి చలివిడి, పానకాలు సమర్పించారు, అనంతరం పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం లో అమ్మవారికి పసుపు కుంకుమలు, చీర సారె సమర్పించి సోమసుందర్ నగర్ శివారు కాలువ గట్టున గల జమ్మి చెట్టు వద్ద వీరన్న బాబులకు బోనం సమర్పించారు. భక్తులు స్వామి వారికి వివిధ రకాల ప్రసాదాలు, స్వీట్ల తో నైవేద్యాలు చెల్లించారు. ఆలయం వద్ద భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు.

# గిరిజన ప్రాంత అభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయం : ఎమ్మెల్యే ధనలక్ష్మి



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
గిరిజన ప్రాంత అభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి. ధనలక్ష్మి అన్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలం, వంచంగి పంచాయితీ, బలిజపాడు, వంచంగిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ కూంట్రు. కాంతం అధ్యక్షతన జరిగింది. బలిజపాడు గ్రామంలో ఎమ్మెల్యే నాగులపల్లి. ధనలక్ష్మి ఇంటింటా వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. బలిజపాడు గ్రామంలో డ్రైనేజీలు కూడుకుపోయాయని, త్రాగునీటి సమస్య, విద్యుత్ స్తంభాలు , మరుగుదొడ్లు, వాల్మీకి కులధ్రువపత్రాలు లేక కనీసం పింఛను కూడా రావడంలేదని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. త్రాగునీటి నూతన పథకం మంజూరు అయ్యిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఉపాధిహామీ పథకంలో డ్రైనేజీలు పూడికతీత తీయించాలని ఏపీవో సురేష్ కుమార్ కు సూచించారు. వాల్మీకి కులధ్రువ పత్రాలు లేకపోయినా గతంలో సెల్ఫ్ అఫీడవిట్ ద్వారా పథకాలు ఇప్పించామన్నారు. ఇప్పటి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు నిర్మించకుండా నిధులు డ్రా చేసి దోచేయడంపై కేసు విచారణ జరుగుతుందన్నారు. ఇదే గ్రామానికి చెందిన కూంట్రు. బుసమ్మ అనే మహిళను వివరాల్లో 'మగ ' అని చూపించడం వల్ల చేయూత రాలేదని తెలిపింది. విద్యార్థినులు మా పాఠశాలకు సిసి రోడ్డు వేయించమని ఎమ్మెల్యే ని కోరడంతో ముందు ఆ రోడ్డు నిర్మాణానికి సిద్ధం చేయమని ఎమ్మెల్యే సూచించారు. కుంతీదేవిమకాల్లో మహిళలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి, హారతులు ఇచ్చారు. పథకాలను ఎమ్మెల్యే వివరించారు. వంచంగి వాల్మీకి పేటలో చేతిపంపు, విద్యుత్ సమస్య, వాల్మీకి కులధృవ పత్రాల సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపారు. త్రాగునీటి చేసి పంపు ఏర్పాటుకు జియాలజిస్ట్ తో పరిశీలన చేయించాలని ఆర్ డబ్ల్యూ.ఎస్ ఏఈ మణికంఠకు సూచించారు. జలజీవన్ మిషన్ పనులు పూర్తికాకుండా బిల్లులపై సంతకాలు చేయవద్దని సర్పంచ్ కాంతంకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి. రామకృష్ణ, దాట్ల. వెంకటేష్ రాజు, వైస్ ఎంపీపీలు సప్పా సత్య చంద్రరాణి, జుర్ర రాజేశ్వరి, జుర్రా చవల జయబాబు, కోసూరి ధర్మ రాజు, బిత్తర పెదజయబాబు, జర్తా నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కోసూరి చిన్నాలమ్మ, కనిగిరి గంగ దుర్గ, సర్పంచులు కొంగర మురళీ కృష్ణ, దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, తొంటా అదిరాజు, ఎంపీడీఓ బాపన్నదొర, డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. జడ్డంగి ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.



## ఎంపీపీని సన్మానించిన మహిళా సంఘాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త.**
రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య సమావేశం సోమవారం అధ్యక్షురాలు కొనకం. వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్, త్రాగునీటి సమస్యను 10 సంవత్సరాలు మహిళలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి మండల పరిషత్ నిధులనుండి 2.5 లక్షలతో ఎంపీపీ గోమ్ము వెంకటలక్ష్మి కేటాయించి ఏర్పాటు చేశారు. సోమవారం నీటి కొళాయిని ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం మండల సమైక్య అధ్యక్షురాలు కే. వరలక్ష్మి అధ్యక్షతన ఎంపీపీని సాలువాని కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏపిఎం ఆదినారాయణ, మండలి లీడర్లు పూసం లింగమ్మ, తిర్రి వరలక్ష్మి, బీరబోయిన జోగారత్నం, సీసీలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, వివో లీడర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సర్పంచ్ విజయ దుర్గ ఆర్థికసాయం



**,శంఖవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన పెద్దాడ చంటమ్మ, నురుకుర్తి నాగలక్ష్మి బాధిత కుటుంబాలకు సర్పంచ్ ఈగల విజయ దుర్గ రవికుమార్ 25 కేజీలు బియ్యం,కూరగాయలు, 5000 రూపాయలు నగదు అందజేసి అండగా నిలిచారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈగల అప్పారావు, వైయస్సార్సీపి నాయకులు కోన బాబ్జి, ఎడ్ల సత్యనారాయణ, ఈగల రాజబాబు , కే నూకరాజు, యమ్ రమణ, యమ్ సత్తిబాబు, యం శ్రీను, ఇ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాల్సిందే : బండారు సత్యానందరావు



**కొత్తపేట ఫిబ్రవరి6 ప్రభాతవార్త:**
అగ్ని బాధ్యత కుటుంబాలను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం మడికి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం కాగా గళ్ళా నాగ వరలక్ష్మి, దేవరపూడి సత్యవతిలు నిరాశ్రులయ్యారు. ఇంట్లో ఉన్న దుస్తులు, వంట పాత్రలు, ఎలక్ట్రానిక్ సామాన్లు, బంగారు ఆభరణాలు, ఇటీవలే బ్యాంకు నుండి తీసుకున్న డ్వాక్రా నగదు మంటలకు కాలి బూడిదవ్వగా ఆస్తి నష్టం భారీగానే సంభవించింది. కాగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా విషయము తెలుసుకున్న బండారు సత్యానందరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన ఇరు కుటుంబాలకు బియ్యం, వంట పాత్రలు, దుప్పట్లుతో పాటు నగదు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ప్రభుత్వం నుండి రావలసిన సహాయం గురించి అగ్నిమాపక అధికారులు, తహసిల్దార్ లతో మాట్లాడి తక్షణమే వారిని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, ఈదల రమేష్, మామిడిశెట్టి ఏడుకొండలు, అడ్డాల సత్యనారాయణ రాజు, గుబ్బల మూర్తి, బోడపాటి మారుతి, యు రాజు పలువు నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో స్పందన : ఆర్జీలు స్వీకరించిన కమిషనర్



**కాకినాడ సిటీ,పిభ్రవరి 6(ప్రభాతవార్త)**
సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ కే. రమేష్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పారిశుధ్యం, మంచినీరు, టౌన్ ప్లానింగ్ వంటి వివిధ సమస్యలపై నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఆర్థికపరమైన, న్యాయవివాదాలు ఉన్న అంశాలు మినహా ప్రతి ఒక్క సమస్యను నిర్ణీత వ్యవధిలో, నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి. సత్య కుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎం హెచ్ వో డాక్టర్ పృద్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న ఆటోడ్రైవర్ కు దాతల సాయం

**రావులపాలెం, ఫిబ్రవరి 06 ( ప్రభాతవార్త) :**
రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ కు దాతలు ఆర్థిక సాయం అందజేసారు. రావులపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాజమండ్రి మణికంఠ రెండు కిడ్నీలు పాడైపోవడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మణికంఠకు వైద్యం చేయించేందుకు అతని కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాశీ అన్నపూర్ణ దేవి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం మణికంఠ ఇంటికి వెళ్లి రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించేందుకు తమ సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మణికంఠ కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాట్మెంటన్ డబుల్స్ టోర్నమెంట్ ప్రారంభం..



**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** కామనగరువు గ్రామంలో మాజీ సర్పంచ్ రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) గృహ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా బ్యాట్మెంటన్ డబుల్స్ టోర్నమెంట్ ను అమలాపురం తాలుకా ఎస్సై. ఏ. పరదేశి, ప్రారంభించారు. మహా శివరాత్రి ని పురస్కరించుకుని వరుసగా రెండవ ఏడాది నిర్వహిస్తోన్న ఈ పోటీల్లో పాల్గొనే గ్రామాల పరిధి ప్రతి సంవత్సరం పెంచుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 9 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం ప్రారంభమైన ఈ పోటీలు లిగ్స్, సెమీస్. మరియు ఫైనల్స్ వారిగా మహాశివరాత్రి వరకు, జరుగుతాయని, గెలుపొందిన వారికి రూ. పదివేలు నగదు, బహుమతులు అందజేస్తామని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై పరదేశి మాట్లాడుతూ 30 మంది ఆటగాళ్లు పాల్గొనడం విశేషమని యువత ఆటలతో ఆరోగ్యం మరియు ఆహ్లాదం చేకూరతాయని పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో కోనసీమ గౌడ్ సంఘం అధ్యక్షులు రాజులపూడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) నీటి సంఘం మాజీ డైరెక్టర్ కామన గంగాధర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుల పూడి సత్యనారాయణ, దాసరి సాయి బాబా, రేలింగి సూరిబాబు, స్వామి రాజులపూడి స్వామి, మట్ట మాధవ్ గౌడ్, డ్రిల్ మాస్టర్, కామన మధుసూదన్ రావు, సురేష్, నాని, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి కార్యాలయం ముట్టడి


### ంఅదాని లావాదేవీలపై జెపిసి విచారణ జరపాలి..డిసిసి

**అమలాపురం, పిబ్రవరి 6,ప్రభాతవార్త** అదాని కంపెనీ లో జరిగిన లావాదేవీలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం లో సోమవారం ఎల్ఐసి కార్యాలయం,ఎస్బిఐ జాతీయ బ్యాంకుల వద్ద జిల్లా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకులు,ఎల్ఐసి కార్యాలయాలను ముట్టడి,ధర్నా, నిరశన ప్రదర్శన చేపట్టి తమ డిమాండ్ లపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఏఐసీసీ ఆదేశానుసారం ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపు మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జరిగిన ఈ నిరశనకి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్రావు ఆధ్వర్యం వహించారు.ఎల్ఐసి మరియు ఎస్బిఐ జాతీయ బ్యాంకుల ద్వారా పేద మధ్య తరగతి ప్రజలతో పెట్టుబడులు పెట్టించి ఆదానీ గ్రూపు సంస్థలకు తరలించారని ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ప్రభాకర్ ్రావు ద్వాజమెత్తారు.ఆదాని కంపెనీలలో జరిగిన అవకతవకలపై సుప్రీమ్ కోర్టు ప)దాన న్యాయమూర్తి సమక్షంలో లేదా జాయింట్ పార్లమెంట్ కమిటీ(జెపిసి) ఆధ్వర్యంలో నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ బలవంతపు పెట్టుబడులపై పార్లమెంటులో చర్చించి పెట్టుబడి దారులను రక్షించేలా తగు చర్యలు తీసుకోవా లన్నారు. ఆదానీ గ్రూపు సంస్థలలో జరిగిన అవకతవకలపై హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక ఆధారంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమించి విచారించవలసిందిగా డిసిసి అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ,వ్యాపార వేత్త అదానీల మధ్య ఉన్న చీకటి ఒప్పందాన్ని బయటపెట్టాలని, పేద మధ్య తరగతి ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అంబానీ, ఆదానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ సంస్థలను దార దత్తం చేస్తున్న నరేంద్ర మోడీ డౌన్డౌన్ అని,బిజెపి ప్రభుత్వం నశించాలని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి,అసెంబ్లీ ఇన్చార్జుఅయితాబత్తుల సుభాషిణి,ములపర్తి మోహన్రావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



వంటెద్దు బాబి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటి ప్రవీణ్ కుమార్ నాయకులు సుగ్ల ప్రసాద్,పోలిశెట్టి హరిబాబు, డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు,కుడిపూడి శ్రీనివాస్,మాచవరపు శివన్నారాయణ, ఏపీజేడబ్ల్యూ రెడ్డిబాబు, అప్పన శ్రీరామకృష్ణ,చిలకపాటి శ్రీధర్, సాధనాల చినసత్యనారాయణ, మొల్లేటి వెంకటేశ్వర రావు, తో పెల్ల సుబ్రహ్మణ్యం,వాకపల్లి రాంబాబు,రొక్కల సత్యనారాయణ,కాండ్రేగుల సురేష్, యల్లమిల్లి నాగేశ్వరరావు,కొల్లి సరోజిని, చేగోండి సూరిబాబు,ఎం లక్ష్మణ్,కడలి సత్యనారాయణ, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి :ఎంపీపీ పర్వత



**శంఖవరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దత్తత దేవాలయమైన శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి ఆలయం 56 లక్షల 75 వేల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ పర్వత రాజబాబు తెలిపారు. మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో గల అన్నవరం దేవస్థానం దత్తత దేవాలయమైన శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ఎంపీపీ పర్వత రాజు బాబు ఉపసర్పంచ్ చింతమనీడి కుమారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వచ్చే శివరాత్రి కళ్యాణ మహోత్సవం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బైరా శ్రీరామూర్తి, బైరా రవణ, బొమ్మిడి లిలియ్య, జట్ల లచ్చరావు, ఆలయ పూజారి బ్రహ్మానందం, సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 150 భగవద్గీత పుస్తకాలు పంపిణీ



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త) :** మండలంలోని ఎండపల్లి గ్రామంలో సోమవారం భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. భీష్మ ఏకాదశి పురస్కరించుకొని త్రయహం నిర్వహించారు. త్రయాహం ముగింపు సందర్భంగా గ్రామస్తులు సహాయ సహకారాలతో శ్రీ విఘ్నేశ్వర బాల భక్త భజన సమాజం, శ్రీ శారద మహిళ భజన సమాజం ఆధ్వర్యంలో చదువుకుంటున్న విద్యార్థులతో పాటు 150 మందికి భగవద్గీత పుస్తకాలను ఉచితంగా అందజేసినట్లు భజన సమాజం నిర్వహకులు తెలిపారు.

# కౌలు రైతు, కార్మిక సంఘాల జిల్లా సదస్సు

**అమలాపురం, పిప్రవరి 6,ప్రభాతవార్త** కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వ కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలను మరింత జటిలం చేస్తోందని సిటియూ కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.తమ న్యాయ మైన కోర్కెలను ఆమోదించకుండా,అత్యంత ధనవంతులైన ఆదానీ, అంబానీ వంటి వారి సేవలో మునిగి తేలుతోందని వక్తలు సదస్సులో ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకంగానూ, ప్రైవేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగాను ఉందని ఇటువంటి ప్రజా వ్యతిరేక



విధానాలకు బదులుగా ప్రజా అనుకూల విధానాల కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక పోరాట ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సదస్సు తీర్మాణించింది.స్థానిక ఎంప్లాయిస్ హోమ్ నందు జరిగిన జిల్లా సదస్సులో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి హరిబాబు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నూర్ మహమ్మద్ ముఖ్య వక్తులుగా హాజరై మాట్లాడారు.కార్మికులను యజమానులకు బానిసలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసి లేబర్ కోడ్లను పార్లమెంట్లో తన మంద బలంతో పాస్ చేసిందని కార్మికుల నియామకాలు, తొలగింపులను యజమానులు ఇష్టారాజ్యం చేసిందన్నారు. అందరికీ సామాజిక భద్రత తదితర కోర్కెలను మోడి ప్రభుత్వం పట్టించుకోలేదు. తమ శ్రమతో దేశ సంపదలను సృష్టించే కార్మికులు, సంపదలో తమ న్యాయమైన వాటా కోసం పోరాటం కొనసాగించాలి. దీని కోసం ఏప్రిల్5 ఢిల్లీ పోరాట ప్రదర్శనలో కార్మిక కర్షక వ్యవసాయకార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు .నాయకులు కారెం వెంకటేశ్వరరావు,కె కృష్ణవేణి, కుడిపూడి రాఘవమ్మ, పితల రామచంద్ర రావు,జి దుర్గా ప్రసాద్,ఎన్ బలరాం,పి వసంతకుమార్,బేబీ గంగా రత్నం, వి రాంబాబూ, వి మోహనరావు, నిమ్మ కాయల వెంకటేష్,ఐ మంగా దేవి, దైవకృప తదితరులు పాల్గోన్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి: ఎంపీపీ



**ముమ్మిడివరం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** అధికారులు ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ముమ్మిడివరం ఎంపీపీ కోలా గంగాభవాని పేర్కొన్నారు ముమ్మిడివరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోలా గంగాభవాని అధ్యక్షతన సోమవారం జరిగింది సమస్యలు సర్వసభ్య సమావేశంలో చర్చకి తీసుకువచ్చిన వాటికి పరిష్కారం లభించడం లేదు అంటూ అధికార పార్టీ ఎంపీటీసీ సర్పంచ్ మోకా రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో కేబుల్ వైరు ఏర్పాటు చేయాలని 9 నెలల క్రితం విద్యుత్ శాఖ ఎంతవరకు సమస్య పరిష్కరించలేదని గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అందరూ అభ్యంతరం చెప్పడంతో ఆ పనులు ప్రారంభించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. పనులు ప్రారంభించకపోవడంపై ఆర్డబ్ల్యూఎస్ నానాజీ నిలదీశారు ఇటువంటి సమస్యలు పరిష్కరించలేనప్పుడు మండల పరిషత్ సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు సమావేశాలు నిర్వహణలో సమయపాలన పాటించకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు మండలంలో కొన్ని గ్రామాల్లో రబి వరి నాట్లు వేసిన అవి చచ్చిపోతున్నాయని ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించి రైతులకు సరైన సూచనలు ఇవ్వడం లేదని ఎంపీపీ గంగాభవాని తోపాటు గేదెలంక సర్పంచ్ సాన బోయిన పల్లయ్య వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ ను నిలదీశారు సిహెచ్ గున్నేపల్లి శివారు దేవరపల్లిలో 40 మంది విద్యార్థులు ఉన్న వారికి పాఠశాల భవనం లేక ఇబ్బంది పడుతున్నారని జగనన్న కాలనీలో రోడ్లు స్థలాలు మెరక చేయకపోవడంతో ఇల్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రావడంలేదని ఆ గ్రామ ఎంపీటీసీ గొల్ల కోటి వీర హను దుర్గా పద్మజ సమావేశం తీసుకొచ్చారు సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ ప్రగతిని వివరించారు ఎంఈఓ బొజ్జ రమణశ్రీ మాట్లాడుతూ మండలంలో 654 మంది 8వ తరగతి విద్యార్థులకు 80 మంది ఉపాధ్యాయులకు 30వేలు విలువల ట్యాబులు అందించడం జరిగింది అన్నారు పదో తరగతి పరీక్షకు సంబంధించి 737 మందికి ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు నాడు నేడు పథకానికి సంబంధించి నాలుగు పాఠశాలలో జూనియర్ కళాశాల భవన నిర్మాణంలో జాబ్ జరుగుతుందన్నారు వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 70 35 ఎకరాల్లో వరి నాట్లు వేయగా 38 36 మంది రైతులు ఈ గ్రాఫ్ నమోదు చేయించుకున్నారని మరో 30 99 మంది ఈ గ్రూపు నమోదు చేసుకోవాల్సిందన్నారు మండల ఇంజనీర్ పాలకొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులకు సంబంధించి ఏడు పనులకు 30 లక్షల 42, వేలు మంజూరయ్యాయని ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు ఏడు పనులకు సంబంధించి మూడు కోట్ల 66 లక్షలు విడుదల ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించి నిధులు విడుదలలో జాప్యం వల్ల నిర్మాణం ఆలస్యం అవుతుందన్నారు ఉపాధి హామీ పథకం పనులు రైతులకు ఉపయోగపడే విధంగా చేపట్టాలని జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు సూచించారు. ఎంపీడీవో ఏ ఎన్ శ్రీనివాస్ 23 24 సంవత్సరాల సంబంధించి బడ్జెట్ ప్రవేశపెట్టారు వివిధ పద్ధతులకు సంబంధించి 22 కోట్ల 85 లక్షల 73వేలు ఆదాయంగాను 22 కోట్ల 85 లక్షల 500 ఖర్చు రా చూపుతో 52 వేల 500 మిగులు బడ్జెట్ ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది ఈ సమావేశంలో తాసిల్దార్ ఎడ్ల రాంబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఆదిత్య యన్.యస్ యస్ అపోలో మెడికల్ క్యాంపు



**గండేపల్లి ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యన్.యన్.యస్, అపోలో సన్ షైన్ ఆసుపత్రి మెడికల్ క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.ఈ నెల ఆరవ తేదీ నుండి 11 వ తేదీ వరకు వారం రోజుల పాటు జరుగుతాయన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం అనేది చాల ముక్యమైనఅని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని, మనం ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించగలం అని ఆయన తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ నందు విద్యార్థులకువివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనేక రకాలైన ఆరోగ్య సమస్యల పైన విద్యార్థులకు అవగాహనకల్పిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు పర్యవేక్షించి తగు సూచనలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. దీనిలో కళాశాల యన్.యన్.యస్ పి వో,వాలంటీర్లు పాల్గొన్నారు.

## రెండో విడత నిధులు విడుదల చేయాలంటూ కలెక్టర్ కు ఓ తండ్రి వినతి

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త.** కొంత మంది విద్యార్థులు చేసిన అవకతవకులకు రెండో విడత విదేశీ విద్యా నిధులు విడుదల కాక తమ కుమారుడు విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నాడని ఓ తండ్రి ఆవేదన. వివరాలలోకి వెళ్ళితే రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం గొల్లపాలెం కి చెందిన గుండుమేను నారాయణ మూర్తి కుమారుడు హిమని నందన్ యాదవ్ వైద్య విద్యను అభ్యసించడానికి 2018లో చైనా వెళ్లిన తన కుమారుడికి 2019లో బి సి వెల్ఫేర్ ద్వారా 10లక్షలు మంజూరు కాగా 2020లో 5లక్షలు విడుదల చేశారు. విదేశీ విద్యా పథకం లో అవకతవకలు జరిగాయంటూ అసలైన లబ్దిదారునికి నేటికీ నిధులు విడుదల కాకపోవడంతో తమ కుమారుడు విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నారని నారాయణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెండో విడత నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందన లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం ఇచ్చారు నారాయణ మూర్తి.

## గ్రామ అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం : జడ్పీటీసీ శ్రీనివాస్



**అయినవిల్లి, ఫిబ్రవరి 6 ( ప్రభాత వార్త ) :** ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుండే విధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపట్టి అమలు చేస్తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని అయినవిల్లి గ్రామంలో మంజూరైన ఎంపి నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం శ్రీనివాస్ భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాకర శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ నంబూరి రాంబాబు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడలి వెంకటరమణ, మాజీ సొసైటీ చైర్మన్ కాకిలేటి శ్రీనివాస్, పశ్చిమాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిఐఎస్ మండల అధ్యక్షునిగా రాజేంద్ర ప్రసాద్

**ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.**



బుద్దిసొసైటిఆఫ్ ఇండియా ఉప్పలగుప్తం మండలశాఖ అధ్యక్షునిగా బుడితి బాబూరాజేంద్రప్రసాద్ ఎంపికయ్యా రు సోమవారం అంభేద్కర్ కమ్యూనిటీ హాల్ ఉప్పలగుప్తం నందు నందిక శ్రీను అధ్యక్షతన బి ఎస్ ఐ మండలశాఖ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ఎక్స్ ప్రెసిడెంట్ మట్ట వెంకట్రావు,జిల్లా ప్రెసిడెంట్ మట్టాసిద్దార్ధగౌతమ్ ,జిల్లా సెక్రటరి కాశి వెంకటరమణ, ట్రేజరర్ సకిలేప్రుద్విరాజు సమక్షములో ఉప్పలగుప్తం మండల బి ఎస్ ఐ శాఖను ఏర్పాటు చేయడంతో అధ్యక్షునిగా రాజేంద్ర ప్రసాద్ , 1వ ఉపాధ్యక్షులు నందికం శ్రీనివాసరావు, 2 వ నడింపల్లి సుబ్బరాజు, జనరల్ సెక్రటరీగ గిడ్ల రమేష్ , జాయంట్ సెక్రటరి మధురప్రతాప్, ట్రెజరర్ పెట్టా శ్రీను, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కోటుం వెంకటేశ్వరరావు, తాళ్ళరవి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ముత్తాబత్తుల వెంకటరమణ, పెయ్యలదుర్గాప్రసాద్ ,పరమటసూర్యప్రకాశ్, గొసంగి శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## విధి నిర్వహణలో అందించిన సేవలతోనే గుర్తింపు


**పి గన్నవరం ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త )** ప్రతి ప్రభుత్వ అధికారికి విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని పి. గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం పి. గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద సమావేశంలో విధి నిర్వహణలో విశేష సేవలు అందించి ప్రభుత్వం నుండి ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులను ఎంపీపీ అంబటి భూలక్ష్మి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ప్రశంస పత్రాలు అందుకున్న మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్య, ఎస్సై గంగాభవాని, డిప్యూటీ తహసిల్దార్ బి.గోపాలకృష్ణ, ఎనర్జీఎస్ ఏపీవో చంద్రమోహన్, సచివాలయ సిబ్బందిని ఎంపిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోన హేలీనా, ఎంపీటీసీలు ఆదిమూలం సూర్యనారాయణ, అవనిగడ్డ సత్తిబాబు, పప్పుల సాయిబాబు, కొక్కిరి లక్ష్మి, పల్లి మోసే, సర్పంచ్ లు బొండాడ నాగమణి, పసలపూడి రామకృష్ణ, కొంబత్తుల ఏసుబాబు, బీర వెంగమంబ, నాయకులు కుంపట్ల నాయుడు, యర్రంశెట్టి తాతకాపు, కుసుమ చిన్న, అంబటి సత్య మణికంఠ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ హుండీ ఆదాయం 40 లక్షలు



**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు హుండీలు తెరచి లెక్కించగా కళ్యాణం జరిగిన 10 రోజులకుగాను ప్రధాన ఆలయ హుండిల ద్వారా రూ.39,14,267,గుర్రలక్క అమ్మవారి హుండీ ద్వారా రూ.01,05,586,అన్నదానం హుండిల ద్వారా రూ 14,083, మొత్తం రూ. 40,33,936 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా దేవదాయ శాఖ అధికారి అసిస్టెంట్ కమీషనర్ కే ఎన్ డి పి ప్రసాద్, ఆలయ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ,చైర్మన్ %ఁ% ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహద్దూర్,ఎంపిటిసి బైరా నాగరాజు, అమలాపురం తనిఖీదారు జె రామలింగేశ్వరరావు, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**అంబాజీపేట, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త..** అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.పెదపూడి శివారు పెచ్చెట్టివారిపాలెంకు చెందిన చుట్టుగుళ్ల సాయిబాబు (57) తన మోటారు సైకిల్ పై అంబాజీపేట వస్తున్నాడు. స్థానిక బస్ స్టేషన్ సమీపంలోకి వచ్చే సరికి రహదారిపై నిలిపి ఉన్న లారీని సాయిబాబు తప్పించే ప్రయత్నం చేస్తుండగా తీవ్రంగా గాయపడ్డాడని స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడను 108లో అమలాపురం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుని కుమార్డు ప్రశాంతకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వై.సూర్యనారాయణ తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సహజంగా మెరిసిపోండి..

**చుట్టు వేడుకల వాతావరణమే! సహజంగా అందంగా కనిపించాలనుకుంటాం. కేవలం మేకప్‌పైనే ఆధారపడితే ఎలా? సహజంగా మెరిసిపోండి.**

- ఈ కాలం దాహంగా లేదని పట్టించుకోం కానీ. తప్పక తరచూ నీటిని తాగాలి. శరీరంలోని మలినాలన్నీ బయటికి పోయి చర్మం కాంతులీనుతుంది. కావాల్సిన తేమా అందుతుంది.



- ఉదయాన్నే లేవడానికి కాస్త బద్ధకంగా అనిపిస్తుంది. దొరికిన కొద్ది సమయాన్ని నిద్రకే కేటాయించాలనిపిస్తుంది. దాన్ని వదిలించుకొని చెమట చిందించండి. ఇంట్లోనే తిరగడం, నిలబడి జాగింగ్, ప్లాంక్, స్ట్రెచ్‌లు వంటివాటికి ఓ పావుగంట కేటాయించారంటే శరీరం దృఢంగా అవడమే కాదు.. ముఖమూ మెరుస్తుంది.
- చలి గాలులకు ముఖం పొడిబారుతుంటుంది. మృతకణాలు పేరుకుపోతుంటాయి. ఫలితమే నిర్జీవమైన ముఖం. రెండు మూడురోజులకోసారి శరీరమంతా మృదువుగా స్క్రబ్ చేయడం తప్పనిసరి చేసుకోండి. మృతకణాలు తొలగి చర్మానికి సహజ కాంతి వస్తుంది. తర్వాత ఏదైనా షీట్ లేదా ఇంట్లో చేసిన వాటితో మాస్క్ చర్మానికి కావాల్సిన పోషకాలూ అందుతాయి.
- ఉదయం, సాయంత్రం ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, చర్మతీరుకు తగిన మాయిశ్చరైజర్ రాయడం అలవాటుగా చేసుకోవాలి. ఎండలో బయటికి వెళుతోంటే సన్‌స్క్రీన్ లోషన్ తప్పక రాయాలి.
- నిద్ర శరీరానికి ఓ వరం. శరీరాన్ని మరమ్మతు చేసి ఆరోగ్యంగా ఉంచడమే కాదు.. చర్మానికీ తాజాదనాన్ని అందిస్తుంది. వేళ్లకి పడుకోవడం, కనీసం 7 గంటలు నిద్ర ఉండేలా చూసుకోండి. మేకప్ అసరం ఉండదంటే నమ్మండి. ❑

# మూగబోయిన సుస్వరాల 'వాణి'!



**ఆమె గొంతు సుస్వరాల అక్షయ పాత్ర.. ఎలాంటి పాట నైనా వినసొంపుగా పలికించగలదు. కొత్తగా వచ్చే హీరోయిన్‌కు కొత్త గొంతు కావాలంటే చాలు. సంగీత దర్శకుల కళ్లన్నీ వెతికేది ఆమెనే. అలాంటి తేనెలొలుకు గాత్రం నేడు మూగబోయింది. పాటనే తన ప్రాణంగా భావించిన ఆమె.. అదే పాటను ఒంటరిని చేసి వెళ్లారు. సినీ సంగీత ప్రియుల్ని శోకసంద్రంలో ముంచెత్తారు. పది రోజుల పసిపాప భవిష్యత్తులో సంగీత ప్రపంచాన్నే ఏలుతుందన్న జోస్యాన్ని నిజం చేస్తూ.. నాలుగు దశాబ్దాల పాటు తన గాత్రంతో అలరించిన పద్మభూషణ్ వాణీ జయరాం తాజాగా కన్నుమూశారు. ఈ నేపథ్యంలో పలు సందర్భాల్లో తన జీవితంలోని కొన్ని కీలక మలుపుల గురించి ఆమె పంచుకున్న విశేషాలు తెలుసుకుందాం..**

**జోస్యం ఫలించింది....** నేను పుట్టిపెరిగింది సంగీత కుటుంబంలో అమ్మ ప్రోత్సాహంతో చిన్నతనం నుంచే కర్ణాటక సంగీతంలో ఆరితేరా. మా అమ్మానాన్నలకు నేను ఏదో అమ్మాయిని. నేను పది రోజుల పాపాయిగా ఉన్న సమయంలో నాన్న నా జాతకం చూపించాడనికి వెల్లూరులోని ఓ జ్యోతిష్యుడి దగ్గరికి వెళ్లారు. భవిష్యత్తులో నేను గొప్ప గాయనిని అవుతానని ఆయన జోస్యం చెప్పారట. 'కలైవాణి' అని పేరు పెట్టమనీ సలహా ఇచ్చారట. ఇక ఈ విషయాలన్నీ అమ్మతో చెప్పగానే తను ఆశ్చర్యపోయిందట. రోజుల పసిపాప గురించి ఇంత గొప్పగా చెప్పడమేంటని నవ్వేసిందట. కానీ ఏళ్లు గడిచే కొద్దీ ఆ జోస్యమే ఫలించింది. ఐదేళ్ల వయసులోనే సంగీత శిక్షణలో చేరిన నేను.. పదేళ్ల వయసులోనే రేడియోలో పాటలు పాడడం, నాటకాలు వేసే స్థాయికి ఎదిగాను. ఇక పెద్దయ్యే క్రమంలో గొప్ప గొప్ప సంగీత విద్వాంసుల వద్ద కర్ణాటక, హిందుస్థానీ సంగీత పాఠాలు నేర్చుకున్నా శాస్త్రీయ సంగీతంలో.

**ఓనమాలు దిద్దినా..** నాకు సినిమా సంగీతంలోని రావాలన్న కాంక్షే చిన్నతనం నుంచి ఉండేది. అది మా వారు జయరాం ద్వారా నెరవేరింది.



**బ్యాంకు ఉద్యోగం వదులుకున్నా.....** సంగీత శిక్షణ కోసం మావారితో కలిసి హైదరాబాద్ నుంచి ముంబయి వెళ్లాను అక్కడే ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటూ ఉస్తాద్ అబ్దుల్ రెహ్మాన్ ఖాన్ దగ్గర శిక్షణలో చేరాను. ఉదయం 10 గంటలకు మొదలయ్యే శిక్షణ.. సాయంత్రం 6 దాకా కొనసాగేది. ఒక్కో రోజు 18 గంటలు సంగీత సాధనలోనే గడిపేసేదాన్ని. ఈ బిజీ షెడ్యూల్ వల్ల నేను అప్పటివరకు చేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని సైతం వదులుకున్నా. ఆపై నేను చేసిన సంగీత కచేరీలు నాకు బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టేందుకు దారులు తెరిచింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, ఒరియా.. వంటి భాషల్లో సుమారు 11 ఏళ్ల పాటు బిజీబిజీగా గడిపా.

**పాటే ప్రాణం.. ఎలా మర్చిపోగలను....** 14 భారతీయ భాషల్లో, సుమారు 10వేలకు పైగా పాటలు పాడా.. అయినా అవన్నీ గుర్తుపెట్టుకోగలగడం ఆ భగవంతుడి వరం. చాలామంది నన్ను అడుగుతుంటారు.. 'ఏ పాట అడిగినా సరే.. వెంటనే పాడేస్తారు. మీకు అలా ఎలా గుర్తుపెట్టుకోగలుగుతారు?' అని పాటనే ప్రేమించా, పాటనే ఆరాధించా.. పాటే నా ప్రాణం.. అలాంటిది దాన్నెలా మర్చిపోగలను?! నేను చాలాస్టేజ్ షోలలో పాటలు పాడాను. కెరీర్‌లో బిజీగా, అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడూ అనేక స్టేజ్ షోల్లో పాల్గొన్నా. వేదకలపై పదే పదే పాటలు పాడడం వల్లేనేమో.. నా పాటలన్నీ అలా గుర్తుండిపోయాయి. ఇక బాలీవుడ్, దక్షిణాదిన కొత్తగా వచ్చిన హీరోయిన్‌కు కొత్త వాయిస్ కావాలన్నా, ఏదైనా కఠినమైన పాట పాడాలన్నా.. సినీ, సంగీత దర్శకులు మరో ఆలోచన లేకుండా నన్ను ఎంచుకునే వారు. నిజానికి ఇవన్నీ సవాళ్లే అయినా ఇష్టంతో ఆకళింపు చేసుకొని మరీ వాటిని అధిగమించా.



**అదే నా సీక్రెట్...** నాకు ఇంతటి మధురమైన గాత్రం ఆ దేవుడిచ్చిన వరం.. దాన్ని కాపాడుకోవడం నా కర్తవ్యం. ఈ క్రమంలో కొన్ని సింపుల్ టిప్స్ పాటించేదాన్ని. ఆహారం విషయంలో ఒక క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అనుసరించేదాన్ని. ఇంటి పట్టునే వండుకొని తినేదాన్ని.. బయటి ఆహారం తినడం, బయటికెళ్లి భోజనం చేయడం.. నాకు నచ్చకపోయేది. వంట చేస్తూ కూడా పాటలు పాడడం, సంగీత సాధన చేయడం నాకిష్టం. అయితే నా చుట్టూ ఉండే చాలామంది.. 'మీ జీవితం మీకు బోర్ కొట్టట్లేదా? అనేవారు. కానీ నా గొంతును కష్టపెట్టుకోనంత వరకు ఏ చేసినా నాకిష్టమే! ఇక పాటలు పాడడం కాకుండా.. ఖాళీ సమయాల్లో పాటలు/గేయాలు రాయడం, పాటలకు సంగీతం సమకూర్చడం, బొమ్మలేయడం.. వంటి వాటి పైనా ఎక్కువగా దృష్టి పెట్టేదాన్ని. అలాగే ప్రతి విషయాన్నీ సానుకూల దృక్పథం తో చూడడం నాకు అలవాటు ప్రతి ఒక్కరి లోనూ ఓ కళ దాగుంటుంది. దానికి జీవం పోసినప్పుడే మన అస్తిత్వమేంటో ప్రపంచానికి తెలుస్తుంది. ❑

# విద్యార్థినులకు వెసులుబాటు

**నెలసరి ఇబ్బందులతో చదువుపై దృష్టి పెట్టడం అంత తేలిక్కాదు. ఆ సమయంలో మాకు విశ్రాంతి కావాలంటూ కేరళ విద్యార్థినులు నెలసరి సెలవులని పోరాడి సాధించుకుంటే.. గర్భధారణ హాజరుకి ఆటంకం కాకూడదంటూ మరో యూనివర్సిటీ మాతృత్వ సెలవులని ప్రకటించింది. ఆ స్ఫూర్తి దేశంలోని ఇతర కళాశాల అమ్మాయిలకూ ప్రయోజనాలు అందివ్వనుంది.**

బడిలో, కళాశాలలో హాజరుశాతం ఎంత ముఖ్యమో మనకు తెలుసు. కానీ నెలసరి ఇబ్బందులతో బాధపడే అమ్మాయిలు ఆ రోజుల్లోనూ పంటిబిగువున బాధను భరించి విద్యాలయాలకు రావాల్సిందేనా? కుసాట్ (కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) విద్యార్థినులు నెలలో రెండు రోజులు నెలసరి సెలవులు కావాలని నమితాజార్జ్ ఆధ్వర్యంలో పోరాటం చేశారు. సమస్యను అర్థం చేసుకున్న విశ్వవిద్యాలయం తప్పనిసరి హాజరులో 2 శాతాన్ని మినహాయించింది. ఈ వెసులుబాటుని ఇతర కాలేజీలకూ, పాఠశాల విద్యార్థినులకూ కూడా ఇవ్వాలని కేరళ జెండర్ కౌన్సిల్ ఆలోచిస్తోంది. 'పిల్లలు నెలసరి ఇబ్బందులతోనే బలవంతంగా బడులకు వస్తుంటారు. ఇది వారిలో మానసిక ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. ఆ సమస్య లేకుండా చేసేందుకు పాఠశాలల్లోనూ నెలసరి సెలవుల గురించి ఆలోచిస్తున్నాం' అంటున్నారు జెండర్ కౌన్సిల్ సభ్యురాలు పూర్ణిమ నారాయణ.



మంచి నిర్ణయం: పెళ్లి తర్వాతా కొంతమంది అమ్మాయిలు చదువుని కొనసాగిస్తున్నారు. అటువంటివారికి గర్భధారణ, అబార్షన్ వంటివి అవరోధాలు కాకూడదని కేరళలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రెండు నెలలపాటు మాతృత్వ సెలవులని ప్రకటించింది. ప్రసావనికి ముందు లేదా తర్వాత వెసులుబాటుని బట్టి ఈ సెలవులని తీసుకోవచ్చుట. 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకూ, తొలి రెండు కాన్పులకు మాత్రమే ఈ సెలవులని ఇస్తారు. ❑

## చెలి చిట్కా

తగినంత ఉప్పు తీసుకుని కార్పెట్‌పై చల్లండి. ఐదు నిమిషాలాగి బ్రష్‌తో గట్టిగా రుద్దితే ఉప్పుతో పాటు కార్పెట్ మీద పేరుకున్న దుమ్ము, ధూళి ఇట్టే వచ్చేస్తాయి.



# సృజనాత్మకతకు పనిచేపేలా..

**పిల్లలకు సెలవులు వచ్చినప్పుడు. వాటినీ మామూలు వాటిల్లా టివి, వీడియో గేములు ఆడటానికే పరిమితం చేస్తే ఎలా? పండగ సెలవులు వస్తే ఆ పండగ గురించి తెలియ జేస్తూనే.. సృజనాత్మకతకు పనిచేసేలా చేయండిలా..**

❖ ఉదాహారణకు మన పెద్ద పండగ సంక్రాంతిని ప్రతిబింబించేలా బొమ్మలు గీయమనండి. చిన్నపిల్లలు, తెలియదు అన్నారా.. ఫర్లేదు! భోగి మంటలు, సంక్రాంతి వేడుకలో కనిపించే భోగి కుండ, గాలిపటాలు, చెరకు గడలు, ముగ్గులు గురించి చెప్పి, గీయమనండి. మొబైల్, సిస్టమ్‌లో ఉదాహరణలు చూపిస్తే.. చక్కగా ప్రయత్నిస్తారు. ఊరికే వాళ్లకి మాత్రం ఏం ఆసక్తి ఉంటుంది. అందంగా గీస్తే వాటిని ఇంట్లో అలంకరిద్దామని చెప్పండి. ఉత్సాహంగా ప్రయత్నిస్తారు.

❖ కొంచెం పెద్దపిల్లలనుకోండి.. అట్టపెట్టలు, క్లే, పేపర్లతో క్రాఫ్ట్‌లు చేయమనండి. సొంతంగా గాలి పటాలనూ ప్రయత్నించమనొచ్చు. పూలు, రంగుల కాగితాలతో గుమ్మాలను అలంకరించడం వంటివీ చెప్పొచ్చు. అవి ఎలా ఉన్నా.. మీరు నవ్వద్దు, ఏమీ వ్యాఖ్యానించొద్దు. అప్పుడే వాళ్లకీ ఆనందం.. ఇంకోసారి భిన్నంగా ప్రయత్నించడానికి ఆసక్తి చూపుతారు. కావాలంటే.. 'ఇది బాగుంది.. ఇంకొంచెం అందంగా చేద్దా'మని మీ ఆలోచనలనీ జోడిస్తే కలిసి చేయడం తెలుస్తుంది. దాన్ని ఇంట్లో అందరికీ కనిపించే చోట పెడితే సరి.



❖ పండగంటేనే పిండి వంటలు.. ఎంత సేపూ మీరు చేయడమేనా! ఈసారి వాళ్లకీ అవకాశమివ్వండి. పెద్దవే అవసరం లేదు. లడ్డూలు చుట్టడం, ఉండలు చేయడం.. లాంటి చిన్న చిన్న పనులు అప్పగించండి. పనిలో ఉన్న కష్టం తెలుస్తుంది. తీరా వాళ్లు చేసింది నచ్చలేదు అంటే ఎంత బాధో అర్థమవుతుంది. తినేటప్పుడు పేచీలు పెట్టకూడదన్నదీ గమనిస్తారు.

❖ స్నేహితులకు పండగ శుభాకాంక్షలు చెబుతాం. పిల్లల్నీ ప్రోత్సహించండి. అయితే ఫోను, మెసేజ్‌లకే పరిమితం చేయొద్దు. రంగుల కాగితాలిచ్చి చిన్న ముగ్గులు, బొమ్మలతో శుభాకాంక్షలు రాసి, చిన్న చిన్న గ్రీటింగులుచేయమనండి. వాటిని వాళ్లతోనే ఇప్పించండి. ఇచ్చిన పిల్లలకీ, అందుకున్న వాళ్లకీ ఓ అందమైన జ్ఞాపకమవుతుంది. ❑

# మొక్కల కోసం వంటింటి వ్యర్థాలు

**పెరటి మొక్కలకు పోషకాలు అందించే వంటింటి వ్యర్థాలను బంగారంతో పోలుస్తారు నిపుణులు. వీటిని తగిన రీతిలో నిల్వచేసి ఎరువులా మార్చగలిగితే సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకానికి ఎంచక్కా వినియోగించొచ్చు.**

వ్యర్థాలు మట్టిని పోషక భరితంగా మారుస్తాయి. వీటిలోనూ రెండు రకాలుంటాయి. రంపపు పొడి, రాలిన ఆకులు, కొమ్మలు, బూడిద బ్రౌన్ వేస్ట్‌కాగా, గడ్డి మొక్కలు, పండ్ల తొక్కలు, కాఫీ పొడి, కూరగాయల వ్యర్థాలు వంటివి గ్రీన్ వేస్ట్. ఈ రెండు రకాల వ్యర్థాలను నీరు, పేడ, మట్టితో కలిపి సరైన రతిలో నిల్వ చేస్తే వీటిలోని బ్యాక్టీరియా, ఫంగై, మైక్రో ఆర్గానిజమ్స్ వంటి వన్నీ కలిసి సేంద్రియ ఎరువును తయారు చేస్తాయి. గింజల తొక్కలు, కూరగాయల తొక్కలు, టీబ్యాగులు, ఆకులు, కాగితాలు లేదా కార్డ్‌బోర్డు చనిపోయిన మొక్కల వ్యర్థాలు, మిగిలిన ఆహారాన్ని మాత్రమే ఎరువు తయారీకి ఉపయోగించాలి. అలాకాక మిగిలిన మాంసాహారం, చేపముళ్లు, పాల ఉత్పత్తులు నూనెలు వంటివి వేస్తే మొక్కలకు హాని చేస్తాయి.

**రెండు రకాలుగా...** ముందుగా తడి, పొడిని వేరుచేయాలి. కూరగాయలు, పండ్ల తొక్కలు, కోడిగుడ్ల పెంకులు, మిగిలిన ఆహారం, వడలిన పువ్వులు వంటివన్నీ తడిచెత్త. రాలి ఎండిన ఆకులు, పాత కాగితాలు, కొమ్మలు, ఎండిన మొక్కలు, బూడిద, కోకోపీట్ వంటివన్నీ పొడి చెత్త. ఎరువు తయారీకి ఇండోర్ లేదా పెరట్లో ఓ ప్రాంతాన్ని ఎంపిక చేసుకోండి. ఇండోర్ అయితే



మట్టి లేదా ప్లాస్టిక్ తొట్టె తీసుకొని దాని అడుగున రంధ్రాన్ని పొడి ఆకులతో కప్పేయాలి. తర్వాత కొంత మట్టిని ఒక పొరగా వేసి దానిపై తడి, పొడి వ్యర్థాలను పొరలు పొరలుగా వేస్తూ నీటిని చల్లాలి. తొట్టె నిండాక పైన మట్టి కప్పాలి. ఆరుబయటైతే ముందుగా పొడిగా, నీడగా ఉండే ప్రాంతాన్ని ఎంచుకొని గొయ్యి తీసి వ్యర్థాలు వేసి మట్టితో మూసేయాలి. ఈ ప్రాంతానికి చెమ్మ అందుతూ ఉంటే చాలు. మూడు నాలుగు వారాల్లోపు సేంద్రియ ఎరువు తయారవుతుంది. దీన్ని మొక్కలకు అందిస్తే ఆరోగ్యంగా ఎదుగుతాయి. పెరట్లోనే సేంద్రియ కూరగాయలను పెంచడమే కాదు, కుటుంబ ఆరోగ్యాన్నీ సంరక్షించుకోవచ్చు. ❑

# గురువుల సందేశము



విద్యార్థులు పాఠశాలల్లో, కళాశాలల్లో కొద్ది సంవత్సరాలు చదివి ఆ విద్యాసంస్థలను వీడిపోవు సందర్భంలో వీడ్కోలు సమావేశాలను ఏర్పాటు చేయటం, వారికి వారి గురువులు చివరి సందేశాలను ఇవ్వటం జరుగుతుంది.

నేటి శిష్యులకు, నేటి గురువులు చివరి సందేశాలను ఇవ్వటం జరుగుతుంది. నేటి శిష్యులకు, నేటి గురువులు సాధారణంగా, మీరు బాగా కష్టపడి చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కండి, ఉన్నత ఉద్యోగాలను పొంది బాగా సంపాదించి జీవితంలో సకల సౌకర్యాలను అనుభవించండి అని సలహా ఇవ్వటం తెలిసిన విషయమే. మరి కొన్ని వేల ఏండ్ల క్రిందట గురువులు ఎలాంటి సందేశాన్ని, సలహాని ఇచ్చేవారో తెలుసుకోవాలంటే ఉప నిషత్తులను చదవాల్సిందే. తైత్తిరీయ ఉప నిషత్తులో గురువులు సందేశం ఇలాగుంది. సత్యం వద, ధర్మం చర, స్వాధ్యాయాన్మా ప్రమదః, సత్యాన్న ప్రమదితవ్యం, ధర్మాన్న ప్రమదితవ్యయక్. దాని అర్థం సదా సత్యమునే పలుకుము, ధర్మమునే ఆచరింపుము, స్వాధ్యాయమును నిర్లక్ష్యము చేయకుము, ఆచార్యుకి ఇష్టమైన, ప్రయోజనకరమైన కానుకలను తీసుకొచ్చి సమర్పింపుము, సత్యము నుండి తొలగకుము, ధర్మము నుండి తొలగకుము, ఆత్మ సంరక్షణాది కుశలములనుండి తొలగకుము. ధర్మముగా, న్యాయమార్గమున నీ సంపదలను వృద్ధి చేసికొనుటలో నిర్లక్ష్యము చేయకుము. తల్లిని, తండ్రిని, ఆచార్యుని, అతిథిని దైవముగా ఎంచి వారిని సేవింపుము. నింద్యములైన పనులను విడిచి, నింద్యరహితములైన పనులను చేయుము. మాచేత చేయబడిన పనులలో ఏవి మంచివో వాటినే నీవును చేయుము. ఒకవేళ పొరబాటున మేము తప్పు పనులను చేసినను నీవు మాత్రము మమ్మనుకరించి వాటిని చేయకుము. అలాంటి గురువులండి, అంత విలువైన సలహాలను ఇవ్వటం వల్ల, వారి శిష్యులు, వారి నిజ జీవితాల్లో ఆ సలహాలను ఆచరించటం వల్ల ఆనాడు మన దేశం విశ్వగురువుగా పేరుపొందింది. మన సంఘం సుఖశాంతులతో వర్ధిల్లింది. మరి అలాంటి పరిస్థితులను నెలకొల్పే బాధ్యత మనపై ఉంది.


**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# ఉద్యోగంలో చేరిన కొత్తల్లో..

**చేసే పనిలో ఉన్నతంగా ఎదగాలని ఎవరికి మాత్రం ఉండదు. అయితే, చాలామంది అమ్మాయిలు చేరిన కొత్తల్లో చూపిన ఉత్సాహం తర్వాత కొనసాగించడం లేదు. కారణాలు ఏవైనా.. అవాంతరాలు దాటుకుని నాయకత్వ బాధ్యతలు తీసుకునే స్థాయికి ఎదగాలంటారు కెరియర్ నిపుణులు. అందుకోసమే ఈ సూచనలు చేస్తున్నారు.**

◆ మొదట ఉద్యోగంలో ఉత్సాహంగానే చేరతాం.కానీ, క్రమంగా ఆ ఆసక్తి సన్నగిల్లుతుంది. ఎప్పటికప్పుడు ఉత్సాహంగా ముందు కెళ్లాలంటే కొత్త విషయాలు నేర్చుకోవాలి. మీ రంగంలో అత్యున్నత హోదా ఏదో గమనించుకుని మీ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి. ఒక్కో మెట్టూ ఎలా ఎక్కాలో తెలుసుకుంటూ



ప్రణాళికలు వేసుకుంటే కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీదైన ప్రణాళికతో ముందుకు సాగగలుగుతారు. ఆ అడుగులే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తాయి.

◆ ఒక్కరోజులో ఎవరికీ విజయం వచ్చేయదు. దానికి స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి. వాటిని కచ్చితంగా పూర్తి చేయాలన్న పట్టుదల కావాలి. అంతేకాదు, మారే పరిస్థితుల్ని అంచనా వేసుకోగల సమయస్ఫూర్తి, చొరవని అలవరుచుకోవాలి. అప్పుడు ఎవరితోడూ అవసరం లేకుండానే ముందడుగు వేయగలరు.

◆ సహోద్యోగుల మధ్య పోటీ వాతావరణం ఉంటుంది. అప్పుడప్పుడూ అసూయ కూడా తొంగి చూస్తుంది. అయినంత మాత్రాన అందరినీ ప్రతికూలంగా చూడటం, చిన్న చిన్న విషయాలకు వాదులాడటం వంటివి వద్దు. ఏదయినా సమస్య ఉంటే దాన్ని వ్యక్తం చేసేటప్పుడు కాస్త సౌమ్యంగా చెప్పగలగాలి. ఎప్పుడూ అవతలివారిలో లోపాలు ఎత్తి చూపడమే కాదు.. మంచినీ మెచ్చుకోండి. అప్పుడే మీ బంధం బలపడుతుంది. ❑

# చామదుంప కచ్లు చాట్



**చామదుంపతో తయారు చేసే కశ్మీరీ వంటకం కచ్లు చాట్ ఇలా ఈజీగా తయారు చేసుకోండి..**

**కావలసినవి:** చామ దుంపలు - కేజీ, ఉప్పు-రుచికి సరిపడా, చింతపండు-అరకప్పు, వాము- టీస్పూను, ఆమ్‌చూర్‌పొడి-టీస్పూను, బ్లాక్‌సాల్ట్-టీస్పూను, కారం-టీస్పూను, పచ్చిమిర్చి-ఐదు (మెత్తగా దంచాలి), నిమ్మకాయ-ఒకటి.

**తయారీ...** చామదుంపలను శుభ్రంగా కడిగి కుకర్‌గిన్నెలో వేసి, టీస్పూను ఉప్పు, ఏడుకప్పులు నీళ్లుపోసి మూడు విజిల్స్ రానివ్వాలి. మరి ఎక్కువగ ఆఉడికించకూడదు. చింతపండుని శుభ్రంగా కడిగి కప్పు వేడినీటిలో నానబెట్టాలి. నానిన చింతపండుని బాగా పిసికి గుజ్జుని వేరుచేసి రసాన్ని విడిగా తీసుకోవాలి. ఇప్పుడు ఉడికిన చామదుంపల తొక్క తీసి చిన్నముక్కలుగ తరిగి ఒక గిన్నెలో వేయాలి. దీనిలో చింతపండు రసం, ఆమ్‌చూర్‌పొడి, టీస్పూను ఉప్పు, బ్లాక్‌సాల్ట్, కారం, దంచిన పచ్చిమిర్చి నిమ్మరసం పిండాలి. చివరిగా వాముని నల్లగా వేయించి వేయాలి. ఇవన్నీ చక్కగా కలుపుకుంటే ఎంతో రుచికరమైన కచ్లుచాట్ రెడీ. ❑

# ప్రభుత్వం చెప్పేవన్నీ మాయమాటలే

## ● సిఎల్పీ నేతీ భట్టి విక్రమార్క




**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ బడ్జెట్‌లో మంత్రి హరీశ్‌రావు అంకెల గారడి, మాయమాటలు తప్ప ఏమిలేవని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయం వచ్చేసరికి హామీలతోనే కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు.గత బడ్జెంట్ హామీలే ఇప్పటికీ అమలు కాలేదని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్న భట్టి 8 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ఎక్కడ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సందర్భంగా వచ్చిన ప్రతిసారి అధికార పార్టీ నేతలు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతూన్నరని, కానీ 5 గంటలు కూడా కరెంట్ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం ఒక్కటే భారీగా కనిపిస్తోందని, నిరుద్యోగ భృతి, గిరిజన బంధు ఏమైనాయని భట్టి నిలదీశారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడ అని ప్రశ్నించారు. కృష్ణా జలాలకు సంబంధించి ప్రాజెక్టుల మాటే లేదని, ఎవరో అధికారులు రాసిస్తే దాన్ని హరీశ్‌రావు చదివారని భట్టి ధ్వజమెత్తారు. విద్యార్థులను గాలికి వదిలేశారన్నారు. ఇక రుణమాఫీ నిధులు ఏమయ్యాయని ప్రభుత్వంపై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు.

**బడ్జెట్‌లో చెప్పేదానికి, వాస్తవానికి పొంతనలేదు:**

**ఎమ్మెల్యే ఈటల రాజేందర్**




తెలంగాణ బడ్జెట్ కేటాయింపులపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పందించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..బడ్జెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బడ్జెట్‌లో చెప్పేదానికి వాస్తవానికి పొంతన లేదు. విద్యా, వైద్య రంగానికి సరైన కేటాయింపులు లేవు. విద్యావాలంటీర్లకు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. మన ఊరు-మన బడి రంగులత కల, ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించలేమని ప్రైవేటు ఆసుపత్రుల యాజ మాన్యాలు చెబుతున్నాయి. ఆరోగ్యశ్రీ డబ్బులను ఆసుపత్రులకు ప్రభుత్వం ఇవ్వడంలేదు. కాంట్రాక్టర్లకు రెండు, మూడేళ్లైనా డబ్బులు రావడంలేదు. తెలంగాణలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 10వేల కోట్ల నుంచి 45వేల కోట్లకు పెరిగింది' అంటూ కామెంట్స్ చేశారు. రైతాంగానికి రుణమాఫీ నాలుగేళ్ల అయినా చేయలేదని తెలిపారు. రైతు రుణమాఫీపై ఊసే లేదని..చేస్తారా లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు మొదటి తేదీ రాకపోవడంతో ఈఎంఐలు సమయానికి చెల్లించలేకపోతున్నారన్నారు. మధ్యాహ్నం భోజనం వండే వారికి వెయ్యి రూపాయలతు ఇస్తున్నారని..అవి కూడా రెండేళ్ళకు ఓసారి ఇస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ కిట్‌కు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదనాన నరు. అంగన్‌వాడీలకు డబ్బు సరిగా ఇవ్వడంలేదన్నారు.బాసర ట్రిబుల్ ఐటీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. గురుకులలో సరైన వసతులు లేవని.. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యావాలంటరీలకు, విదేశీ విద్యకు వెళ్లే వారికి సరైన సమయానికి స్కాలర్‌షిప్ డబ్బు రావడం లేదని తెలిపారు.కాంట్రాక్టర్‌లకు ఏ శాఖలోనూ సమయానికి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారని ఈటల రాజేందర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. చివరి బడ్జెట్‌లోనూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాలను దారుణంగా మోసం చేసిందని ఫైర్ అయ్యారు. హామీలతోనే కెసిఆర్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు.అంతా వట్టిదే..డబ్బా బడ్జెట్ అంటూ వ్యాఖ్యనించారు.

**గత బడ్జెట్‌నే రిపీట్ చేసింది:**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

కెసిఆర్ ప్రభుత్వం గత బడ్జెట్‌నే రిపీట్ చేసిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ..రుణమాఫీని ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధులో కేటాయింపులు పెంచలేదని, హౌసింగ్ బోర్డును ఎత్తేశారని మండిపడ్డారు. స్వయం ఉపాధిపై భరోసా కల్పించలేకపోయారని పేర్కొన్నారు. ఉద్యోగాలత భర్తీ, నిరుద్యోగ భృతి సరిగ్గా చేయడం లేదన్నారు. ఉత్తర తెలంగాణ గల్ఫ్ బాధితులు పెరుగుతున్నారని, గల్ఫ్ సహాయనిధి పెంచాలని జీవన్‌రెడ్డి సూచించారు. గల్ఫ్‌లో మృతి చెందినవారి కుటుంబాలకు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



## వైద్య శాఖకు రికార్డుస్థాయి కేటాయింపులు

### సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు

### పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర చరిత్రలోనే వైద్య, ఆరోగ్య శాఖకు రికార్డు స్థాయిలో రూ. 12,161 కోట్లను కేటాయించి




నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రూ. 721 కోట్లు అధికంగా కేటాయింపులు జరిగాయ న్నారు. తాజా బడ్జెట్‌లో కేటాయిం పులు ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా మరింత దోహదం చేయనున్నాయని చెప్పారు. వైద్య రంగంలో మరిన్ని విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయని జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వాటికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య విద్యను మెరుగుపరచడంతోపాటు తెలంగాణ బిడ్డలకు ఉపాధి కల్పనకు బాటలు వేస్తుందన్నారు. గర్భిణుల్లో ఎనీమియా నివా రణకు 9 జిల్లాల్లో ప్రారంభించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిం చడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా గర్భిణీలోలన రక్తహీనతను నివారిం చడంతోపాటు .. మాతాశిశు మరణాలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. ఇందుకోసం రూ. 200 కోట్లను కేటాయించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 100 బస్తీ దవఖానాలను ప్రారంభించనున్నట్టు ప్రకటించడంతో బస్తీ ప్రజలకు వైద్యం మరింత చేరువ కానుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా కృషి చేసి ఆరోగ్య తెలంగాణ లక్ష్యం సాకారం చేస్తామని శ్రీనివాసరావు ప్రకటించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదుల్లా కేంద్ర బడ్జెట్

### అవగాహన సదస్సులో ప్రొఫెసర్ కృష్ణారెడ్డి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని హెచ్‌ఎస్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ చిట్టేడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొత్తపేట డివిజన్ కుశాల్ కన్వెన్షన్ సెంటర్లో 2023-24 యూనియన్ బడ్జెట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంతో పాటు ప్రపంచంలోనే అనేక దేశాలు అనుసరించే విధంగా ఉందన్నారు. విద్యా, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రీన్ బడ్జెట్‌కు పునాదులు వేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, పలువురు మేధావులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఘనం : సిపిఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో ఘనంగా ఉందని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఖర్చులు మాత్రం నామ మాత్రంగా ఉన్నాయని పేర్కొంది. సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం సోమవారం జరగగా.. అందులో బడ్జెట్‌పై చర్చించినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. 2023-24 బడ్జెట్‌ను రూ. 2,90,396 కోట్లతో ప్రవేశ పెట్టారని తెలిపారు. బడ్జెట్‌లో వడ్డీ మాఫీ క్రింద రూ. 22,407 కోట్లఉ, అప్పు చెల్లింపుల కింద రూ. 28,480 కోట్ల చెల్లింపులు ఉన్నాయన్నారు. ఈ చెల్లింపుల మొత్తం బడ్జెట్‌లో 18 శాతానికి పైగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణానికి కేటాయించినట్టు ప్రకటించిన రూ. 12వేల కోట్లఉ బడ్జెట్‌లో చూపలేదనానరు. రాష్ట్రంలో విద్యారంగానికి రూ. 19,093 కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తు చేశారు. వైద్య, ఆరోగ్య రంగానికి రూ. 12,161 కోట్లు చూపించినప్పటికీ నేటికీ అనేక మంది ఆరోగ్యానికి దూరంగా ఉన్నారని తెలిపారు. విద్య, వైద్యానికి అదనపు నిధులు కేటాయించాలని.. కేటాయించిన నిధులను పూర్తిగా అభివృద్ధికి ఖర్చు చేయాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

### కేటాయింపులను పూర్తిగా అమలు చేయాలి: సిపిఐ

బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను పూర్తి ఖర్చు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనానరు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేయాలన్నారు. 80వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయడం సంతోషమే కానీ.. నియామక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతిని ఇవ్వాలన్నారు. వ్యక్తి కేంద్రీకరణగా నిదులు కేటాయించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్మాణంకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.

## శుష్క వాగ్దానాలు - శూన్య హస్తాలు

### ● బడ్జెట్ అంతా డొల్ల.. ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుంది

### ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా డొల్ల అని, ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బడ్జెట్‌పై బండి సంజయ్ ఒక ప్రకటన విడుదలచేశారు. శుష్కవాగ్దా నాలు, శూన్య హస్తాలే, ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా ఉందన్నారు. కేంద్రాన్ని తిట్టడం,కెసిఆర్ ప్రభుత్వాన్ని పొగడటం తప్ప ఏమీలేదన్నారు.ఎస్సీ, ఎస్టీ,బిసి, ఈబిసి సహా అన్ని వర్గాలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ రూపొందించారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో వివిధ సందర్భాల్లో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ చివరి యేడాదైన నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు ఈ సారి కూడా ప్రభుత్వం మొండిచేయి చూపించిందన్నారు. బడ్జెట్‌లో 50శాతం నిధులను ఖర్చుచేయని కెసిఆర్ ప్రభుత్వ తీరును చూస్తుంటే మాటలు కోటలు దాటుతున్నాయ్, చేతలు గడప దాటం లేదనే సామెతకు అద్దంపడుతుందన్నారు. రూ.లక్షలోపు రైతులకు రుణామాఫీకి రూ.19,700కోట్లు నిధులు అవసరం ఉందని, కానీ ఈ సారి బడ్జెట్‌లో రూ.6285కోట్లు కేటాయింపులు చేశారు. దళితబంధు విషయంలో దగా చేశారని, గత యేడాది రూ.17,700కోట్లు కేటాయిస్తే సగం కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. బడ్జెట్‌లో విద్యను ఏడు శాతం, వైదానికి నాలుగు శాతం లోపు మాత్రం నిధులు కేటాయించడాన్ని చూస్తుంటే పేద, మద్య తరగతి ప్రజలపై మరింత భారం మోపేలా బడ్జెట్ కేటాయింపులు ఉండటం దారుణం అన్నారు. రాష్ట్ర ఆదాయానికి, కేటాయింపులకు, ఖర్చులకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్, ఉద్యోగులకు ప్రతినెల ఏ రోజు జీతాలిస్తారో చెప్పలేని ప్రభుత్వం బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడీని చూపి జనం నవ్వుకుంటున్నారన్నారు.
రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆదాయం మాత్రం రూ.1.31లక్షల కోట్లుగానే చూపింది. మిగిలిన రూ.1.60లక్షల కోట్లు ఎక్కడి నుంచి సమకూరుస్తారో చెప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రాంట్లు, పన్నుల వాటా రూపేణా ఈ బడ్జెట్‌లో రూ.62వేల కోట్లకు పైగా చెల్లిస్తోందన్నారు. ఇవిపోగా మిగిలిన ఆదాయాన్ని కెసిఆర్ ప్రభుత్వం, మద్యం, భూముల అమ్మకంతోపాటు అప్పుల ద్వారా, ప్రజలపై భారత మోపడం ద్వారా మాత్రమే సకూర్చుకునేందుకు కుట్ర చేస్తుందన్నారు. కెసిఆర్ సర్కారు డొల్ల బడ్జెట్‌ను బిజెపి పక్షాన ప్రజల్లో ఎండగడతామన్నారు.

## ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఎంఐఎం నేత అక్బరుద్దిన్ ఓవైసితో కాంగ్రెస్ నేతలు భేటి అయ్యారు. రాష్ట్రంలోని 50 నియోజకవర్గాలలో నిజంగా పోటీచేస్తారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అడిగగా, ఖచ్చితంగా పోటీచేస్తామంటూ అక్బరుద్దన్ చెప్పారు. బిజెపి బి టీమ్ అని ప్రచారం చేస్తున్నారని, కానీ మేము ప్రజాస్వామ్య యుతంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దేశం, రాష్ట్రంలో బిజెపి చేసే అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. బిజెపి పూర్తిగా ఓటు బ్యాంక్ పోలరైజ్ చేస్తుందన్నారు. మేము తమ వర్గానికి అండగా ఉంటామన్నారు. ఇలా అయితే ఎంఐఎం చేస్తుంది ఏమిటని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. మీ వర్గానికి అంటే బిజెపి ఏజెండా కూడా అదే కదా అన్ని ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్న వచ్చేఎన్నికల్లో ఎంఐఎం విస్తరిస్తుందన్నారు.



## వ్యవసాయానికి ప్రాధాన్యత ఏమీ లేదు

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట


**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు.గత బడ్జెట్‌కి ఇప్పుడు పెంచి చూపిన, ఇది అంకెల గారడి అన్నారు.కేటాయింపులకు మాత్రమే పరిమితం అవుతున్నా, ప్రభుత్వం ఖర్చుపెట్టడంలో ఏమాత్రం శ్రద్ధ చూపలేదన్నారు.గత నాలుగు బడ్జెట్‌లలో రుణమాఫీకి రూ.20వేల కోట్లపై కోట్లు కేటాయించిన కేవలం రూ.1200కోట్ల లోపుఖర్చుచేసిందన్నారు. ఇది అంకెల గారడి బడ్జెట్ అని, తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యమైన వాణిజ్య పంట పసుపును పూర్తిగా విస్మరించారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇది వరకు కేటాయించిన బడ్జెట్‌లో ఎంత ఖర్చుచేశారో చెప్పాలన్నారు.

## కేంద్రం ఆంక్షలు విధిస్తున్నా ముందుకే

≫ పెడుతున్న అంక్షలు,తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెడుతున్న సందర్భంగా కేంద్రం తీరుపై విమర్శలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక సామర్థ్యం మేరకు రుణ పరిమితిని రూ.53,970 కోట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచి, సభలో ఆమోదించుకున్నామని,కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూ.15,033 కోట్లు కోత పెట్టి ఈ పరమితిని రూ.38,937 కోట్లకు తగ్గించిందని, ఈ నిర్ణయం పూర్తిగా అసంబద్ధమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం చేసే సిఫార్సులను యథాతథంగా అమలుపరిచే సత్సంప్రదాయానికి తిలోదకాలిచ్చిందని పేర్కొన్నారు. పన్నుల వాటాలో తెలంగాణకు209-20 సంవత్సరంలో ఇచ్చిన మొత్తానికి తగ్గకుండా రూ.723 కోట్లు స్పెషల్ గ్రాంట్ ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం చెప్పినప్పటికీ కేంద్రం ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందన్నారు. 2021-26 సంవత్సరాలకు గానూ 15వ ఆర్థిక సంఘం తెలంగాణ రాష్టానికి రూ.5,374 కోట్లు గ్రాంటుగా వ్వాలని సిఫారసు చేస్తే ఇవి కూడా ఇవ్వకుండా కేంద్రం తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఈ విధంగా ఆర్థిక సంఘం సిఫార్సులను బేఖాతరు చేయలేదన్నారు.
ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలోని 94(1) సెక్షన్ ప్రకారం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కేంద్ర పన్నులలో రాయితీలు ప్రకటించి తద్వారా ఆర్థిక,పారిశ్రామిక,అభివద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కానీ కేంద్ర ప్రభుత్వం నామ మాత్రపు రాయితీలతో ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. విభజన చట్టంలోని 94(2)సెక్షన్ ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని, ఇందుకోసం కేంద్రం ఏడాదికి రూ.450 కోట్లు చొప్పున తెలంగాణకు ఇవ్వాల్సి ఉండగా మూడు సంవత్సరాలకు సంబంధించి రూ.1350 కోట్లు ఇవ్వనేలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి రూ.19,205 కోట్లు,మిషన్ కాకతీయ పథకానికి రూ.5000 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినప్పటికీ కేంద్ర సర్కార్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు.
రాష్ట్రాంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం స్టీల్ ప్లాంట్,గిరిజన యూనివర్సిటీని స్థాపించాలని విభజన చట్ట స్పష్టంగా పేర్కొన్నదని, కానీ ఎమిమిదిన్నరేండ్లయినా ఈ హామీలు నెరవేరలేదన్నారు. పైగా మంజూరైన ఐటిఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా చేసిందన్నారు. నదీజలాల చట్టం సెక్షన్ 3ను అనుసరించి నూతన రాష్ట్రమైన తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటాను నిర్ణయించాలని బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం సూచించాల్సి ఉండగా, కేంద్రం అకారణమైన కాలయాపన చేస్తుందని, దీంతో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతున్నదన్నారు. కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ఆటంకం కలిగిస్తుందన్నారు. 2022 ఆగస్టులో కేంద్ర విద్యుత్ శాఖ బకాయిల చెల్లింపు పేరిట ఇచ్చిన ఉత్తర్వు తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న విక్షకు మరో నిదర్శమన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి రూ. 3,441.78 కోట్లను అసలు కింద రూ.3,315.14 కోట్లను వడ్డీ కింద లెక్క వేసి మొత్తంగా రూ,6,756.92 కోట్లను తెలంగాణ డిస్కంలు ఏపీ జెన్‌కోకు 30రోజుల్లోగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశాలిచ్చిందని, విద్యుత్ వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి మన రాష్టానికి రావాల్సిన రూ.17,828 కోట్ల బకాయిలు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. చివరకు కోర్టును ఆశ్రయించడం తప్ప తెలంగాణకు మరో మార్గం లేకపోయిందన్నారు. 2014-15 రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర పథకాల కింద ఇవ్వాల్సిన రూ.495 కోట్లను కేంద్ర మంత్రిత్వ శాఖలు బాధ్యతా రహితంగా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశాయని ఉద్దేశ్య పూర్వకంగానో లేక పొరపాటుననే జరిగిన ఈ అన్యాయాన్ని సవరించమని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్రం పెడ చెవిన పెడుతున్నదన్నారు.
ఆంధ్రప్రదేశ్ ఖాతాలో వేసిన నిధులను తెలంగాణకు తిరిగి సర్దుబాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కన్న అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం లేకపోయినా,గత ఎనిమిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గణనీయమైన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా సభ ముందుంచుతున్నట్లు తెలిపారు.
కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షనూ,వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం,అభివృద్ధిలో ఏనాడూ కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతున్నదని పేర్కొన్నారు. దేశంలో ప్రతీఘాతక శక్తులు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో తెలంగాణ గంగా జమునా తెహజీబ్‌ను పరిరక్షిస్తూ శాంతి,సామరస్యాలను కంటికి రెప్పలా కాపాడుతున్నదని, ఎవరెన్ని కుట్రలు చేసినా మా మనోబలం గానీ, మాకున్న ప్రజాబలం గానీ చెక్కుచెదరన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై కక్షను, వివక్షనూ ప్రదర్శిస్తున్నా, అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నా సంక్షేమం, అభివృద్ధిలో ఏరోజు కొరత రానివ్వకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.రానున్న రోజుల్లోనూ జాతి నిర్మాణంలో తెలంగాణ మరింత ఉజ్వల పాత్రను నిర్వహించే విదంగా పురోగతిమిస్తుందన్నారు.
దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, అగ్రవర్ణ పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసాన్ని సాధించేంత వరకు విశ్రాంతి, విరామం ఎరుగక పరిశ్రమిస్తూ ఉంటామని, ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఉంటామన్నారు. దీని కోసం రాజీలేని మార్గాన్ని అనుసరిస్తామని, ఈ మహా సంకల్పానికి సంపూర్ణమైన అండదండలు అదించాలని తెలంగాణ ప్రజానీకాన్ని సవినయంగా కోరుతున్నట్లు తెలిపారు.

## బడ్జెట్ అంకెల గారడీ

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశా ఎ ట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. ఆడ లేక మద్యలో ఓడినట్లు కేంద్రంపై ఆరోపణలు చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాలు కేవలం మోడిని తిట్టడదనికి, బిజెపిపై నిందులు వేయడానికి మాత్రమే పెట్టు కున్నారన్నారు. అసెంబ్లీలో విపక్షాలకు అధికార పార్టీ సమయమివ్వడం లేదన్నారు. తొమ్మిది సంవత్సరాల వార్షిక బడ్జెట్‌లు ఏనుగు తొం డంలా, కేటాయింపులు మాత్ర ఎలుకంతా ఉన్నా యన్నారు. ప్రజలను భ్రమల్లోకి నెట్టే శాయన్నారు. తెలంగాణలో మహిళా సంఘాల పొదుపు చేసుకున్న సొమ్ముకు వడ్డీలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఆబ్ కి బార్ కిసాన్ సర్కార్ అంటోందన్నారు. కెటిఆర్ తమది నాలుగు కోట్ల కుటుంబ పాలన అంటున్నారని, అయితే నాలుగుకోట్ల కుటుంబంలో నలుగురికి మాత్రం మంత్రి పదవులు ఎందుకంటూ విమర్శించారు.

# అదానీ గ్రూప్‌నకు షాకిచ్చిన యుపి విద్యుత్ పంపిణీ సంస్థ

## రూ.5400 కోట్ల టెండర్ రద్దు



**లఖ్నో, ఫిబ్రవరి 6:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ విత్రన్ నిగమ్(ఎంవివిఎన్ఎల్) అదానీ గ్రూప్‌నకు షాకిచ్చింది. 75 లక్షల స్మార్ట్ మీటర్ల సరఫరాకు ఉద్దేశించిన రూ.5400 కోట్ల టెండర్‌ను రద్దు చేసింది. స్మార్ట్ మీటర్ల కోసం అదానీ గ్రూప్ కనిష్ఠ మొత్తానికి బిడ్ దాఖలు చేసినప్పటికీ..అనివార్య కారణాల వల్ల టెండర్ రద్దు చేస్తున్నట్లు డిస్కమ్ పేర్కొంది.తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది.

యుపిలోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2 కోట్ల 50 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. అందుకోసం అదానీ గ్రూప్‌తోపాటు జిఎంఆర్, ఎల్ అండ్ టి, ఇంటెల్లి స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి. వీటిలో అదానీ గ్రూప్ మిగతా కంపెనీలకన్నా తక్కువ మొత్తానికి బిడ్ దాఖలు చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ.10 వేల చొప్పున అందించేందుకు సిద్ధమైంది. అయితే, ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రూ.6 వేలుగా పేర్కొంది. దాంతో, పోలిస్తే అదానీ గ్రూప్ దాఖలు చేసిన మొత్తం చాలా అధికమని పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ పేర్కొంది.ఈనేపథ్యంలో స్మార్ట్ మీటర్ల టెండర్‌ను ఎంవివిఎన్ఎల్ రద్దు చేసింది. కాగా, బిడ్లు దాఖలు చేసిన నాలుగు కంపెనీలకు ఇప్పటివరకు స్మార్ట్ మీటర్లు తయారు చేసిన అనుభవం లేకపో వడం గమనార్హం. ఈ కంపెనీలు ఓవేళ టెండర్లు దక్కించుకుంటే.. స్మార్ట్ మీటర్ల సరఫరా కోసం ఇతర తయారీదారీ సంస్థలపై ఆధార పడాల్సిందే. దాంతో, మిగిలిన కంపెనీలు సైతం టెండర్లు దక్కించుకునే అవకాశాలులేవనే అర్థమవుతోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్ల విషయంలో యుపి విద్యుత్‌వినియోగదారుల ఫోరం ఆగ్రహంవ్యక్తం చేస్తోంది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రైవేట్‌కు కట్టబెట్టే కుట్ర అని విమర్శిస్తోంది. ఈ రకం టెండర్లను యుపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ముందు ఛాలెంజ్ చేసింది.



# త్రిపురలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

## పాత పింఛన్ స్కీం, 50 వేల ఉద్యోగాలకు హామీ

**అగర్తల, ఫిబ్రవరి 6:** త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఎన్నికల ప్రణాళికలో పలు హామీలను చేర్చింది. 20 అంశాలతో కూడిన మేనిఫెస్టోను ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీకున్న ఒకే ఒక్క ఎమ్మెల్యే సుదీప్‌రాయ్ బర్మన్ విడుదల చేశారు. తమ పార్టీ అధికారం చేపడ్తే.. వచ్చే ఐదేళ్లలో యువతకు 50,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పాత పింఛన్ పథకం అమలు చేస్తామని, ధరల సూచీకి అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పెంచుతామని, కుటుంబానికి 150 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చింది. ఉద్యోగులకు యేడాదికి రెండుసార్లు డిఏ పెంపుతామని తెలిపింది. మైనార్టీలు, గిరిజనుల అభివృద్ధికి ప్యాకేజీలు ప్రకటిస్తామని తెలిపింది. మొత్తం 60 మంది సభ్యులుండే త్రిపుర అసెంబ్లీలో 13 స్థానాల నుంచి కాంగ్రెస్ పోటీ చేస్తోంది. మిగతా స్థానాల్లో వామపక్షాల అభ్యర్థులకు మద్దతు ఇవ్వనున్నది. సిపిఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష కూటమితో కాంగ్రెస్ సీట్ల ఒప్పందం చేసుకున్న విషయం గమనార్హం. ఫిబ్రవరి 16న త్రిపురలో పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 2న కౌంటింగ్ జరగనున్నది.



# ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మొదటిసారి ఓ యుద్ధ విమానం ల్యాండింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** భారత మొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కీలక మైలురాయి చేరుకుంది. నౌకాదళానికి చెందిన స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం(ఎల్‌సిఎ) ఒకటి ఐఎన్ఎస్‌పై తొలిసారి ల్యాండ్ అయింది. ఓ ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఈ నౌకపై ల్యాండ్ కావడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తేలికపాటి యుద్ధ విమానాన్ని నావికాదళ పైలట్లు విజయవంతంగా ల్యాండ్ చేశారు. దీంతో, ఆత్మనిర్భర్ భారత్ దిశగా నౌకాదళం మరో చారిత్రక మైలురాయి దాటిందని, అని భారత నౌకాదళం ఓ ప్రకటనలో తెలిపింది. స్వదేశీ విమాన వాహక నౌకలు, యుద్ధ విమానాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ విషయంలో భారత్ సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. రూ.20 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ను గతేడాది సెప్టెంబర్‌లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 45,000 టన్నుల బరువున్న ఐఎన్ఎస్ విక్రాంత్..భారత్‌లో నిర్మించిన అతిపెద్ద యుద్ధ నౌక. మిగ్..29కె ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లతోసహా 30 యుద్ధ విమానాలను ఇది మోసుకెళ్లగలదు. ప్రస్తుతం ఈ యుద్ధ నౌకపై ఏవియేషన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ కొత్త సచివాలయంలో సబ్ స్టేషన్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి6:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు సోమవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నూతన సెక్రటేరియట్‌కి విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 11 కెవి సామర్థ్యం గల సబ్ స్టేషన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# చంద్రాయిన్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

**మాడ్గుల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని చంద్రాయిన్‌పల్లి సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ముగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరు తీవ్రగాయాల పాలయ్యారు.సిఐ కృష్ణమోహన్ కథనం ప్రకారం సంద్రాలగడ్డతాండ గ్రామ పంచాయితీ చెందినవారు ఆమన్‌గల్లు లో ఓశుభకార్యంలో పాల్గోని తిరుగు ఆటో ప్రయాణంలో చంద్రాయిన్‌పల్లి సమీపంలో ట్రాక్టర్ ఆటోను ఢీకొంకని ఆమన్‌గల్లు మండలంలోని నుచ్చుగుట్టకు చెందిన విదిత్య శాంతి(45) సంద్రాలగడ్డ తాండకు చెందిన నేనవత్ పత్య (35) నేనవత్ అభి(6) అక్కడికక్కడే మృతి చెందారు.మృతి చెందిన శాంతి భర్త బిక్కు సంద్రాలగడ్డ తాండకు చెందిన శారధల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మృత దేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పుతికి తరలిచినట్లు తెలిపారు. గాయపడిన వారిన హైదరాబాద్‌కు తరలిచారు.

# ఇంధన రంగంలో భారత్ అవకాశాలు పుష్కలం

## బెంగళూర్‌లో 'ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**బెంగళూర్, ఫిబ్రవరి 6:** ప్రధాని నరేంద్రమోడీ సోమవారం బెంగళూర్‌లో ' ఇండియా ఎనర్జీ వీక్ 2023'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బెంగళూర్ నగరం సాం కేతికతకు, టాలెంట్‌కు, నవకల్పనలకు నిలయ మని అన్నారు. జి 20 అధ్యక్ష బాధ్యతలు స్వీక రించిన తర్వాత ఎనర్జీపై మొదటి భారీ కార్యక్రమం ఇదేనన్నారు. ఇండియా ఎనర్జీ వీక్‌కు ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నానని ప్రధాని అన్నారు. ఎనర్జీ సెక్టార్‌లో భారత్‌కు అపారమైన అవకాశాలున్నాయన్నారు. బయటి పరిస్థితులు ఎలా ఉన్నా..అంతర్గతంగా భారత్ అన్ని సవాళ్లనూ అధిగమించిందని ప్రధాని అన్నారు. నిర్ణయాత్మక ప్రభుత్వం వల్లనే సుస్థిరమైన సంస్కరణలతో స్థిరంగా ముందుకు వెళ్తున్నామని ప్రధాని అన్నారు. సామాజిక,ఆర్థిక సాధికారతను కిందిస్థాయి వరకూ తీసుకువెళ్తున్నామన్నారు.

**పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ దిశగా ముందుకు..** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి వాడే లక్ష్యం దిశగా భారత్ ముందుకు వెళ్తోందని ప్రధాని అన్నారు. హరిత హైడ్రోజన్, సౌరశక్తి, రోడ్డు సెక్టార్ల కోసం 2023..24 బడ్జెట్‌లో రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రధాని తెలిపారు. 21వ శతాబ్దంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ దేశానికి నూతన మార్గాన్ని చూపుతుందని ప్రధాని అన్నారు. బెంగళూర్‌లో ఇండియా ఎనర్జీ వీక్‌ను ఈ నెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువుశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, సిఎం బసవరాజ్ బొమ్మై పాల్గొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ప్రధాని మోడీ నెల రోజుల్లోగానే మూడోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బలిలో జాతీయ యువజన ఉత్సవాన్ని ప్రారంభించిన ప్రధాని, జనవరి 19న యాదగిరి, కాలబురగి జిల్లాల్లో పర్యటించారు.

# మూడోరోజూ పార్లమెంట్ వాయిదా

## అదానీ అంశంపై చర్చకు పట్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో వరుసగా మూడోరోజు పార్లమెంట్ స్తంభించింది. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగకుండానే మరో రోజుకు వాయిదా పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఈ అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా, ఉభయ సభల సభాధ్యక్షులు తిరస్కరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరిపేందుకు విపక్షాలు సహరించాలని సభాపతులు సూచించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళనలతో ఎటువంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఉభయ సభలు తిరిగి ప్రారంభమైనప్పటికీ, పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో వరుసగా మూడోరోజూ పార్లమెంట్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగలేదు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను మంగళ వారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జర పాల్సి ఉంది. అయితే అదానీ షేర్లపతనం అం శంపై చర్చ చేపట్టాల్సిందేనని విపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతా ల్లో మోసాలు చేస్తోందంటూ గత వారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అయితే ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అదానీ గ్రూప్‌పై చర్చకు కేంద్రం భయపడుతోంది

## ఆ సంస్థ వెనకాల ఉన్న శక్తులెవరో ప్రజలకు తెలియాలి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై చర్చ జరగా ల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. రూ.లక్షల కోట్ల అవినీతి ఆరోపణలు వచ్చినందున ఈ వ్యవహారంలో నిజానిజాలు దేశ ప్రజలకు తెలియాలని రాహుల్ అన్నారు. అదానీపై వచ్చిన ఆరోపణలపై పార్లమెంట్‌లో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్న తరుణంలో రాహుల్ ఈ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా తాను ఈ విషయం చెబుతూనే ఉన్నానని రాహుల్ అన్నారు. దేశంలో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని, దేశ మౌలిక సదుపాయాలను ఒక వ్యక్తి హైజాక్ చేశారని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ వెనకాల ఉన్న శక్తుల గురించి ప్రజలకు కచ్చితంగా తెలియాలి. కేంద్రం భయపడుతోంది. అందుకే చర్చకు అంగీకరించడంలేదని రాహుల్ అన్నారు. అదానీపై చర్చ జరగకుండా ప్రధాని మోడీ అన్ని ప్రయత్నాలూ చేస్తారు అని రాహుల్ విమర్శించారు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ..ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడన్న విషయం గమనార్హం.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరగాల్సి ఉంది. అయితే, అదానీ షేర్ల పతనంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా పార్లమెంట్ ఉభయసభలు ఎలాంటి చర్చ లేకుండానే వాయిదా పడుతూ వస్తున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లో మోసాలు చేస్తోందని గతవారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో దుమారం రేపింది. అదానీ గ్రూప్‌పై వచ్చినఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటి(జెపిసి) లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడోసారి వాయిదా

## ఇంత ఆలస్యం ఢిల్లీ చరిత్రలో మొదటిసారి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఢిల్లీ మేయర్ ఎన్నికకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. ఎన్నికల్లో గెలిచినా మేయర్ పదవి ఊరిస్తూనే వస్తోంది. తాజాగా మేయర్ ఎన్నిక జరగకుండానే ఎంసిడి హౌజ్‌ను సోమవారం వాయిదా వేస్తున్నట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ ప్రకటించారు. దీంతో ముచ్చటగా మూడోసారి ఎన్నిక వాయిదా పడినట్లయింది. ఢిల్లీ చరిత్రలోనే మేయర్ ఎన్నిక ఆలస్యం కావడం ఇదే తొలిసారి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (డిఎంసి) యాక్ట్ 1957 ప్రకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఫలితాలు వెలువడిన నెలలోపే అదీ తొలి సెషన్‌లోనే జరిగిపోవాలి. అది జరుగుతూ వస్తోంది కూడా. కానీ ఈ సారి ఆ ఆనవాయితీకి బ్రేక్ పడినట్లయింది. ఫలితాలు వెలువడి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా మేయర్ ఎన్నికపై సస్పెన్స్ కొనసాగుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నామినేట్ చేసిన పది మంది కౌన్సిలర్లను మేయర్ ఓటింగ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ అనుమతించారు. దీంతో సోమవారం హౌజ్ ప్రారంభమైన కాసేపటికే సభలో గందరగోళం చెలరేగింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ప్రకారం, నామినేట్ సభ్యులుగానీ, పెద్దల కోటాలో ఎన్నికైన సభ్యులు గానీ మేయర్ ఎన్నికలో ఓటేయడానికి వీల్లేదు. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ మాత్రం ఎల్జీ నామినేట్ చేసిన పది మందిని ఓటింగ్‌కు అనుమతించడం ద్వారా బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఆప్ సభ్యులు మండిపడ్డారు. ఈ తరుణంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట, పోటాపోటీ నినాదాలతో వాగ్వాదం చోటు చేసకుంది. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు సత్య శర్మ ప్రకటించారు. ఇదిలా ఉండగా, జనవరి 6, జనవరి 24వ తేదీల్లో సభ్యుల ఆందోళన వల్ల నెలకొన్న గందరగోళం నేపథ్యంలో రెండుసార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది. సోమవారం మూడోసారి కూడా వాయిదా పడింది. పదిహేనేళ్ల తర్వాత బిజెపి ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో ఓడిపోగా, విజయం సాధించిన ఆప్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులపై గంపెడాశలు పెట్టుకుంది. ఢిల్లీ మేయర్‌ను ఎన్నికల్లో నెగ్గిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఢిల్లీ పరిధిలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, వీళ్లతో పాటు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేసే 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. తొలిదఫాలో ఏ పార్టీ అయినా సరే మహిళా అభ్యర్థికే ఢిల్లీకి మేయర్ పీఠం కట్టబెడుతారు. ఢిల్లీ మేయర్ పదవి, ఐదేళ్లలో యేడాది చొప్పున మారుతుంటుంది. మొదటి యేడాది మహిళలకు రిజర్వ్ చేశారు. రెండో యేడాది ఓపెన్ కేటగిరీ కింద అభ్యర్థిని ఎంపికచేస్తారు. మూడో యేడాదిలో రిజర్వ్ కేటగిరీ కింద, ఆ తర్వాత రెండేళ్లకు ఓపెన్ కేటగిరీ కింద మేయర్ అభ్యర్థిని ఎన్నుకుంటారు.

# మోడీ బడ్జెట్..పేదలపై నిశ్శబ్దదాడి

## కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఇటీవల కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్..పేదలపై మోడీ ప్రభుత్వం చేసిన నిశ్శబ్ద దాడి అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. యుపిఎ హయాంలో అందరికీ చేరువయ్యేలా తెచ్చిన హక్కుల చట్టాలను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని ఆమె మండిపడ్డారు. మరోవైపు తమ ప్రియమైన వ్యాపారవేత్తలపై ఆర్థిక కుంభకోణం ఆరోపణలు వస్తున్నప్పటికీ..విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ ప్రధాని మోడీ, ఆయన మంత్రులు నినాదాలు చేస్తూ పొంగి పోతున్నారని ఆమె విమర్శించారు.

పేదలు, మధ్యతరగతి ప్రజల డబ్బుతో కొందరు మిత్రుల ప్రయోజనం కోసం రూపొందిస్తున్న విధానాలు క్రమంగా దెబ్బతీస్తున్నాయన్నారు. నోట్ల రద్దు నుంచి మొదలు, అత్యంత చెత్తగా రూపొందించిన జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారులకు నష్టం జరిగిందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలు విఫలం కావడంతోపాటు వ్యవసాయ రంగం అలక్ష్యానికి గురైందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో జాతీయ సంపదను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు చౌకగా కట్టబెడు తున్నారు. దాంతో, నిరుద్యోగం పెరగడంతోపాటు ఎస్సీ,ఎస్టీల పరిస్థితి మరింత దిగజారుతోంద్ని అంటూ సోనియా విమర్శించారు.

కోట్లాది పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎల్ఐసి, ఎస్‌బిఐలలో పొదుపు చేసుకున్న నగదును సన్నిహితుల కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టారు. ప్రధానికి నచ్చిన ఆయన ప్రియ మిత్రుల ఆర్థిక కుంభకోణాలు బయట పడుతున్నప్పటికీ..ప్రధాని, ఆయన మంత్రులు మాత్రం విశ్వగురు, అమృత్‌కాల్ అంటూ నినాదాలు చేస్తున్నార్ను అని సోనియా ఎద్దేవా చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంపాదన తగ్గిపోవడంలాంటి సమస్యలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. 2004..2014 మధ్య కాలంలో యుపిఎ ప్రభుత్వం రూపొందించిన చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై పడిన పిడుగు అని ఆమె అభివర్ణించారు.



# ప్రమాణం చేసిన 'సుప్రీం' న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కొత్తగా ఐదుగురు న్యాయమూర్తులు చేరారు. తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్‌తో పాటు జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ మనోజ్ మిశ్ర సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ వీరితో ప్రమాణం చేయించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకుంది. ఇక రెండే ఖాళీలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం గతేడాది డిసెంబరు 13న ఈ అయిదుగురి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనల విషయంలో సుప్రీం, కేంద్రానికి మధ్య ఇటీవల అభిప్రాయబేధాలు తలెత్తిన విషయం విదితమే. ఈక్రమంలోనే ఈ సిఫార్సులకు ఎట్టకేలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. గత శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. కాగా మిగిలిన రెండు ఖాళీలకు కూడా కొలీజియం గత నెల సిఫార్సులు పంపించింది. ఈ ప్రతిపాదనలపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ తర్వాత సర్వోన్నత న్యాయస్థాన ధర్మాసనంపై కూర్చోబోతున్న రెండో తెలుగు వ్యక్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్. సుదీర్ఘకాలం ఎపి అడ్వకేట్ జనరల్‌గా సేవలందించిన ఆయన తండ్రి పి.రామచందారెడ్డిది చిత్తూరు జిల్లా. జస్టిస్ సంజయ్ కుమార్ 1963 ఆగస్టు 14న హైదరాబాద్‌లో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం కొనసాగించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివారు. 1988లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 2000 నుంచి 2003 వరకు ఉమ్మడి ఏపి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 2008 ఆగస్టు 8న అక్కడే అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010 జనవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019 అక్టోబర్ 14న పంజాబ్-హరియాణా హైకోర్టుకు బదలీ అయ్యారు. 2021 ఫిబ్రవరి 12న మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.



# యాత్ర దరఖాస్తుకు రుసుం లేదు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ముస్లింల పవిత్ర స్థలం మక్కా యాత్రకు హజ్‌కు వెళ్లేందుకు ఈ యేడాది దరఖాస్తు చేసుకునే వారికి శుభవార్త. ఈ సంవత్సరం హజ్ యాత్రీకులు దరఖాస్తుతో ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. అలాగే ఈసారి యాత్రీకులు బయలుదేరే ప్రదేశాలను 10 నుంచి 25కు పెంచారని ఆ వర్గాలు తెలిపాయి. తాము బయలుదేరే ప్రదేశాలను ఎంపిక చేసుకునేందుకు హజ్ యాత్రీకులు రెండు ఆప్షన్‌లు ఇవ్వనున్నారు. అయితే గత యేడాది.. దేశంలోని హజ్ కమిటీ హజ్ యాత్రకు వెళ్లే వారు 65 యేళ్ల లోపు ఉండాలని నిబంధన విధిస్తూ సర్క్యులర్‌ను విడుదల చేయడంతో వేలాది మంది దరఖాస్తుదారులు హజ్‌యాత్రకు వెళ్లలేకపోయారు. అయితే ఈ యేడాది.. 2023 హజ్ సీజన్ కోసం కోవిడ్ నిబంధనలను తొలగించాలని సౌదీ అరేబియా నిర్ణయించింది. ఈ మేరకు గత నెలలో హజ్ కింగ్‌డమిస్ మంత్రిత్వ శాఖ, ఉమ్రాహ్ ప్రకటించింది. అయితే కోవిడ్‌కు ముందు సంవత్సరం.. 2.6 మిలియన్ యాత్రీకులు హజ్ యాత్ర చేయగలిగారు. అయితే గత సంవత్సరం మళ్లీ విదేశీ యాత్రీకులకు సౌదీ అరేబియా దేశం స్వాగతం పలికింది. సాలీనా హజ్‌ను సందర్శించే యాత్రీకుల సామర్థ్యం 30 మిలియన్లకు పెంచాలనేది సౌదీ అరేబియా రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఉద్దేశం. తద్వారా 2030 నాటికల్లా దేశానికి 50 బిలియన్ రియాల్స్ ఆదాయం సమకూర్చుకోవాలని నిర్ణయించారు. ఈ సారి హజ్ యాత్ర సీజన్ జూన్ 26 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ వర్గాలు తెలిపాయి.

# గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఆగిన వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలో ప్రతిష్టాత్మకంగా ఉత్పత్తి చేస్తూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందరి నోటా వినిపిస్తున్న వందే భారత్‌హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ రైలు సోమవారం గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఆకస్మికంగా దర్శనం ఇవ్వడం చర్చనీయాంశమైంది.ఈ విషయమై రైల్వే అధికార వర్గాలతో ప్రస్తావించగా చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తాజాగా ఉత్పత్తి చేసిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ఫార్మేషన్‌ను రైల్వే శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సెంట్రల్ రైల్వే ప్రధాన కేంద్రమైన ముంబైకు పంపే క్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, రేణిగుంట-గుంతకల్లు-వాడిల మధ్య గుంతకల్లు డివిజన్‌కు చెందిన లోకో పైలట్లు, రైల్వే మేనేజర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో, వందేభారత్ హై స్పీవడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును రేణిగుంట క్ర్యూ గుంతకల్లు వరకు, గుంతకల్లు క్ర్యూ, వాడి వరకు విధుల నిర్వహణ క్రమంలో పనిచేయాల్సి ఉన్నందున వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లులో ఆపాల్సి వచ్చిందని వివరించారు.

# విద్యాశాఖ కేటాయింపులపై తెలంగాణ విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల పెదవి విరుపు

## కనీసం 7 శాతం కూడా కేటాయించ లేదని మండిపాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమ వారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిదులు సంతృప్తికరంగా లేవని ఇటు విద్యార్థి సంఘాలతోపాటు.. అటు ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 7 శాతం నిదులను కూడా కేటాయించలేదని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు మండిప డుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవని టీఎస్ యూటీఎఫ్ అభిప్రాయపడింది. విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు. ఇంగ్లీష్ మీడియం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, మౌలిక వసతుల కోసం కేటాయింపులు లేవని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్‌లో మరొకసారి విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. మొత్తం బడ్జెట్‌లో విద్య రంగానికి కేవలం 6.57 శాతం(రూ. 19,093 కోట్లు) మాత్రమే కేటాయించిందని సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యారంగానికి కనీసం 10 శాతం కూడా నిధులను కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది.

# రోహిత్ శర్మకు అగ్ని పరీక్ష

## అయిదు టెస్ట్‌లతో తేలనున్న భవితవ్యం!



**న్యూఢిల్లీ:** విరాట్ కోహ్లి వారసత్వాన్ని కొనసాగిస్తూ టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మకు అసలు సిసలు పరీక్ష ఎదురైంది. ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అతని కెప్టెన్సీ భవితవ్యానికి పరీక్షగా మారింది. ఆసియాకప్ 2022, టీ20 ప్రపంచకప్ వైఫల్యంతో ఇప్పటికే టీ20 సారథ్య బాధ్యతలను కోల్పోయిన రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీ కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఓ వైపు టీమిండియా ప్రతిష్టాత్మక బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ కోసం రెడీ అవుతుంటే మరోవైపు రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ నెల 9 నుంచి మొదలయ్యే ఈ మెగా సిరీస్‌ను గెలవడంతో పాటు ఐసిసి వరల్డ్ టెస్ట్ చాంపిన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియా విజయం సాధించి తీరాలి. అలా జరిగితేనే హిట్‌మ్యాన్ టెస్ట్ కెప్టెన్‌గా మరికొన్ని రోజులు ముందుకు సాగుతాడు. లేదంటే అతని ప్లేస్‌లో మరెవరైనా రావచ్చనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని బిసిసిఐ ఇప్పటికే రోహిత్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. నాయకత్వంతో పాటు రోహిత్ బ్యాటింగ్‌తోనూ ఈ సిరీస్‌లో మెప్పించాల్సి ఉంది. కెరీర్ ప్రారంభంలో టెస్ట్‌ల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ మొదట్లో అదరగొట్టినా ఆ తర్వాత విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి శతకాలు సాధించాడు. కానీ ఆ తర్వాత మూడో శతకం కోసం మరో 19 మ్యాచ్‌ల వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ముఖ్యంగా విదేశాల్లో పేలవ ప్రదర్శన చేశాడు. స్వదేశంలో 2019 సౌతాఫ్రికాతో సిరీస్‌లో టెస్టుల్లోనూ ఓపెనర్‌గా మారడంతో అతని దశ తిరిగింది. విశాఖలో ఓపెనర్‌గా తొలి టెస్టులోనే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేశాడు. మూడో మ్యాచ్‌లో ఏకంగా ద్విశతకం బాదేశాడు. 2021 ఇంగ్లాండ్ సిరీస్‌లోనూ రాణించాడు. కానీ గాయాల కారణంగా ఇటీవల అతని టెస్టు కెరీర్ సజావుగా సాగడంలేదు. టీమిండియా ఆడిన గత 10 టెస్టుల్లో 8 మ్యాచ్‌లకు దూరంగానే ఉన్నాడు. చివరగా నిరుడు మార్చిలో శ్రీలంకతో రెండు టెస్టుల్లో కలిపి 90 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో అతను బ్యాట్‌తోనూ రాణించి సహచరుల్లో స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఉంది. డబ్ల్యుటిసి ఫైనల్‌తో 2021,23 సైకిల్ పూర్తవుతున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ హయాంలో 2023,25 సైకిల్‌ను మొదలుపెట్టాలని బిసిసిఐ భావిస్తోంది. కెప్టెన్సీ మార్పు గురించి చర్చించలేదు. కానీ కొత్త సైకిల్‌లోనూ కెప్టెన్‌గా కొనసాగాలంటే ఖచ్చితంగా ఫలితాలు చూపెట్టాలి. ఆ రిజల్ట్స్‌ను బట్టే సారథిని కొనసాగించాలా? వద్దా? అనేది డిసైడ్ అవుతుంది అని బిసిసిఐ అధికారి పేర్కొన్నాడు. 2013కు ముందు భారత్ చివరిసారి ఐసిసి ట్రోఫీని నెగ్గింది. ఆ తర్వాత 2018లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. రోహిత్ కెప్టెన్ అయ్యాక టీమిండియా వన్డే, టి20ల్లో నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించింది. టెస్ట్‌ల్లోనూ టాప్ ర్యాంక్‌కు చేరువవుతోంది. కానీ రోహిత్ ఒక్క ఐసిసి ట్రోఫీని మాత్రం సాధించిపెట్టలేకపోతున్నాడు. అందుకే బిసిసిఐ కూడా ఐసిసి ట్రోఫీ కోసం ఆతృతగా వెయిట్ చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరో ఐసిసి ట్రోఫీని కోల్పోలేం. ఈ విషయాన్ని రోహిత్‌కు తెలిపాం. మనం వరల్డ్‌కప్ గెలవకపోతే ద్వైపాక్షిక సిరీస్‌లో ఎన్ని విజయాలు సాధించినా వృథాయే. అందుకే ఈ సారి ఆ కరువు నుంచి బయటపడాలని భావిస్తున్నాం అని బిసిసిఐ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు.




## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంటే కోహ్లీకి పూనకాలే

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మరో మూడు రోజుల్లో తెరలేవనుంది. నాగ్‌పూర్ వేదికగా గురువారం ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో పరుగుల వరద పారించడానికి ఇరు జట్ల బ్యాటర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. విజయం కోసం తమ వ్యూహాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సిరీస్‌లో వరల్డ్ బెస్ట్ టీమ్స్ తలపడుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించిన చర్చలు జోరుగా జరుగుతుండగా మాజీ క్రికెటర్లు తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. అభిమానులు గత రికార్డులను పరిశీలిస్తూ పరుగుల వరద పారించిన ఆటగాళ్ల వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నిలిచాడు. ఈ ట్రోఫీలో మొత్తం 34 మ్యాచ్‌ల్లో 65 ఇన్నింగ్స్‌లు ఆడిన సచిన్ 56.24 సగటుతో 3262 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 16 హాఫ్‌సెంచరీలున్నాయి. సచిన్ రిటైర్మెంట్ ప్రకటించి 9 ఏళ్లు అవుతున్నా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. ఆ తర్వాత రికీ పాంటింగ్, వివిఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రావిడ్, మైకేల్ క్లార్క్ ఉన్నారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లలో చతేశ్వర్ పుజారా అగ్రస్థానంలో ఉండగా స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి తర్వాతి స్థానంలో ఉన్నారు. 2010,21 వరకు 20 మ్యాచ్‌ల్లో 37 ఇన్నింగ్స్‌లు ఆడిన చతేశ్వర్ పుజారా 54.08 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉండగా అత్యధిక స్కోర్ 2.4. ఇక 2013,2021 వరకు 14 మ్యాచ్‌ల్లో 28 ఇన్నింగ్స్‌లు ఆడిన స్మిత్ 72.58 సగటుతో 1742 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా 192 అత్యధిక స్కోర్. విరాట్ కోహ్లి 20మ్యాచ్‌ల్లో 36 ఇన్నింగ్స్‌లో 48.5 సగటుతో 1682 రన్స్ చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోర్ 169. ఆసీస్‌పై ఇప్పటికే ఏడు సెంచరీలు బాదిన విరాట్ కోహ్లి తాజా సిరీస్‌లో చుక్కలుచూపిస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియా అంటే విరాట్ కోహ్లికి పూనకాలే వస్తాయని, బౌలర్లకు చుక్కలు కనిపించడం ఖాయమని జోస్యం చెబుతున్నారు. అభిమానులే కాదు సంజయ్ బంగర్, ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లుసైతం ఆసీస్‌పై కోహ్లి చెలరేగుతాడని బంగర్ తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్‌తో విరాట్ కోహ్లి అసలు సిసలు సత్తా బయట పడుతోంది. గత రెండున్నరేళ్లుగా అతను ఇబ్బందిపడ్డాడు. ప్రస్తుతం తనబ్యాటింగ్ అప్రోచ్ చాలా ఫ్రెష్‌గా ఉంది. టీ20, వన్డేల్లో తన బ్యాటింగ్‌ను ఆస్వాదించాడు. టెస్ట్ క్రికెట్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించ గలడు. తన బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌పై ప్రభావం చూపగలడు అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు.

## సూర్యను ఆడించడం కరెక్ట్ కాదు : బిసిసిఐ



**ముంబయి:** టీమిండియాకు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం దగ్గర పడింది. రెండు జట్లు ఈ ట్రోఫీ కోసమే కాదు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలన్నా ఈ సిరీస్ గెలవాల్సిందే. పలువురు కీలక ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరమవడంతో సూర్యకుమార్ యాదవ్ టెస్టు అరంగేట్రం చేస్తాడని వార్తలు వస్తున్నాయి. కానీ సూర్యను టెస్టులు ఆడించడం అంత మంచి నిర్ణయం కాదని నిపుణులు అంటున్నారు. దానికి కారణాలు ఏంటంటే సూర్యకుమార్ యాదవ్‌కు టెస్టు క్రికెట్‌లో ఎలాంటి అనుభవం లేదు. అసలు ఆడితే కదా అనుభవం వచ్చేది అనే వాదన సరైందే కానీ ఇలాంటి కీలకమైన సిరీస్‌లో చాలా ముఖ్యమైన స్థానంలో సూర్యకు అవకాశం ఇవ్వడం అంత సబబు కాదు. టీ20ల్లో అద్భుతంగా రాణించే సూర్య వన్డేల్లోపే ఆ ఫలితాలను పునరావృతం చేయలేకపోయాడు. అలాంటి వాడు టెస్టు క్రికెట్‌లో కష్టమైన స్థానంలో బ్యాటింగ్ చేస్తూ రాణించడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఇతర ఫార్మాట్లలో అద్భుతంగా రాణించిన చాలా మంది టెస్టుల్లో చేతులెత్తేసిన ఘట నలు చాలానే ఉన్నాయి కాబట్టి. సాధారణంగా టీమిండియాలో అరంగేట్రం చేసే ఆటగాళ్ల దేశవాళీ రికార్డులు చాలా మెరుగ్గా ఉంటాయి. అయితే సూర్యకుమార్ ఫస్ట్‌క్లాస్ రికార్డులు అంత గొప్పగా ఏం లేవు. టీమిండియాలో టెస్టు క్రికెట్ ఆడే బ్యాటర్లందరూ కూడా దేశవాళీల్లో 50పైగా సగటుతో పరుగులు చేసిన వాళ్లే. దీనికితోడు సర్ఫరాజ్ వంటి వాళ్లు కూడా భారీ సగటుతో టీమిండియాలో చోటు కోసం చూస్తు న్నారు. ఇక సూర్య రికార్డు చూస్తే మొత్తం 79 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతను 44.75 సగటుతో 5549 పరుగులు మాత్రమే చేశాడు. వీటిలో 14 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న వాళ్లందరిలో ఫస్ట్‌క్లాస్ రికార్డు ఇంత ఘోరంగా ఉన్న ఆటగాడు సూర్య ఒక్కటే కావడం గమ నార్హం. అంటే అతను తనకు దక్కిన ఆరంభాలను ఉపయోగించు కోవడంలో ఏ మాత్రం సక్సెస్ కాలేకపోతున్నాడన్న మాట. శ్రేయాస్ అయ్యర్ లేకపోయినా సూర్యను జట్టులోకి తీసుకో కుండా మరొకరికి అవకాశం ఇచ్చే ఛాన్స్ కూడా టీమిండియా వద్ద ఉంది. టీమిండియాకు యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లోఉన్నాడు. అతన్ని మిడిలా ర్డర్‌లో ఆడించాలని ఎప్పటినుంచో నిపుణులు సూచిస్తున్నారు. అయినా టీం మేనేజ్‌మెంట్ ఎప్పుడూ అతనితో ఈ ప్రయోగం చేయ లేదు. అలా చేయడానికి ఇదే మంచి సమయంకూడా. ఎందుకంటే ప్రస్తుతం గిల్ ఉన్న ఫామ్‌కు ఇప్పుడయితే అతను ఏ స్థానంలో అయినా రాణించడం గ్యారంటీగా కనిపిస్తోంది. లేదంటే గిల్‌ను ఓపెనర్‌గా పంపి కెఎల్ రాహుల్‌ను మిడిలార్డర్‌లో పంపొచ్చు.

## వాళ్లు వస్తే ఎంత? రాకుంటే ఎంత?

### పాక్ మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** ఆసియా కప్ 2023 నిర్వహణ, వేదిక తదితర అంశాలపై చిక్కుముడి వీడలేదు. బహ్రెయిన్ వేదికగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఈవిషయంపై మండలి ఓ నిర్ణయానికి వస్తుందని భావించినా అలాజరగలేదు. దీంతో వచ్చే నెలలో మరోసారి సమావేశమైన తర్వాత ఈ మెగా టోర్నీ ఎక్కడ జరుగుతుందన్న అంశంపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఈవెంట్ ఆడేందుకు భారత జట్టు పాక్‌కు వెళ్లదని బిసిసిఐ కార్యదర్శి, ఎసిసి అధ్యక్షుడు జైషా వ్యాఖ్యానించగా పాక్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ మద్దతు తమకేమీ అవసరం లేదని వాళ్లు పాకిస్తాన్‌లో ఆడకపోయినా ఫర్వాలేదని పేర్కొన్నాడు. పాక్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా తనకు ఇష్టం వచ్చినట్లు చేసుకోనివ్వండి వాళ్లు వస్తే ఏంటి? రాకపోతే ఏంటి? వాళ్లతో మాకేం పనిలేదు. నిజానికి ఇక్కడ తప్పు బట్టాల్సింది ఐసిసిని. ప్రతి జట్టుకు ఒకే రకమైన నిబంధనలు ఉండాలి కదా. టీమిండియా పటిష్ట జట్టే కావచ్చు. అయినంత మాత్రాన వాళ్లొక్కటే క్రికెట్ ప్రపంచాన్ని నడిపించడం లేదు కదా. ప్రపంచం మొత్తం మీద వాళ్ల మాటే నెగ్గాటంలే కుదరదు. అయినా పాకిస్తాన్‌కు వచ్చి మీరెందుకు ఆడరు? ఒకవేళ ఇక్కడికి వచ్చి ఓడిపోతే ఆ దేశ ప్రజలు సహించరు. అందుకేనా అంటూ కవ్వింపు మాటలు మాట్లాడాడు.

## తండ్రిని మించిన కొడుకు

### డబుల్ సెంచరీ బాదిన విండీస్ క్రికెటర్!



**హైదరాబాద్:** వెస్టిండీస్ యువ ప్లేయర్, దిగ్గజ క్రికెటర్ శివ్ నరేన్ చంద్రపాల్‌తనయుడు తేజ్‌నరేన్ చంద్రపాల్ అరుదైన ఘనతను సాధించాడు. జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో తేజ్‌నరేన్ చంద్రపాల్ డబుల్ సెంచరీతో చెల రేగాడు. తేజ్‌నరేన్‌కు ఇది తొలి డబుల్ సెంచరీ కాగా ఈ ఇన్నింగ్స్‌తో అరుదైన ఘనతఖాతాలో వేసుకున్నాడు. క్రికెట్ చరిత్రలోనే డబుల్ సెంచరీలు బాదిన తండ్రీ కొడుకులుగా ఈ ఇద్దరూ నిలిచారు. క్రికెట్ చరిత్రలోనే ఏ తండ్రీ కొడుకులుకూడా ఈ ఘనతను అందుకోలేదు. భారత్‌కు చెందిన తండ్రికొడుకులు లాలా అమర్నాథ్, మొహిందర్ అమర్నాథ్, విజయ్ మంజ్రేకర్, సంజయ్‌మంజ్రేకర్, ఇఫ్తికార్, మన్సూర్ అలీఖాన్ పటౌడీ టెస్ట్‌ల్లో సెంచరీలు చేసినప్పటికీ తండ్రి కొడుకుల ఇద్దరూ డబుల్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా అత్యుత్తమ వ్యక్తిగత స్కోర్ విభాగంలో తేజ్‌నరేన్ తండ్రి శివ్ నరేన్‌ను మించిపోయాడు.

## 6,650 ఉద్యోగులకు డెల్ ఉద్వాసన




**ముంబై, ఫిబ్రవరి 6:** టెక్ ఉద్యోగులకు మరో చేదు వార్త. గ్లోబల్ ఆర్థిక మాంద్యం భయాలు, ఆదాయాల క్షీణత పలు టెక్ కంపెనీ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. దీంతో ఖర్చుల నియంత్రణలో భాగంగా వేలాది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో కంప్యూటర్ల సంస్థ డెల్ నిలిచింది. పిసి అమ్మకాలు పడిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6,650 ఉద్యోగాలను తొలగించనుంది. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులను ఇ-మెయిల్ సమాచారం అందించింది. బ్లూమ్‌బెర్గ్ కథనం ప్రకారం, మొత్తం సిబ్బందిలో 5శాతం ఉద్యోగులను ఉద్వాసన పలుకుతోంది. కంపెనీ మార్కెట్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందనీ ఈ అనిశ్చితి భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని కో-చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ క్లార్క్ ఉద్యోగులకు తెలిపారు. కొవిడ్ సంక్షోభం తర్వాత, కంప్యూటర్లు ఇతర హార్డ్‌వేర్ ఉత్పత్తుల డిమాండ్ పెరిగినప్పటికీ, 2022 నాల్గవ త్రైమాసికంలో వ్యక్తిగత కంప్యూటర్ షిప్‌మెంట్‌లు బాగా పడిపోయాయని పరిశ్రమ విశ్లేషకులు అంటున్నారు. ప్రధానంగా డెల్ కంపెనీ అమ్మకాలు భారీగా క్షీణించాయని ఐడిసి పేర్కొంది. తొలగింపుల తర్వాత డెల్ ఉద్యోగుల సంఖ్య కనీసం ఆరేళ్లలో కనిష్టంగా 1,26,300గా ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కాగా 2021లో ఇదే కాలంతో పోలిస్తే డెల్ తన పర్సనల్ కంప్యూటర్ షిప్‌మెంట్‌లలో 37శాతంతో అతిపెద్ద క్షీణతను నమోదు చేసింది. డెల్ ఆదాయం దాదాపు 55శాతం పిసిల నుంచే వస్తుంది. ప్రఖ్యాత అకౌంటింగ్ సేవల సంస్థ ప్రైస్‌వాటర్‌హౌస్‌కూపర్స్ తన సేవలను భారీగా విస్తరించాలని నిర్ణయించింది. రానున్న 5యేళ్ల కాలంలో 30వేల కోట్ల ఉద్యోగాలను కల్పించాలని నిర్ణయించింది. ప్రసుత్తం కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 50వేల నుంచి ఈ చర్య ద్వారా 80వేలకు పెంచుకోవాలని చూస్తోంది. అనేక సంవత్సరాలుగా కంపెనీ ఇండియాలో తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ పోతోంది.

## భారత్‌లోకి రష్యా ముడిచమురు




**బెంగళూరు, ఫిబ్రవరి 6:** రష్యా నుంచి మన దేశానికి క్రూడాయిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడంతో భారత్ భారీస్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొన సాగుతుండగా, జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక ర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమానికి హాజరైన అధికారులు తెలిపారు. ఇరాన్, వెనిజులా మినహాస్తే రష్యా ఆయిల్‌ను దిగుమతి చేసుకున్న విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలూ లేవని పేర్కొన్నారు. మరోవైపు రష్యా ఆయిల్‌పై బ్యారెల్‌కు 60డాలర్ల పరిమితిని జీ7 దేశాలు విధించగా, భారత్ అంతకంటే తక్కువకే కొనుగోలు చేస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. రష్యా ఆయిల్‌ను చైనా, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. దీంతో సెన్సెక్స్‌లో ఐదు సెషన్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీ య మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావంచూపాయి. చివరికి సెన్సెక్స్ 334.98 పాయింట్లు క్షీణించి 60,506.90 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 89.45 పాయింట్లు క్షీణించి 17,764.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, రిలయన్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మినహా అదానీ గ్రూప్‌నకు చెందిన మిగిలిన అన్ని షేర్లు క్షీణించాయి.

## రిటైల్ వాహనాల అమ్మకాలు రయ్..రయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రస్తుత యేడాది జనవరి నెలలో భారత వాహన పరిశ్రమలో మెరుగైన అమ్మకాలు నమోదయ్యాయి. ముఖ్యంగా ప్యాసింజర్, ద్విచక్ర, ట్రాక్టర్ విభాగాల్లో విక్రయాలు గణనీయంగా పుంజుకోవడంతో గత నెలలో 14శాతం వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేసన్స్ (ఫాడా) సోమవారం ప్రకటనలో వెల్లడించింది. 2022, జనవరిలో మొత్తం 16.08 లక్షల యూనిట్లతో పోలిస్తే గత నెలలో మొత్తం 18.27 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇక మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ వాహనాల విభాగం 22శాతం పెరిగి 3.40 లక్షల యూనిట్లు, ద్విచక్ర వాహనాలు 10శాతం పెరిగి 12.65 లక్షలు,త్రీ-వీలర్ రిటైల్ అమ్మకాలు 59శాతం పెరిగి 65,796 యూనిట్లకు పెరిగాయి. కమర్షియల్ వాహనాల విభాగంలో అమ్మకాలు 16శాతం వృద్ధితో 70,853 యూనిట్లుగా పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు గత నెలలో 8శాతం పెరిగి 73,156 యూనిట్లకు చేరాయి. గతేడాది జనరిలో మొత్తం 67,764 యూనిట్ల ట్రాక్టర్లు విక్రయించబడ్డాయి. సమీక్షించిన నెలలో మొత్తం రిటైల్ వాహనాల అమ్మకాలు గతేడాది కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అయితే 2020, జనవరికి ముందు కొవిడ్ సమయంతో పోలిస్తే ఇంకా 8 శాతం తక్కువగానే ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. మెరుగైన డిమాండ్, బుకింగ్‌లు, సానుకూల సరఫరా కారణంగా అమ్మకాలు పుంజుకున్నప్పటికీ, ఎంట్రీ-లెవల్ వాహనాలపై కొంత ప్రభావం ఉందని ఆయన తెలిపారు. ఇక ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో ఇంకా ఒత్తిడి ఉందని, కానీ గతేడాది కంటే మెరుగైన అమ్మకాలు కొంత ఉత్సాహాన్నిస్తున్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.

## 'దమానీ' 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్ల కొనుగోలు

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా గురువు డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ. ఆయన ఏం చేసినా అందుకు వెనక పెద్ద కారణమే ఉంటుంది. పైగా ఈయన ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కూడా. తాజాగా ముంబైలో దమానీ 28 లగ్జరీ హౌసింగ్ యూనిట్లను కొనుగోలు చేశారు. సమాచారం ప్రకారం ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందాల్లో ఒకటిగా నిలుస్తోంది. కొన్ని రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విషయంలో మార్పులను ప్రకటించింది. దీని ప్రకారం ఏప్రిల్ 1 నుంచి లగ్జరీ ప్రాపర్టీల విక్రయం ద్వారా వచ్చే మూలధన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టేందుకు గరిష్ట పరిమితిని రూ.10 కోట్లకు పరిమితం చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బయటకు వచ్చిన వివరాల ప్రకారం అదానీ కుటుంబసభ్యులతో పాటు కంపెనీల పేరుపై ఈ ప్రాపర్టీలను కొనుగోలు చేసినట్లు తెలిసింది.



ఈ డీల్ ద్వారా 1,82,084 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను దాదాపుగా రూ.1,238 కోట్లు ఖర్చు చేసి కొనుగోలుచేసినట్లు తెలిసింది. మార్చి 31, 2023 నాటికి ఇలాంటి మరిన్ని డీల్స్ వెలుగులోకి రావొచ్చని రియాల్టీ నిపుణులు అంచనా వేస్తున్నాయి. ఇంతకుముందు కూడా రూ.400 కోట్ల విలువైన 7 ఆస్తులను దమానీ కొనుగోలు చేశారు. దమానీ నిర్వహిస్తున్న రిటైల్ వ్యాపారం డీ-మార్ట్ దేశంలోని 11 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో సొంత స్టోర్లను కలిగి ఉంది. దమానీ సొంత ప్రాపర్టీల్లో స్టోర్లను ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయన బెంగళూరు, హైదరాబాద్, పుణె, ముంబై వంటి నగరాల్లో రియాల్టీ ప్రాపర్టీలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# వాణిజ్యం

## అదానీ డాలర్ బాండ్లకు షాక్

**ముంబై, ఫిబ్రవరి 6:** క్రెడిట్ సూయిస్, సిటీ గ్రూప్ బాటలోనే మరో అంతర్జాతీయ బ్యాంకు అదానీ బాండ్లను అంగీకరించేందుకు విముఖత చూపింది. హిండెన్ బర్గ్ నివేదిక సృష్టిస్తున్న అల్లకల్లోలం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు సీనియర్ ఉద్యోగి వెల్లడించారు. బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత స్టాండర్డ్ చార్టెడ్ బ్యాంకు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం అదానీ గ్రూప్‌కు చెందిన డాలర్ బాండ్లను అంగీకరించడాన్ని నిలిపివేసింది. అయితే ప్రస్తుతం బ్యాంకు తకునకవ ఎక్స్పోజర్ కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు అదానీ బాండ్లను కొలేటరల్ సెక్యూరిటీలుగా అంగీకరించడాన్ని నిలిపివేయడం తాత్కాలిక నిర్ణయంగా తెలుస్తోంది. ప్రస్తుతం బ్యాంకు తీసుకున్న ఈ చర్యలు కేవలం రక్షణ చర్యల్ల భాగమని, దీని ద్వారా తమ బ్యాంకుతో పాటు ఖాతాదారుల ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. పరిస్థితులు ప్రస్తుతానికి ప్రతికూలంగా ఉండడంతో విదేశీ బాండ్ల ద్వారా ఫండ్స్ సేకరించాలని ఇటీవల అదానీ గ్రూప్ ఆలోచించినప్పటికీ వెనక్కి తగ్గింది. దీనికి ముందు రూ.20వేల కోట్లతో ఎఫ్‌పివో నిర్వహించి పూర్తిచేసినప్పటికీ, నైతిక బాధ్యతగా వెనక్కి తీసుకుంటున్నట్లు ఇటీవల అదానీ ఒక విడియో విడుదల చేస్తూ వెల్లడించారు. షేర్లను తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల విషయంలో గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించి రూ.7000-రూ.8000 కోట్లను ముందుగానే చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇది నిజంగా చాలా పెద్ద నిర్ణయంగా చెప్పుకోవచ్చు. రానున్న 30-45 రోజుల్లో షేర్ల తాకట్టు ద్వారా తీసుకున్న అప్పులను సున్నాకు తీసుకురావాలని అదానీ నిర్ణయించినట్లు సమాచారం. రేటింగ్ ఏజెన్సీలతో సహా అదానీ గ్రూప్ కంపెనీల్లోని పెట్టుబడిదారులు, గవర్నెన్స్ కారణాలపై ఒత్తిడి తీవ్రమవుతుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్లో షేర్ల ధరల స్థిరీకరణ, అధిక ఒలటాలిటీని తగ్గించేందుకు అదానీ గ్రూప్ చర్యలు చేపడుతోంది. అయితే ఈ ఒలటాలిటీకి సంబంధించిన వ్యవహారాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ కూడా వెల్లడించింది. సోమవారం కూడా అదానీ కంపెనీ షేర్లు నష్టాల్లోనే కొనసాగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.